
www.andhrajyothy.com
viziayanagaram

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



16
విజయనగరం
గురువారం 10 ఆగస్టు 2017





విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు

పండగలా.. దిగివచ్చారు

ఆదివాసీలు ఉరకలెత్తారు. విద్యార్థుల నుంచి కళాకారుల వరకు కేరింతలు కొట్టారు. సాంస్కృతిక ప్రదర్శనలతో రోజంతా ఉల్లాసంగా గడిపారు. తమకు వచ్చిన విలువిద్యలను ప్రదర్శించారు. విభిన్న వేషధారణలు.. నృత్యాలతో అందరినీ అలరించారు. ఏ కళలోనూ తాము తీసిపోమని చాటారు. ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పార్వతీపురంలో బుధవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమాలు ఆద్యంతం ఉత్సాహంగా సాగాయి. మంత్రి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్పీ చైర్‌పర్సన్ సైతం గిరిజనుల ఆనందాన్ని చూసి మరింత ఉత్సాహపరిచారు. డప్పు వాయిస్తూ, థింసా నృత్యంలో పాలుపంచుకుంటూ వారిని ప్రోత్సహించారు.

2



మంత్రి డప్పు వాయిద్యానికి లయబద్ధంగా థింసా నృత్యం ప్రదర్శిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి, ఎమ్మెల్సీ సంధ్యారాణి

గిరిజనోద్ధరణే లక్ష్యం

- అభివృద్ధిని చేతల్లో చూపిస్తా
- ఏజెన్సీలో రూ.200 కోట్లతో 500 గ్రామాలకు రహదారుల నిర్మాణం
- ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సభలో మంత్రి సుజయ్

(పార్వతీపురం)

గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులశాఖ మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు స్పష్టం చేశారు. స్థానిక సాయి సౌధా ఫంక్షన్ హాలులో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలను మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి రంగారావు మాట్లాడుతూ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజే గిరిజనులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధే తన లక్ష్యమని చెప్పానని, ఆ హామీలను ఇకపై చేతల్లో చూపిస్తానన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట - మిగతా 14లో



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి రంగారావు

ఐదు కిలోమీటర్లు దూరానికి	-	రూ.440
పది కిలోమీటర్ల దూరానికి	-	రూ.630
అంతకంటే పెరిగితే ప్రతి కిలోమీటరుకు	-	రూ.38
ట్రాక్టర్ లోడింగ్ చార్జీల	-	రూ.400



లెక్క.. ఇక పక్కా

- ఎట్టకేలకు ఇసుక రవాణా ధరల నిర్ణయం
- రీచ్‌ల నుంచి నేరుగా కోనుగోలుదారుడి వద్దే డంపింగ్
- ట్రాక్టర్లతో మాత్రమే రవాణాకు అనుమతి

ఇసుక రవాణా ధరలను సబ్ కమిటీ ఖరారుచేసింది. ఇకనుంచి ప్రతి ఒక్కరూ వాటిని అనుసరించాల్సిందే. అంతకంటే ఒక్క పైసా అదనంగా వసూలు చేసినా కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. రవాణాను కూడా కేవలం ట్రాక్టర్లతో మాత్రమే చేయాలి. ఇసుకను రీచ్‌ల నుంచి నేరుగా కొనుగోలుదారు నిర్మిస్తున్న భవనం, ఇతర అభివృద్ధి పనుల వద్ద మాత్రమే డంపింగ్ చేయాలి. ఎటువంటి నిర్మాణం లేని ప్రదేశాల్లో డంపింగ్ చేసినా గుట్టలు, గుట్టలుగా పోగులు పెట్టినా అధికారులు చర్యలు తీసుకుంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం ఇసుక తవ్వకాలపై పగడ్బంధీ కార్యాచరణ రూపొందించింది. 14లో

(శృంగవరపుకోట)

15న సంకల్పం చేద్దాం

- 2022 నాటికి నవ భారతాన్ని నిర్మిద్దాం
- ప్రధాని మోదీ





16లో

సీఎం వస్తారని..

- రంగారాయపురం వద్ద సిద్ధంగా హెలికాప్టర్
- విజయవాడ నుంచి నేరుగా అరకు వెళ్లిన చంద్రబాబు

7లో



10లో

కట్‌కటా!

- జిల్లాలో పెరుగుతున్న అనధికారిక విద్యుత్ కోతలు
- తరచూ ఎమర్జెన్సీలోడ్ రిలీఫ్ అమలు

మినీలోకం





గిరిజనోత్సాహం..

ఘనంగా ఆదివాసీ దినోత్సవం

- దప్పులు వాయిస్తూ థింసా నృత్యం చేసిన మంత్రి.. అడుగులు కలిపిన ప్రజా ప్రతినిధులు, అధికారులు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రత్యేక ఆకర్షణగా గిరిజన సంఘ నాయకురాలు పారమ్మ

దప్పు వాయిస్తున్న మంత్రి రంగారావు

గిరిజన నాయకురాలు పాలమ్మ

(పార్వతీపురం)

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజన నాయకులు ఆరిక విప్లవ కుమార్, బిడ్డిక తమ్మ య్య, తదితరులు డప్పు వాయిస్తూ వేదిక వద్దకు వచ్చి థింసా నృత్యం చేశారు. వీరితోపాటు జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ స్వాతీరాణి, ఎమ్మెల్సీ సంధ్యారాణి, ఆర్డీవో బి.సుదర్శనదొర కుమార్తె బి.సుధీర్‌మణిదొర తదితరులు కలిసి అడుగులు కలిపారు. ఈ సందర్భంగా మంత్రి రంగారావు, ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ కూడా డప్పు వాయిస్తూ థింసా నృత్యం చేశారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహిం చిన సాంస్కృతిక కార్యక్రమాలు కన్నుల పండువగా జరి గాయి. లంకాజోడు, పార్వతీపురం గురుకుల బాలికల కళాశాల, పాఠశాల (కురుపాం), తదితర ఆశ్రమ పాఠశా లల విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. ఆర్డీవో బి.సుదర్శనదొర కుమార్తె బి.సుధీర్‌మణిదొర చేసిన నృత్యం ఆహుతులను అలరించింది. ఈ సందర్భం గా విద్యార్థులకు మంత్రి రంగారావుతో పాటు ప్రముఖ లందరూ అభినందించారు. ఈ కార్యక్రమానికి ముందుగా తెలుగుతల్లి గీతంతో ఆదివాసీ వేడుకలను ప్రారంభించారు.

సెల్ఫీలు దిగిన స్వాతీరాణి..

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ డాక్టర్ స్వాతీరాణి, ఎమ్మెల్సీలు సంధారాణి, ద్వారపురెడ్డి జగదీష్‌లు సెల్ఫీలు దిగారు. ఎంతో ఉత్సాహంతో జరిగిన ఈ కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు మరింత ఉత్సాహంగా పాల్గొని సెల్ఫీలు దిగడం కనిపించింది.

ప్రత్యేక అలంకరణలో.. మాజీ జెడ్పీటీసీ పారమ్మ

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి గిరిజన సంఘం నాయకురాలు, పాచి పెంట మాజీ జెడ్పీటీసీ మంచాల పారమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. తలపై గొడుగు కట్టుకుని గిరిజన సంప్రదా యం ప్రకారం మెడలో దండలు వేసుకుని వేదికపై అలరించారు. ఈమెను మంత్రి రంగారావుతో పాటు ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా అభినందించారు.

స్టాల్స్‌ను పరిశీలన..

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పార్వతీపురం గురుకుల కళాశాల, పాఠశాల (కురుపాం) విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్‌తో పాటు ఐసీడీఎస్, ఐకేపీ, తదితర శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావుతో పాటు ప్రముఖులు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన గాజులు తదితర వస్తువుల గూర్చి మంత్రికి ప్రిన్సిపాల్ డి.లక్ష్మణరావు, అధ్యాపకురాలు పి.ప్రమీలాదేవి వివరించారు. ఐసీడీఎస్ స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వస్తువులు గూర్చి ఆ సంస్థ పీవో విజయ గౌరి మంత్రికి వివరించారు. ఐటీడీఏ పరిధిలో కోడి పిల్లల పెంపకానికి ప్రోత్సహిస్తున్న విధానాన్ని పీవో డాక్టర్ లక్ష్మీశ మంత్రికి వివరించారు.ఈ సందర్భంగా కాసేపు మహిళా సంఘాల సభ్యులతో మంత్రి మాట్లాడి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. మంత్రి చేతులమీదుగా కోడి పిల్లల పంపిణీని చేపట్టారు. అనంతరం ఐటీడీఏ ద్వారా లబ్ధిదారులకు రాయితీపై అందిస్తున్న ట్రాక్టర్లను లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు.



విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



సంప్రదాయ గేయాలను ఆలపిస్తున్న కళాకారులు



ప్రత్యేక వాయిద్య పరికరాలతో...

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

విజయనగరం క్రైం: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధుడు మృతి చెందాడు. ట్రాఫిక్ ఎస్ఐ సాగర్‌బాబు అందించిన వివరాలివి.. గరివిడికి చెందిన సీహెచ్ బలరాం (65) బుధవారం ఉదయం విశాఖ వెళ్లేందుకు కాంప్లెక్స్‌కు వచ్చారు. బస్సు విరామ సమయంలో బలరాం మూత్ర విసర్జనకు కిందకు దిగాడు. కిందకు దిగి, తిరిగి ఎక్కేందుకు వస్తుండగా, బస్సు వెనుకనుంచి వృద్ధుడిని ఢీకొంది. దీంతో కాళ్లకు తీవ్రగాయాలుకావడంతో ఆయనను చికిత్సకు జిల్లా కేంద్రాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. దర్యాప్తు చేస్తున్నారు.



పూసపాటిరేగ రహదారిపై రాంబాబు మృతదేహం

పూసపాటిరేగ: స్థానిక జాతీయరహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా, రేగిడి మండలానికి చెందిన పాలవలస రాంబాబు (27) అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. ఆయన, మరొక వ్యక్తితో కలిసి స్థానిక కూడలివద్ద దిగి జాతీయరహదారి పక్కన ఆనుకొని ఉన్న సంతకు వెళ్తుండగా శ్రీకాకుళం నుంచి విశాఖకు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం ఢీకొంది. రాంబాబు తలకు బలమైన గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలతోపాటు భార్య లక్ష్మి ఉన్నారు. పోలీసులు దర్యాప్తు నిర్వహిస్తున్నారు.

గుర్తు తెలియని మృతదేహం

విజయనగరం క్రైం: జిల్లాలోని గరుగుబిల్లి రైల్వే స్టేషన్ వద్ద పట్టాలపై బుధవారం ఉదయం గుర్తు తెలియని మృతదేహాన్ని గుర్తించినట్లు విజయనగరం జీఆర్‌పీ ఎస్ఐ చెల్లూరి శ్రీనివాసరావు తెలిపారు. మృతుని వయస్సు సుమారు 50 ఏళ్లు ఉంటాయని, నల్లని ప్యాంటు, సంచిలో గోధుమరంగు షర్టు, గొడుగు టార్చిలైట్ కలిగి ఉన్నట్లు చెప్పారు. ఆచూకీ తెలిస్తే 9490617089 నెంబర్‌కు సమాచారమందించాలని కోరారు.

మద్యం షాపు తొలగించాలి

కలెక్టరేట్: సీతానగరం మండల పరిధి అంటిపేట కాలనీ, రెడ్డివానివలస వెళ్లే రహదారిలో ఏర్పాటుచేసిన మద్యం షాపును తొలగించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ వద్ద ఐద్వా అధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా మహిళలు మాట్లాడుతూ, అధికారులకు వినతి పత్రం అందజేసినా పట్టించుకోలేదన్నారు. రహదారిపై షాపు వల్ల రామవరం, జగ్గునాయుడుపేట, గుమ్మిడివరం, సీతయ్యపేట, నారశివుని పేట గ్రామాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఐద్వా సభ్యురాలు రెడ్డి మణి, శ్రీదేవి ఆవేదన వ్యక్తంచేశారు.

11 ఇళ్లలో చోరీ

● సెల్‌ఫోన్లు, రూ. 10 వేలు, బంగారం అపహరణ



ఆందోళనలో బాధితులు

చింతాడ (బొబ్బిలి రూరల్): మండలంలోని చింతాడలో మంగళవారం అర్ధరాత్రి 11 ఇళ్లు చోరీకి గురయ్యాయి. గ్రామస్థులు అందించిన వివరాలివి.. ఈచోరీలో పెద్దింటి కనక మహాలక్ష్మి రెండు తులాల బంగారు తాడు, రూ. 300, కిసాన్‌కార్డు, రెడ్డి నాగభూషణం ఇంట్లో రెండు సెల్‌ఫోన్లు, రూ.1400 దుండగులు అపహరించుకుపోయారు. కర్రి సత్యనారాయణ ఇంట్లో రూ. 3 వేలు నగదు, 3 సెల్‌ఫోన్లు, మరడాన లక్షుంనాయుడు, యామలపల్లి తవుడు, మరడాన పోలీసమ్మ, రెడ్డి బలరాం, కర్రి కుమార్, చింతాడ సమ్మిశెట్టి, గవిరిశెట్టి వెంకటరావు, బడే అప్పన్న ఇళ్లలో ఒక్కో సెల్ ఫోన్ దొంగిలించారు. కర్రి చిన్నారావు బంగారం బిళ్ల, గవిరిశెట్టి వెంకటరావు సెల్‌ఫోన్‌తోపాటు 5 వేలు చోరీకి గురయ్యాయి. ఒక్కసారిగా 11 ఇళ్లు చోరీకి గురవడంతో గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చైల్డ్‌లైన్ సంరక్షణలో బాలుడు

దాసన్నపేట: తమ సంరక్షణలో ఇంటి నుంచి పారిపోయి వచ్చిన బాలుడు ఉన్నట్లు నేచర్ చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ డి.కె. దుర్గ గురువారం తెలిపారు. విజయనగరం రైల్వే స్టేషన్‌లో బుధవారం 11 ఏళ్ల బాలుడు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు ఆర్‌పీఎఫ్ ఏఎస్ఐ కె.ఎస్. బాబు గుర్తించి తమ 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌కు సమాచారమందించినట్లు తెలిపారు. వెంటనే సిబ్బంది వెళ్లి బాలుడిని తమ కార్యాలయానికి తీసుకువచ్చినట్లు ఆమె వివరించారు. తనది ఒడిశాలోని జబల్‌పూర్ జిల్లా సెహోరా గ్రామమని, పేరు అజయ్ పాండెగా బాలుడు అడ్రస్ చెప్పినట్లు ఆమె తెలిపారు. తండ్రి పేరు నారాయణ పాండె, తల్లి పేరు బుదవా అని పేర్కొన్నాడు. బాలుడి కోసం తల్లిదండ్రులు 9440332070 , 08922220512 సంప్రదించాలని కోరారు.



బాలుడిని అప్పగిస్తున్న ఆర్పీఎఫ్ ఏఎస్ఐ

చిన్నారికి వాతలపై సంఘాల ఆగ్రహం

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

విజయనగరం క్రైం: పట్టణంలోని బూడివీధి ప్రాంతానికి చెం దిన సీతా, మురళి దంపతులు తమ పెద్దకుమారుడు గణపతిని మాట వినలేదన్న నెపంతో ఇనుప అట్ల కాడతో వా తల పెట్టిన ఘటనపై మ హిళా సంఘాలు, బాలల హ క్కుల సంఘాలు భగ్గుమన్నా యి. 'ఆంధ్రజ్యోతి'లో కన్న పేగుకు ఇంత శిక్షా? శీర్షికతో కథనం ప్ర చురించిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన నేతలు వాతలు పెట్టిన తల్లిని అరెస్టు చేయాలని పోలీసుస్టేషన్‌కు ఫి ర్యాదు చేశారు. డీసీపీఓ బీహెచ్ లక్ష్మి, సీడీపీఓ సూపర్‌వైజర్, న్యాయవాది మాధవి, రజని, సాయి విజయలక్ష్మి పోలీసుస్టేషన్‌కు వెళ్లి జరిగిన సంఘటన తెలుసుకున్నారు. తల్లిదండ్రులు ఇద్దరిని స్టేషన్‌కు పిలిపించాలని కోరారు. అయితే తల్లి సీత రాలేదు.. ఐసీడీఎస్ పీడీ రాబర్ట్సు టూటౌన్ స్టేషన్‌కు వచ్చారు. తల్లిని స్టేషన్‌కు పిలిపించాలని పోలీసులను కోరారు.

ఐదు పూరిళ్లు దగ్ధం



దగ్ధమైన ఇళ్లు

బొబ్బిలి: స్థానిక మున్సిపల్ పరిధిలోని రామందొరవలసలో బుధవారం జరిగిన అ గ్ని ప్రమాదానికి ఐదు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఇళ్లు కోల్పోయిన బాధితులకు మాజీ మున్సిపల్ చైర్మన్ బేబినాయన తన అనుచరులు వానపల్లి రజనీకాంత్, బొద్దాన అప్పారావు ఆధ్వర్యంలో బియ్యం బస్తాలు, కంచాలు, దుప్పట్లు, తువ్వాళ్లు, చీరలు, నగదు అందజేశారు.

కరువు జిల్లాగా ప్రకటించండి

● కలెక్టరేట్ ఎదుట రైతు సంఘం నాయకుల నిరసన

కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా కరువు జిల్లాగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రాంబాబు మా ట్లాడుతూ రైతులు అష్టకష్టాలు పడి పంటలు సాగు చేస్తే చివరి పెట్టిన పెట్టుబడి దక్కడంలేదన్నారు. ఈస్థితిలో రైతులకు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కొనసాగుతుందన్నారు. ఈ పరిస్థితిని అధిగమించాలంటే ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. పండిన పంటకు గిట్టుబాటు ధరలేక అవస్థలు పడుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని విమర్శించారు.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాక ఇబ్బందులు

జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులును వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులు పూర్తిపూర్తికాక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అతివృష్టి, అనావృష్టిలతో రైతులు కుదేలవుతున్నారన్నారు. ఈ పరిస్థితిలో కరువు జిల్లాగా ప్రకటిస్తేగాని సమస్య పరిష్కారం కాదన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

రూ.44 కోట్ల ఉపాధి బకాయిలు

జిల్లాలోని ఉపాధి హామీ కూలీలకు రూ. 44 కోట్ల బకాయిలున్నాయన్నారు. ఏడు నెలలు నుంచి సక్రమంగా బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందులకులోనవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం ప్రకారం పని చేసిన 15 రోజుల్లో డబ్బులు చెల్లించాలన్నారు. అనంతరం జేసీ లక్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయులకు రెడ్డి శ్రీరాములు, ఎస్. గోపాలం, అప్పలరాజు పాల్గొన్నారు.

ఆసుపత్రి ఆవరణ ఆక్రమణ

కలెక్టరేట్: జామి మండలం అలమండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీని తొలగించి ఆస్థలంలో రోడ్డు వేసిన గ్రామానికి చెందిన రాజకీయ నాయకుడిపై చర్యలు తీసుకోవాలని సీసీఎం డివిజన్ కమిటీ సభ్యుడు డేగల అప్పలరాజు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీ ప్రహరీ తొలిగించిన ఆయనపై క్రిమినల్ కేసు నమోదుచేయాలని కోరారు.

ఇరుకైన వేదికతో ఇబ్బందులు

పార్వతీపురం: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేదిక ఇరుకుగా ఉండటంతో ప్రతి ఒక్కరూ ఇబ్బందులు పడ్డారు. పార్వతీపురం పురపాలక సంఘం వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్‌నారాయణ, కౌన్సిలర్లను వేదిక మీదకు ఆహ్వానించినప్పటికీ కూర్చొనేందుకు వేదికపై పూర్తిస్థాయిలో కుర్చీలు కూడా లేకపోవడంతో వారు వేదిక దిగి వెళ్లిపోవడం కనిపించింది. ఇదిలాఉండగా భోజనాలు కూడా పూర్తిస్థాయిలో సరిపోకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. సమావేశంలో కొంతమందికే తాగునీరు సరఫరా చేయడం కనిపించింది. ఎంతో అట్టహాసంగా ప్రచారం చేసిన దినోత్సవంలో అందరికీ భోజనాలు, మంచినీరు వంటి కీనీస అవసరాలు లేకపోవడంతో కొంతమంది ఆకలితో తిరుగు ముఖం పట్టడం కనిపించింది.

తీరని ట్రాఫిక్ కష్టాలు

పార్వతీపురంలో ట్రాఫిక్ కష్టాలు రోజు రోజుకూ జఠిలమవుతున్నాయి. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ఫలితం కనిపించడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్రేతర ప్రాంతాల నుంచి వచ్చిన భారీ వాహనాలు పట్టణ మధ్య నుంచి వెళ్లడంతో ఈ సమస్య ఎక్కువవుతుందని చెబుతున్నారు. దీనికి తోడు పట్టణంలో పెరుగుతున్న జనాభా కూడా మరొక కారణమని చెబుతున్నారు.

(పార్వతీపురం టౌన్)

పట్టణంలో దిన దినం ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది. ఒకవైపు రోజు రోజుకూ పెరుగుతున్న వాహనాల సంఖ్యతో ప్రధాన రహదారితో పాటు పలు కూడళ్ల వద్ద వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నాయి. జనాభాతో పాటు వాహనాల సంఖ్య పెరుగుతుండడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతుంది. గత 5 సంవత్సరాలగా పట్టణ పరిధిలో ఇబ్బడి ముబ్బడిగా ఫైనాన్స్ కంపెనీలు వాహనాలు కొనుగోలుకు రుణాలను మంజూరు చేయడంతో విపరీతంగా పెరిగాయి. ఆర్టీసీ కాంప్లెక్స్, పాతబస్టాండ్ కూడళ్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణ సిగ్నల్స్ ఏర్పాటు చేయడంతో కొంత వరకు ప్రధాన రహదారిలో ట్రాఫిక్ సమస్యలను పోలీసుశాఖ నియంత్రించగలిగారు. విద్యుత్ అంతరాయం సమయంలో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయని సమయంలో నాలుగు రహదారులు పాతబస్టాండ్, ఆర్టీసీ కాంప్లెక్స్ కూడళ్ల వద్ద వాహనాలు ఎక్క డవక్కడ ఆగిపోవడంతో ట్రాఫిక్ వలయంలో చిక్కు కున్న పాదచారులు, ద్విచక్ర వాహనచోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు.

భారీ వాహనాలతో తప్పని ఇబ్బంది

ఇప్పటికే ప్రధాన రహదారిలో పాదచారులు నానా పాట్లు పడుతున్నారు. దీనికి తోడు విశాఖపట్నం నుంచి ఒడిశా, చత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్‌లోని ఫ్యాక్టరీలకు ముడిసరుకును తీసుకువెళ్లే భారీ లారీలతో పలు కూడళ్ల వద్ద పాదచారులతో పాటు వాహనచోద కులకు కష్టాలు తప్పడం లేదు.

భారీ వాహనాలు నిబంధ నలను పాటించకుండా ప్రధాన రహదారిలో రాకపోకలు సాగిస్తున్న సమయంలో ట్రాఫిక్ పద్మవ్యూ హంలో పాదచారులు, ద్విచక్ర వాహనచోదకులు చిక్కుకొని విలవిల లాడిపోతున్నారు. భారీ వాహనాల నియం త్రణకు పోలీసుశాఖాధికారులు పక్కా ప్రణా ళికతో ముందుకు వెళ్లాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



ప్రధాన రహదారిలో ట్రాఫిక్ జామ్ అయిన దృశ్యం

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి

పార్వతీపురం టౌన్: ఇటీవల కాలంలో ఎండలు పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఉక్కపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తీవ్రమైన ఎండలతో ప్రజలు నానా బాధలు పడుతున్నారు. పగటి పూట ఉష్ణోగ్రతలు 34 నుంచి 36 డిగ్రీల వరకు ఉండడంతో నివాసితులు ఇళ్ల నుంచి బయటకు రావడానికి భయపడుతున్నారు. పట్టణంలో ప్రజలు సాయంత్రం వరకు ప్రధాన మార్కెట్‌కు రాలేకపోతున్నారు.



ఎండల వల్ల తక్కువ జన సంచారం ఉన్న ప్రధాన రహదారి

బినామీ రైతుల ఏరివేతకు రంగం సిద్ధం

● **రైతు బజార్‌పై ఏఎంసీ అధికారుల ఆరా**

పార్వతీపురం టౌన్: పట్టణంలోని బెలగాం రైతు బజార్‌లో కూరగాయాలు అమ్మకాలు చేసే రైతుల కంటే బినామీలే ఎక్కువ మంది ఉన్నారన్నది జగమెరిగిన సత్యం. వీరిలో ఎంతమంది నిజమైన రైతులు అనే దానిపై జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖాధికారులు ఆరా తీస్తున్నట్టు తెలిసింది. రైతు బజార్‌ల ద్వారా నాణ్యమైన కాయగూరలు తక్కువ ధరకు అందించాలన్నది లక్ష్యం, అయితే స్థానిక రైతుబజార్‌లో 29 కూరగాయల స్టాల్స్‌కు ఉన్నాయి. ఈ స్టాల్స్‌లో ముగ్గురు, నలుగురు తప్పించి కూరగాయలు సాగు చేసి రైతుబజార్‌లో అమ్మకాలు చేసేవారు లేరని తెలుస్తోంది. అంతే కాకుండా కూరగాయాలు ఎక్కువగా సాగుచేస్తున్న బాలగొడబ, నర్సిపురం గ్రామాల నుంచి రైతుబజార్‌లో ఒకరిద్దరు తప్ప ఎక్కువ మంది లేకపోవడం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. కొన్ని సంవత్సరాలగా రైతు బజార్‌లో స్టాల్స్ నిర్వహిస్తున్న వారు రైతులు కాకపోవడం విశేషం. రైతులు కానివారిని ఎందుకు కొనసాగిస్తాన్నారో మార్కింటింగ్‌శాఖ ఉన్నతాధికారులకే తెలియాలి. ఈ నేపథ్యంలో బినామీలను బయటకు పంపించడానికి వ్యవసాయ మార్కెటింగ్ అధికారులు దర్యాప్తు నిర్వహిస్తున్నట్టు తెలిసింది. అంతే కాకుండా రైతుబజారులో బినామీ రైతులు వారికి ఇష్టం వచ్చిన ధరలకు కూరగాయలను అమ్ముతున్నట్టు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు వెళ్లినట్టు సమాచారం. గతంలో అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నిజమైన రైతులకు అన్యాయం జరిగిందని విమర్శలు వస్తున్న నేపథ్యంలో బినామీల భాగోతాన్ని బయట పెట్టేందుకు సంబంధిత శాఖాధికారలు సిద్ధమవడం శుభసూచకనమనే చెప్పాలి.



రైతు బజార్‌లో కూరగాయాలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

అద్దె భవనం నుంచి విముక్తి కలిగించండి

పార్వతీపురం టౌన్: స్థానిక 19వ వార్డు వైకేఎం కాలనీలో మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు సొంత భవనం నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఇరుకైనా అద్దె భవనంలో ప్రాథమిక పాఠశాల నిర్వహిస్తుండడంతో విద్యార్థులకు కష్టాలు తప్పడంలేదు. మూడేళ్ల క్రితం ప్రజా ప్రతినిధుల వినతి మేరకు అప్పటి ప్రభుత్వం వైకేఎంలోని సాయి మందిరం వెనుక అద్దె భవనంలో ఈ పాఠశాలను ప్రారంభించింది. ఈ పాఠశాలలో 25 మంది విద్యార్థులకు ఉత్తమ బోధన చేస్తున్నారు. కాలనీకి అనుకొని ప్రభుత్వ భూమిలో సొంత భవనాన్ని నిర్మించాలని ఆ కాలనీ ప్రజలు ప్రజాప్రతినిధులు, అధికారులను వేడుకున్నారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడం విచారకరం. ఇప్పటికైనా సొంత భవనాన్ని నిర్మించి ఇవ్వాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.



అద్దె భవనంలో నడుస్తున్న పాఠశాల

సీఎంను విమర్శించే హక్కు జగన్‌కు లేదు

● **ఎమ్మెల్యే చిరంజీవులు**

పార్వతీపురం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే హక్కు వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి లేదని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడతూ ప్రతిపక్ష నాయకుడు జగన్‌కు నేరస్తులుగా ముద్రపడిన భానుకిరణ్, మంగలకృష్ణ, మద్దెల చెరువు సూరి, మొద్దు శ్రీనులతో సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో సోనియాగాంధీ అండతో కోట్లు సంపాదించి కేసుల్లో ఉన్నారని గుర్తు చేశారు. జగన్ ధన దాహానికి ఎంతోమంది ఐఏఎస్ అధికారులు, పారిశ్రామికవేత్తలు జైలుకు వెళ్లి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. చంద్రబాబును తుపాకీతో కాల్చాలనడం జగన్ అనడం తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇటువంటి వ్యాఖ్యలు చేసిన జగన్‌ను ప్రజలు ఛీకొట్టుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా హుందాగా రాజకీయాల్లో మెలగాలని సూచించారు.

ప్రతిభ చూపిన వారికి ఘనంగా సన్మానం

పార్వతీపురం: ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో రాణించిన గిరిజనులను ఘనంగా సన్మానించారు. బుధవారం మంత్రి రంగారావు, తదితరుల చేతులమీదుగా రాజకీయాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణించిన గిరిజనులను ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి, ఆర్డీవో బి.సుదర్శనదొర, తదితరులను ఈ సందర్భంగా మంత్రి రంగారావు చేతులమీదుగా నిర్వాహకులు సన్మానించారు.

ఆదివాసీ దినోత్సవం సందర్భంగా గిరిజనులకు మంత్రి రంగారావు చేతులమీదుగా పట్టాలు పంపిణీ చేశారు. భంజరు భూముల్లో వ్యవసాయం చేస్తున్న గిరిజనులకు హక్కులు కల్పిస్తూ పాస్‌పుస్తకాలను మంత్రి చేతులమీదుగా పంపిణీ చేశారు.

ప్రజాప్రతినిధులకు జ్ఞాపికలు

పార్వతీపురం: ఆదివాసీ దినోత్సవం సందర్భంగా హాజరైన మంత్రి సుజయ్‌కృష్ణరంగారావు, జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి, ఎమ్మెల్సీలు ద్వారపురెడ్డి జగదీష్, గుమ్మడి సంధ్యారాణి, ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ ఎమ్మెల్యేలు నిమ్మక జయరాజు, జనార్ధన్ థాట్రాజ్, ఆర్‌పీ భంజ్‌దేవ్, ఎంపీపీలు హరిప్రియ థాట్రాజ్, దత్తి కామేశ్వరి, జడ్పీటీసీలు గొట్టాపు గౌరీశ్వరి, డొంకాడ మంగమ్మ, ఎ.భాస్కరరావు, ఆర్డీవో బి.సుదర్శనదొర, గిరిజన నాయకులు కృష్ణబాబు, బిడ్డిక తమ్మయ్య, ఆరిక సింహాచలం, విప్లవకుమార్, తదితరులకు ఐటీడీఏ తరుపున పీవో డాక్టర్ లక్ష్మీశ మెమెంటోలను అందించి అభినందించారు.



జడ్పీ చైర్‌పర్సన్‌కు మెమెంటో అందిస్తున్న పీవో లక్ష్మీశ

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామరాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బుధవారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, గుమ్మలక్ష్మీపురం మండలం, పార్వతీపురం మండలం బాలగొడబ, పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బు కింగ్ చేయద లచిన వారు 9666023456 నెంర్‌కు ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవాలి. ఫిర్యాదులు, సలహాల కోసం గ్యాస్ ఏజెన్సీ ల్యాండ్ లైన్ 08963-221425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్ ------- ఫిదా
పద్మశ్రీ ------------------ --- నక్షత్రం
సౌందర్య ------------ గౌతమ్‌నంద

ఎట్టకేలకు ప్రధాన రహదారికి మరమ్మతులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గరుగుబిల్లి: ఉల్లిభద్ర నుంచి రావుపల్లికి వెళ్లే ప్రధాన రహదారికి మరమ్మతులు ప్రారంభమయ్యాయి. రహదారి అధ్వానంగా ఉండటంతో ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. రహదారి దుస్థితిపై ఆంధ్రజ్యోతిలో కథనాలు వెలువడటంతో ఎర్రన్నగుడి సముదాయం నుంచి రావుపల్లి శివారు వరకు 10.8 కిలో మీటర్లకు ప్రపంచ బ్యాంకు నిధులు రూ. 12.75 కోట్లు మంజూ రయ్యాయి. టెండర్లు పూర్తయినా గుత్తేదారు పనులు ప్రారంభించలేదు. దీనిపై వరుస కథనాలు వెలువడటంతో ప్రస్తుతం భారీ గోతులను పూడ్చేందుకు చర్యలు ముమ్మరం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఈ పనులు ముందస్తుగా నిర్వహిస్తున్నామని ఆర్‌అండ్‌బీ జేఈ కె.సుశీల తెలిపారు. ఉల్లిభద్ర నుంచి రావుపల్లి వరకు 7 మీటర్లు మేర బీటీ రహదారి నిర్మాణం, రహదారికి ఇరువైపులా మీటరు చొప్పున బెర్మ్‌లు ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. ప్రస్తుతం ఉన్న రహదారిని వెడల్పు చేసేందుకు చర్యలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. విద్యుత్ స్తంభాల మార్పిడికి సర్వే చేసినట్టు చెప్పారు.



మలుపులో గోతులను పూడ్చుతున్న దృశ్యం

రాజీనామా చేయండి: మంత్రి రంగారావు

సీతానగరం: సీతానగరం ఎంపీపీ పొన్నాడ రామలక్ష్మిని మంత్రి సుజయకృష్ణరంగారావు పదవికి రాజీనామా చెయ్యమన్నట్టు తెలిసింది. 2014లో చేసుకున్న ఒప్పందం ప్రకారం ఆమె రెండున్నరేళ్ల అయిన వెంటనే రాజీనామా చెయ్యాలి, అలా చెయ్యని కారణంగా మంత్రి ఆమెను రాజీనామా చెయ్యమన్నట్టు తెలిసింది. ఆ నాటి ఒప్పందం మేరకు మరొకరికి ఈ పదవి ఇవ్వవలసి ఉంది. ఆమె రెండు మూడు రోజుల్లో ఆలోచించి చెబుతానిని తెలిపారు. దీనిపై మండలంలో ఉత్కంఠ నెలకొంది.

మద్యం సీసాలతో వ్యక్తిఅరెస్టు

పదమాయవలస (బలిజిపేట): అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పదమాయవలసకు చెందిన వ్యక్తిని అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ వై.సింహాచలం బుధవారం తెలిపారు. గ్రామానికి చెందిన పాడి సింహాచలం అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా దాడిచేసి 43 సీసాల మద్యాన్ని స్వాధీనం చేసుకుని అరెస్టుచేసినట్టు ఎస్‌ఐ తెలిపారు. అనంతరం వ్యక్తిగత పూచీపై విడుదల చేసినట్టు తెలిపారు. గ్రామాల్లో గొలుసు దుకాణాల ద్వారా మద్యం విక్రయించడం, చిన్న చిన్న షాపుల్లో గుట్కాలు, ఖైనీలు విక్రయించడం నేరమని ఎస్‌ఐ హెచ్చరించారు.



మద్యం సీసాలతో పట్టుబడ్డ వ్యక్తి

తల్లిపాలు ఆరోగ్యానికి ఔషధం

పెదపెంకి (బలిజిపేట): పెదపెంకిలో బుధవారం అంగన్‌వాడీ ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు, సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రేణుక తల్లిపాల ఆవశ్యకతను గర్భిణిలకు వివరించారు. ప్రతి తల్లి పిల్లలకు తప్పనిసరిగా పాలను పట్టించాలని సూచించారు. ఆరు నెలలు వచ్చే వరకు చిన్నారులకు తల్లిపాలనే తాగించడం చాలా ఆరోగ్యకరమన్నారు. అనంతరం గర్భిణిలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 8 అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు, సహాయకులు, గర్భిణిలు, బాలింతలు పాల్గొన్నారు.



పెదపెంకిలో సీమంతాలు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

కరెంటు కష్టాలతో విలవిల

సీతానగరం: కరెంటు కోతలతో మండల ప్రజలు విలవిలాడిపోతున్నారు. వేళాపాలాలేని కోతలతో విసిగిపోతున్నారు. ప్రతీ పావు గంటకొక పర్యాయం విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో విద్యుత్‌శాఖ అధికారులపై మండిపడుతున్నారు. ఆగస్టులో కూడా సరైన వర్షాలు కురవకపోవడంతో ఉక్కపోత తగ్గలేదు. దీనికి తోడు విద్యుత్ కోతతో ఇళ్లలో వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణులు, బాలింతలు అల్లాడిపోతున్నారు. విద్యుత్ సరఫరా పదినిమిషాలకొక పర్యాయం రావడం, నిలిచిపోవడంతో పాటు హైవోల్టేజీ విద్యుత్ సరఫరా కావడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. విదుత్ కోతలతో వ్యవసాయ మోటారులు పనిచేయకపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు కురవకపోవడంతో పాటు విద్యుత్ సరఫరాలో తరచూ అవంతరాలు ఏర్పడడంతో వరి సాగుచేస్తున్న రైతులు విలపిస్తున్నారు. 24 గండలు విద్యుత్ సరఫరా చేస్తున్నామని మంత్రులు చేస్తున్న ప్రకటనలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విద్యుత్ కోతలు లేకుండ చూడాలని కోరుతున్నారు. ఎలక్ట్రానిక్ పరికరాలు పాడైపోతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ కోతలేకుండా చూడాలి.

రేషన్ కార్డుకు ఒక్క బియ్యమే

• సరుకుల కోతతో అవస్థలు •మార్కెట్‌లో ఆకాశాన్నంటిన నిత్యావసరాల ధరలు

ఒకప్పుడు కళకళలాడే రేషదుకాణాలు నేడు వెల వెల బోతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో దా దాపు 8, 9 సరుకులు ఇచ్చేటప్పుడు దుకాణాలు నిండుగా కనిపించేవి. ప్రస్తుత ప్రభుత్వం బియ్యం తప్ప మిగతా సరులకులకు తిలోదకాలు ఇవ్వడం తో డిపోలు దిష్టిబొమ్మలా దర్శనమిస్తున్నాయి. అం తే కాకుండా బహిరంగ మార్కెట్‌లో నిత్యావ సరాలు ధరలు ఆకాశాన్నంటిన కారణంగా పేదల బాధలు చెప్పనలవి కానివి. ఇదే పరిస్థితి కొనసాగితే సామాన్యుని బతుకు దుర్భరం కావడం తథ్యమని ప్రజలు వాపోతున్నారు.

(బలిజిపేట)

చౌక ధరల దుఖాణాల ద్వారా నిరు పేదలకు అందిస్తున్న సరుకుల్లో పూర్తిగా కోత పడ డంతో రేషన్ లబ్ధిదారులంతా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పేద ప్రజలు మార్కెట్‌లో కొనుగోలు చేయలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం 9 రకాల సరుకులు రేషన్ దుఖాణాల ద్వారా పంపిణీ చేసేది. రాజశేఖరరెడ్డి హయాంలో రేషన్‌దుకాణాల్లో తనివితీరా సరుకుల ఇచ్చేవారు. కొన్ని విడిపించలేక విడిచి పెట్టేసేవారు. అటువంటిది ఇప్పుడు కేవలం బియ్యం మాత్రమే ఇచ్చి మమ అనిసిస్తున్నారు. గత రెండు నెలలగా చక్కెర, కిరోసిన్ సరఫరా నిలిపివేశారు. కందిపప్పు, గోదుమపిండి, నూనె వంటివి పూర్తిగా నిలిపివేశారు. ప్రస్తుతం రూపాయి కిలో బియ్యం అందిస్తున్నారు. ఇవి కూడా కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్నవే తప్ప రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదు. పేదలకు ఎంతో చేస్తున్నామని చెబుతున్న చంద్రబాబు ప్రభుత్వం తీరును లబ్ధిదారులు దుమ్మెత్తి పోస్తున్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెరిగిపోవడం కూడా తెలుగుదేశం ప్రభుత్వం విఫలమేనని ప్రజలు విమర్శిస్తున్నారు. మార్కెట్‌లో చక్కెర రూ. 40 నుంచి 50 విక్రయిస్తున్నారు. రేషన్‌దుకాణంలో గత ప్రభుత్వం రూ.15 ఇచ్చేది, అందరికి దీపం పథకంలో వంటగ్యాస్ ఇచ్చిన కారణంగా కిరోసిన్ పంపిణీ రద్దు చేశారు. గ్యాస్ లేని వారు కిరోసిన్ అందక ఇబ్బందులు పడుతున్నారు. రైతులు కూడా రేషన్ డిపోల ద్వారా కిరోసిన్ అందకపోవడంతో ఆయిల్ ఇంజన్‌లకు కిరోసిన్ దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నారు. రైతులకు బయట మార్కెట్‌లో కిరోసిన్ దొరకకపోవడంతో ఆయిల్ ఇంజన్‌లు ఏమి చేయాలో తెలియడంలేదన్నారు. రానున్న రోజుల్లో బియ్యం నిలిపి వేసి నగదు బదిలీ ద్వారా రాయితీ సొమ్ము బ్యాంకులో వేస్తారనే ప్రచారం కావడంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. బలిజిపేట మండలంలో 47 రేషన్ డిపోలు ఉన్నాయి. రేషన్ డీలర్లు ప్రైవేటు సంస్థల నుంచి కొన్ని సరుకులు కొనుగోలు చేసి కార్డు దారులకు విక్రయిస్తున్నారు. నాణ్యత లోపం కారణంగా కార్డుదారులు పెద్దగా కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపడం లేదు. నిత్యావసర సరుకులు అందించకపోతే పేదల పరిస్థితి దయనీయంగా తయారవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



బియ్యం తీసుకుంటున్న లబ్దిదారుడు

తూతూ మంత్రంగా రుణమేళా

• లబ్ధిదారుల్లో నిరాశ • రాజకీయ నాయకుల సిపార్సులకే పరిమితం

బలిజిపేట: ప్రభుత్వం ఎంతో అట్టహాసంగా ప్రచారం చేసి ప్రారంభించిన రుణమేళా తూతూ మంత్రంగా సాగడంపై నిరుద్యోగులు నిరాశకు గురయ్యారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బీసీ కార్యాచరణ ప్రణాళిక, బీసీ అభ్యుదయ యోజన పథకం, కాపు కార్పొరేషన్ ఆధ్వర్యంలో రుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి రుణమేళా నిర్వహించారు. ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన రుణమేళాకు బ్యాంకు అధికారులు హాజరుకాకపోవడం విశేషం. అంతే కాకుండా రాజకీయాలకు అతీతంగా నిర్వహించాల్సిన రుణమేళా ఆద్యంతం రాజకీయ జోక్యంతోనే కొనసాగడంతో నిరుద్యోగులు మండిపడ్డారు. హాజరైన దరఖాస్తుల ధ్రువపత్రాలను తుమరాడ, బలిజిపేట కార్యదర్శులు మాత్రమే పరిశీలించి వెనక్కి ఇవ్వడంతో నిరుద్యోగులు నిరాశకు లోనయ్యారు. ప్రభుత్వ రుణం మంజూరవుతాదనే ఆశతో వచ్చిన వారంతా మండల పరిషత్ కార్యాలయంలో చోటుచేసుకున్న పరిస్థితులను చూసి ఆశ్చర్యపోయారు. మొక్కుబడిగా రుణమేళా నిర్వహించి నాయకుల అండదండలు ఉన్న వారికే రుణాలు మంజూరు చేసే పరిస్థితి ఉందని తెలుసుకొని ఉసూరుమంటూ వెనక్కి వెళ్లారు. బీసీ రుణాల కో సం 767 మంది దరఖాస్తులు చేసుకోగా బుధవా రం 345 మంది హాజరయ్యారు. కాపు కార్పొ రేషన్‌కు 154 మంది దరఖాస్తు చేసుకోగా 45 మంది హాజరయ్యారు. నాయకుల జోక్యంతో అర్హులైన వారికి మొండిచెయ్యే మిగిలిందని వీరంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి అర్హులైన వారికి న్యాయం చెయ్యాలని వేడుకుంటున్నారు.



ధ్రువపత్రాలు పరిశీలన చేస్తున్న దృశ్యం

అధిక యూరియాతో అనర్థాలు

వెంకటాపురం (సీతానగరం): వరి సాగులో అవసరానికి మించి యూరియా వేయడంతో అనర్థదాయకమని వ్యవసాయాధికారి ఎం.ఉమామహేశ్వరనాయుడు తెలిపారు. బుధవారం వెంకటాపురం, నీలకంఠాపురంలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వరి పంట పూర్తి కాలంలో ఎకరాకు 60 నుంచి 75 కిలోల యూరియా వేసుకోవాలన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది సిఫార్సు మేరకు మూడు దఫాలుగా 75 కిలోల యూరియాను ఎకరాకు వేసుకోవాలన్నారు. అలాగే కాలిబాటల వరినాట్లు వేసుకుంటే ఎరువులు, క్రిమిసంహారక మం దులు చల్లుకోవడానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, ఎంపీఈ వోలు, రైతులు పాల్గొన్నారు.



వరి పంటను పరిశీలిస్తున్న ఏవో

వంట పాత్రలు పంపిణీ

అర్తాం (కొమరాడ): అంగన్‌వాడీ కేంద్రాలకు బుధవారం అర్తాంలో సర్పంచ్ రమేష్, కార్యదర్శి వెంకటలక్ష్మి వంటపాత్రలను పంపిణీ చేశారు. పంచాయతీ నిధులు నుంచి ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రానికి రూ. 5 వేలు విలువ చేసే వస్తువులను అందించనట్టు వీరు చెప్పారు.



అంగన్‌వాడీ కార్యకర్తకు వంట పాత్రలు అందిస్తున్న దృశ్యం

సబ్సిడీ ధరకు ఎరువులు

సీతానగరం: రైతులు సాగుచేస్తున్న వివిధ రకాల పంటలకు వినియోగిస్తున్న ఎరువులకు కేంద్ర ప్రభుత్వం అధిక మొత్తంలో సబ్సిడీ అందజేస్తున్నట్టు మండల వ్యవసాయాధికారి ఎం.ఉమావహేశ్వరనాయుడు తెలిపారు. ప్రైవేటు ఎరువుల దుకాణాలు, పీఏసీఎస్‌ల నుంచి కేంద్రం అందించే సబ్సిడీ ఎరువులనే రైతులు కొనుగోలు చేస్తున్నారన్నారు. అయితే రైతులు ఆధార్ కార్డుతో మాత్రమే కొనుగోలు చేయాల్సి వస్తోందన్నారు. ఇప్పటికే ఎరువుల దుకాణదారుల యాజమానులకు, పీఏసీఎస్ కేంద్రాలకు డీబీటీ మిషన్లను కూడా అందజేసినట్టు చెప్పారు. ఎరువుల వివరాలిలా...

50కిలోల బస్తా	పూర్తి ధర	సబ్సిడీ	రైతు ధర
యూరియా	702	407	295
20:20:0 గ్రోమోర్	1177	304	873
28:28:0 గ్రోమోర్	1529	407	1122
గోదావరి అల్ట్రా డీఏపీ	1224	117	1107
ప్యారీ సూపర్ (16శాతం)	841	451	390
ప్యారీ సూపర్ (జి)	876	447	420
మ్యూరేట్ అఫ్ పొటాష్	879	304	575
14:35:14 గోదావరి	1594	472	1122

గిరిజన సంస్కృతిని పరిరక్షించండి

● ఆల్ఇండియా ఖేత్మజ్దూర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ సడంగి

పర్లాకిమిడి: గిరిజనుల సంస్కృతిని పరిరక్షణకు కృషిచేయాలని ఆల్ఇండియా ఖేత్మజ్దూర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణసడంగి పిలుపునిచ్చారు. బుధవారం పారసాంబలో ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని గిరిజనులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో బాలక్రిష్ణసడంగి మాట్లాడుతూ గిరిజనులకు ఇళ్లపట్టాలు, ఆర్థికాభివృద్ధికి రుణాలు మంజూరు చేయాలని కోరారు. గజపతి జిల్లాలో గిరిజనులు వెనుకబడి ఉన్నారన్నారు. ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం గిరిజన సమగ్రాభివృద్ధికి చర్యలు తీసుకోలేదని


మాట్లాడుతున్న బాలకృష్ణ సడంగి

తెలిపారు. కార్యక్రమంలో గిరిజన నాయకులు హరబంద కొర్జి,కేదారి శబరొ, సంబర శబొరొ పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు అవగాహన

పర్లాకిమిడి: స్థానిక సురక్షా కార్యాలయంలో సర్పంచ్‌లకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సురక్ష అధ్యక్షుడు మోతిలాల్‌రెడ్డి సర్పంచ్‌లు బాధ్యతలు, హక్కులను వివరించారు. మూడెంచల పంచాయతీరాజ్ వ్యవస్థలో సర్పంచ్‌ల పాత్ర కీలకమని తెలిపారు. జిల్లా పరిషత్ అధ్యక్షురాలు అనితారాణిబెహరా ప్రారంభించిన ఈకార్యక్రమంలో ఎపీడీ దేవేంద్రకొరొ, రిసోర్స్ పర్సన్ సంతోష్‌పాత్రో పాల్గొన్నారు.

విజ్ఞాన ప్రదర్శన ప్రారంభం

పర్లాకిమిడి: స్థానిక సరస్వతి శిశు మందిర్‌లో విజ్ఞాన ప్రదర్శనను మహంత్‌మహరాజ్ రామనంతదాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వందకుపైగా ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్‌పోటీలు ఏర్పా టుచేశారు. కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డుగ్రహీత వినోద్‌జెన్నా, ప్రిన్సిపాల్ సరోజ్‌కుమార్‌పండా, అనాద్‌సాహు పాల్గొన్నారు.


ప్రదర్శన నిర్వహిస్తున్న చిన్నారులు

ఒడిశా

సీఎంపై తప్పుడు ప్రచారం తగదు

● బీజేడీ రాష్ట్ర కార్యదర్శి శ్యామల్

పర్లాకిమిడి: కొంతమంది నాయకులు సీఎం నవీన్ పట్నాయక్‌పై తప్పుడు ప్రచారాలు, అసత్య ప్రకటనలు చేయడం తగదని బీజేడీ రాష్ట్ర కార్యదర్శి సమీర్‌రంజన్‌శ్యామల్ తెలిపారు. పర్లాకిమిడిలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నవీన్ పట్నాయక్ పాలనలో రాష్ట్రంలో ఎంతోగానో అభివృద్ధి చెందిందని తెలిపారు. అసత్య ప్రచారం ఆపకపోతే అదే స్థాయిలో తిప్పికొడతామని ప్రతిపక్షాలను హెచ్చరించారు. కార్యక్రమంలో భువనేశ్వర్‌కు చెందిన విశ్వప్రసాద్ సాహు, బీజేడీ యువనాయకుడు కృష్ణ, బీజేడీ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్‌నాయక్, కాశీనగర్ సమితి అధ్యక్షుడు సీహెచ్.సింహాద్రి, విద్యార్థి సంఘ నాయకుడు కనుచరణ్‌బుయ్యా, ప్రమోద్‌పాత్ర, జమీదార్‌పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కోరాపుట్‌లో క్విట్ ఇండియా ఉత్సవాలు



జాతీయ గీతాలాపన చేస్తున్న దృశ్యం

సాలూరు రూరల్: క్విట్ ఇండియా ఉద్యమానికి మహాత్మా గాంధీజీ పిలుపునిచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఒడిశా రాష్ట్రం కోరాపుట్ జిల్లాలో బుధవారం వేడుకలు నిర్వహించారు. అన్ని పాఠశాలల్లో జాతీయ గీతాలాపన చేశారు.

మొండివైఖరి ప్రదర్శిస్తే తీవ్ర పరిణామాలు

● వేద పరిశ్రమ యాజమాన్యానికి టీడీపీ నాయకుల హెచ్చరిక ● కొలిక్కిరాని చర్చలు

పూసపాటిరేగ(చల్లవానితోట): వేద పరిశ్రమ యాజమాన్యం మొండివైఖరి ప్రదర్శిస్తే తీవ్ర పరిణామాలు తప్పవని మండలానికి చెందిన టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు హెచ్చరించారు. మండలంలోని చల్లవానితోట గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామి నాయుడి స్వగృహంలో ఆయన ఆధ్వర్యంలో బుధవారం వేద పరిశ్రమ యాజమాన్యానికి, కార్మికులకు చర్చలు నిర్వహించారు. ఈవిషయమై కార్మికులు మాట్లాడుతూ తాము మూడు సంవత్సరాలుగా పరిశ్రమలో పనిచేస్తున్నామని, నేటి వరకూ తమకు ఎటువంటి నియామక పత్రాలను అందజేయలేదన్నారు. ఇందుకుగాను ఆందోళనలు నిర్వహిస్తే నేడు వేదారిసోర్సు అనే ప్రైవేటు ఏజెన్సీ కింద నియా మక పత్రాలను అందజేస్తామని తెలుపుతున్నారని అన్నారు. దీంతోపాటు యాజమాన్యం కనీస వేతనాలను అందజేయటం లేదని తెలిపారు. ఈవిషయమై మండలాధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు ప్రశ్నించగా.. దీనికి యాజమా న్యంవారు సమాధానం చెప్పలేకపోవటంతో ఇది పూర్తిగా పరిశ్రమ తప్పిదమని, నేడు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులకు వేద పరిశ్రమపేరున నియామక పత్రాలను ఇవ్వాలన్నారు. యాజమాన్యంవారు దీనికి విముఖత వ్యక్తం చేశారు. రీసోర్సు పేరున మాత్రమే అందజేయగలమంటూ భీష్మించుకు కూర్చున్నారు. దీంతో టీడీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈవిషయమై


పరిశ్రమ యాజమాన్యంతో చర్చిస్తున్న ఎమ్మెల్యే పతివాడ

నాయకులు మాట్లాడు తూ యాజమాన్యం మొండివైఖరి మానుకోకుంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందన్నారు. ఈవిషయమై ఎమ్మెల్యే పతివాడ మాట్లాడుతూ తమ ప్రాంతంలో కార్మికులకు అన్యాయం జరిగితే సహించేదిలేదని, దీనిపై సత్వరమే నిర్ణయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్థానిక జడ్పీటీసీ సభ్యుడు ఆకిరి ప్రసాదరావు, మండలానికి చెందిన దంగా భూలోక, పలివాడ తమ్మినాయుడు, పిన్నింటి సన్యాశినాయుడు, విక్రం జగన్నాథం, పిన్నింటి శ్రీనివాశరావు, మహంతి శంకరరావు, లంకలపల్లి శ్రీనివాశరావు, వేదా పరిశ్రమ ప్రతినిధులు మూర్తి, రమేష్ రాజు, యశ్వంత్, శ్రీనివాశరావు, వేదా పరిశ్రమ కార్మికులు పాల్గొన్నారు.

ఎంపీపీ వనజాక్షికి పితృ వియోగం

● నివాళులర్పించిన ఎమ్మెల్యే పతివాడ

నెల్లిమర్ల: నెల్లిమర్ల మండల పరిషత్ అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షికి పితృ వియోగం జరిగింది. ఆమె తండ్రి, మండలంలోని వల్లూరు పంచాయతీ మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కడగల తమ్మినాయుడు (75) మంగళవారం అర్ధరాత్రి తుది శ్వాస విడిచారు. ఆయన గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్‌కు ఈయన మామయ్య. తమ్మినాయుడు పార్థివ దేహానికి ఆయన కుమారుడు విజయనగరం ఎయిమ్ విద్యా సంస్థల అధినేత కడగల ఆనంద్‌కుమార్ దహన సంస్కరణలు చేశారు. తమ్మినాయుడు మరణ వార్త తెలుసుకున్న నెల్లిమర్ల ఎమ్మెల్యే పతివాడ నారాయణస్వామినాయుడు గ్రామానికి విచ్చేసి తమ్మినాయుడు పార్థివ దేహంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి ఘన నివాళులర్పించారు. ఎమ్మెల్యేతోపాటు పార్టీ నాయకులు డెంకాడ ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యుడు కంది చంద్రశేఖర్, పతివాడ అప్పలనారాయణ, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు కర్రోతు వెంకటనరసింగరావు, పార్టీ మండల


తమ్మినాయుడు పార్థివ దేహంపై పార్టీ జెండాకప్పి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పతివాడ

కమిటి అధ్యక్షుడు గేదెల రాజారావు, వైసీపీకి చెందిన జిల్లా నాయకుడు యడ్ల రమణమూర్తి, డీసీసీబీ వైస్ చైర్మన్ చనమల్లు వెంకటరమణ, అంబల్ల శ్రీరాములునాయుడు, జెడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, పలు విభాగాలకు చెందిన అధికారులు, ఉద్యోగులు హాజరయ్యారు.





దమ్ము చేస్తున్న ట్రాక్టర్, దబ్బిరాజుపేట సమీపంలో నాట్లు వేస్తున్న కూలీలు

పొలం పనుల్లో బిజీ..బిజీ

వేపాడ: వేపాడ మండలంలో రైతులు వరి నాట్లు వేసుకోవడంలో నిమగ్నమయ్యారు. వర్షాలు పూర్తిస్థాయిలో కురవకపోవడంతో రైతులు బావులు, గెడ్డలు, చెరువుల్లో చేరిన నీటిని ఆయిల్ ఇంజన్లతో తోడి నాట్లు వేసుకోవడానికి పాట్లు పడుతున్నారు. వల్లంపూడి, దబ్బిరాజుపేట, చామలాపల్లి, గుడిపాడ, ఆతవ, సింగరాయి, నల్లబిల్లి, వావిలపాడు, వీలుపర్తి, వేపాడ, జగ్గయ్యపేట, పాటూరు, బొద్దాం, రామస్వామిపేట, కొండగంగుబూడి గ్రామాల్లో అక్కడక్కడ నాట్లు వేస్తున్నారు. మహిళా కూలీలు నారు తీత, ఉడుపు పనుల్లో ముమ్మరంగా పాల్గొంటున్నారు.

ఇదిలా ఉంటే దమ్ముకు దుక్కు పశువులు లేకపోవడంతో ట్రాక్టర్లకు మంచి గిరాకీ ఉంది. గంటకు ట్రాక్టర్ యజమాని రూ.650 నుంచి 700 వరకు వసూలు చేస్తున్నారు. ఈ ఏడాది మండలంలో సాధారణ వరి సాగు విస్తీర్ణం 3450 హెక్టార్లు కాగా మరో 100 హెక్టార్లు పెరిగే అవకాశం ఉందని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు. అయితే వర్షాలు పడనందున నాట్లు కొంత ఆలస్యమవుతున్నాయన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చివర్లు తుంచి నాట్లు వేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. దీంతో పీక పురుగును నివారించవచ్చన్నారు. జింక్ లోపం ఉన్న పొలాలకు ఎకరాకి 20 కేజీల జింక్‌ను ఇసుకలో కలిపి జల్లి నాట్లు వేసుకోవడం మంచిదని వ్యవసాయాధికారిణి శిరీష సూచించారు.

సీఎం వస్తారని..

- ●రంగారాయపురం వద్ద సిద్ధంగా హెలికాప్టర్
- ● విజయవాడ నుంచి నేరుగా అరకు చేరుకున్న చంద్రబాబు
- ● ఉసూరుమన్న ఎమ్మెల్యే, టీడీపీ నేతలు

(శృంగవరపుకోట)

తెలుగుదేశం ప్రజా ప్రతినిధులు, నేతలు, కార్యకర్తల ఎదురుచూపులకు ఫలితం దక్కలేదు. ఎల్.కోట మండలం రంగారాయపురం వద్ద నిర్మించిన హెలిప్యాడ్ వద్ద సీఎం చంద్రబాబు దిగలేదు. విశాఖ జిల్లా అరకులో జరిగిన ఆదివాసీ దినోత్సవానికి హెలికాప్టర్‌లో నేరుగా వెళ్లిపోయారు. దీంతో సీఎం రాక కోసం ఎదురుచూసిన ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేబీపీ రాంప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు కర్రెడ్ల ఈశ్వరరావు, జడ్పీ మాజీ ఛైర్మన్ లగుడు సింహాద్రి తదితరులు ఉసూరుమన్నారు. వీరు సీఎం రాక కోసం సుమారు 8గంటల పాటు నిరీక్షించారు. మధ్యాహ్నం 2గంటల సమయంలో సీఎం హెలికాప్టర్‌లో వెళ్లిపోయారని సమాచారం రావడంతో వెనుదిరిగారు. సీఎం రాక ఏర్పాట్లను కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ పాల్ రాజు, ఆర్డీవో శ్రీనివాసమూర్తి పర్యవేక్షించారు. అయితే ఆయన ఇక్కడ దిగకుండా నేరుగా వెళ్లిపోవడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.



సీఎం కోసం నిరీక్షిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి, కలెక్టర్, టీడీపీ నేతలు

బాలలను హింసిస్తే కఠినచర్యలు

- ●జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్మన్ అప్పారావు

దాసన్నపేట : బాల, బాలికలను హింసకు గురిచేస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్మన్ కేసలి అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మంగళవారం రాత్రి టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాలుడిని తల్లి చిత్రహింసలకు గురి చేసినట్టు 'ఆంధ్రజ్యోతి'లో వచ్చిన కథనంపై స్పందించి స్టేషన్‌కు వెళ్లి పూర్తి వివరాలు సేకరించామని తెలిపారు. తల్లిదండ్రులను చైల్డ్‌లైన్ కార్యాలయానికి పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని చెప్పారు. జిల్లాలో ఇటువంటి సంఘటనలు పునరావృతమైతే కఠినశిక్షలు విధించేలా చూస్తామన్నారు. ప్రతి ఒక్కరూ బాల, బాలికలను, వారి హక్కులను సంరక్షించేవిధంగా చూడాలన్నారు. బాలలతో భిక్షాటన చేయించినా, పనిలో చేర్పించినా, అటువంటి తల్లిదండ్రులపై చర్యలు తప్పవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో ఒకటికొకటి బోధన అందేలా చూస్తున్నారని తల్లిదండ్రులు, వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.



మాట్లాడుతున్న అప్పారావు

'ఈతరం కుర్రాడు' నవలకు బహుమతి

- ●రచయిత నారంశెట్టిని సత్కరించిన తానా

పార్వతీపురం టౌన్ : పార్వతీపురానికి చెందిన ప్రముఖ బాలసాహితీవేత్త, ఉత్తరాంధ్ర రచయితల వేదిక అధ్యక్షుడు నారంశెట్టి ఉమామహేశ్వరరావు రచించిన ఈతరం కుర్రాడు నవల.. ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) నిర్వహించిన పోటీల్లో ఉత్తమ బహుమతి సాధించింది. బుధవారం ఆయన హైదరాబాద్ నుంచి ఫోన్‌లో విలేఖరులతో మాట్లాడారు. ఈ నెల 7న హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయ ప్రాంగణ కళావేదికపై తెలంగాణ తెలుగు సాహిత్య అకాడమీ అధ్యక్షులు నందిని సిద్ధారెడ్డి తనకు బహుమతిని అందించినట్టు చెప్పారు. ఆధునిక సాహస అంశంతో కూడిన నవల ఈ తరం కుర్రాడు అన్నారు. నేటి బాలలకు ధైర్య, సాహసాలు ప్రబోధిస్తూ, ఆపద సమయాల్లో తగిన స్ఫూర్తి పొందేలా ఉండడంతో తానా బహుమతికి ఎంపికైనట్టు నారంశెట్టి చెప్పారు. తానా అధ్యక్షుడు సతీష్, కథా సాహితీ సంపాదకులు వి.నవీన్, కవులు, కథా రచయితలు పాల్గొన్నట్టు తెలిపారు. ఈ బహుమతి పొందిన నారంశెట్టి ఉమామహేశ్వరరావుకు పట్టణానికి చెందిన రచయితలు డాక్టర్ డి.పారినాయుడు, గంటేడ గౌరునాయుడు, బెలగాం భీమేశ్వరరావు, తుంబలి శివాజీ, రాజా హిందీ కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, తదితరులు అభినందనలు తెలిపారు.



బహుమతి అందుకుంటున్న నారంశెట్టి ఉమామహేశ్వరరావు

నాగమంజరికి 'ఆటా' అవార్డు

- ●ఉత్తర్వులు పంపిన సంస్థ
- ● అక్టోబర్ 8న భద్రాచలంలో ప్రదానం

శృంగవరపుకోట రూరల్: వెంకటరమణపేట యూపీ పాఠశాల ఉపాధ్యాయిని గుమ్మ నాగమంజరి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆటా ఇండియా (అవార్డీ టీచర్స్ అసోసియేషన్) ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. బుధవారం ఆ సంస్థ దీనికి సంబంధించిన ఉత్తర్వులను ఆమెకు పంపించి. ఈ సందర్భంగా నాగమంజరి విలేఖరులతో మాట్లాడుతూ ఆటా ఇండియా అవార్డుకు తనను ఎంపిక చేసినట్టు ఆ సంస్థ అధ్యక్షుడు బెక్కంటి శ్రీనివాసరావు లేఖ పంపారన్నారు. దీనిని అక్టోబర్ 8న తెలంగాణ రాష్ట్రం భద్రాచలంలో అందుకోనున్నానని తెలిపారు. ఇప్పటి వరకు తాను ఉపాధ్యాయినిగా, కవిగా, రచయితగా ఎన్నో అవార్డులు, రివార్డులు సాధించానన్నారు. కానీ అవార్డీ టీచర్స్ అసోసియేషన్ వంటి సంస్థ ప్రకటించిన అవార్డు ఎంతో గొప్పదిగా పేర్కొన్నారు. తన కృషి, అంకితభావం గుర్తించి తనను అవార్డుకు ఎంపిక చేసిన సంస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అవార్డుకు ఎంపికైన నాగమంజరిని మండల విద్యాశాఖాధికారి అప్పారావు, ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఎంపీడీవో జె.మన్మథరావు, సహచర ఉపాధ్యాయులు అభినందించారు. ఆమె మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.



తనకు వచ్చిన అవార్డులతో నాగమంజరి

ఐకమత్యంతో హక్కులు సాధించాలి



గిరిజన నాయకులను సన్మానిస్తున్న ఎమ్మెల్సీ సంధ్యారాణి, ఎమ్మెల్యే రాజన్నదొర

పాచిపెంట: ఐకమత్యంతోనే గిరిజనుల హక్కులు సాధించాలని సాలూరు ఎమ్మెల్యే పి.రాజన్నదొర అన్నారు. బుధవారం పి.కోనవలసలో గిరిజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఆదివాసీ దినోత్సవానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ రాష్ట్రంలో 4500 గిరిజన తెగలున్నాయని తెలిపారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవ సందర్భంగా సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. గిరిజన హక్కుల కోసం ప్రతి ఐటీడీఏ, కలెక్టర్ ఆఫీసుల వద్ద ధర్నాలు, నిరసనలు చేపట్టేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ వారి అభివృద్ధికి దోహదపడుతోందన్నారు.

సాలూరు ఎమ్మెల్యే రాజన్నదొర

నాయకులకు సన్మానం..

గిరిజనుల అభివృద్ధికి దోహదపడుతున్న గిరిజన ఉద్యోగుల సంఘం లీగల్‌అడ్వైజర్ రేగు మహేశ్వరరావు, రాష్ట్ర రిపబ్లికన్ పార్టీ జనరల్ సెక్రటరీ గొంప ప్రకాశరావు, అఖిల భారత ఆదివాసీ వికాస పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.బొంజునాయుడును బుధవారం ఎమ్మెల్సీ సంధ్యారాణి, ఎమ్మెల్యే పి.రాజన్నదొరలను సన్మానించారు. గిరిజనులకు వీరు చేసిన సేవలను కొనియాడారు. సమావేశంలో అఖిల భారత ఆదివాసీ వికాస పరిషత్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య, గిరిజన సంఘ నాయకులు పువ్వల నాగేశ్వరరావు, అడ్డూరు పైడితల్లి, మంచాల ఈశ్వరరావు, జడ్పీటీసీ సభ్యులు సలాది అనురాధ, ఎస్ఐ సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి ముందుగా ఎమ్మెల్యే రాజన్నదొరను గిరిజనులు డప్పు, వాయిద్యాలతో స్వాగతించారు. వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రేలారే..రేలా, గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి.



అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స కిట్ ఎంతో అవసరం.. చాలా ప్రదేశాల్లో వీటి కోసం ఏర్పాటు చేసిన బాక్సులు అలంకార ప్రాయంగా మారాయి.. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రవాణ ప్రయాణ సౌకర్యాలు, వసతి గృహాలు, ఇలా జన సంచారం ఉండే ప్రతి ప్రదేశంలోనూ ఫస్ట్ ఎయిడ్ సదుపాయం ఉండాలి. కానీ అవి ఎక్కడా మచ్చుకైనా కనిపించడం లేదు.. కొన్ని చోట్ల బాక్సులు ఉన్నా ఖాళీగా దర్శనమిస్తున్నాయి.. నిబంధనల ప్రకారం ఉండాల్సిన సామగ్రి ఉండడం లేదు.. ఉన్నతాధికారులు చోద్యం చూస్తుండడంతో ప్రభుత్వ ఆశయం నీరుగారుతోంది..

- అలంకార ప్రాయంగా ఫస్ట్ ఎయిడ్ బాక్సులు
- కానరాని మందులు.. నెరవేరని లక్ష్యం..
- పట్టించుకోని అధికారులు

'అధమ' చికిత్స...



(చీపురుపల్లి రూరల్)

ప్రథమ చికిత్స అధమ చికిత్సగా మారింది. చాలా ప్రదేశాల్లో వీటి కోసం ఏర్పాటు చేసిన బాక్సులు అలంకార ప్రాయంగా మారాయి. అత్యవసర చికిత్స కోసం ప్రతి చోటా ఉండాల్సిన ఈ సౌకర్యం ఎక్కడా మచ్చుకయినా కనిపించడం లేదు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, రవాణా ప్రయాణ సౌకర్యాలు, వసతి గృహాలు, ఇలా జన సంచారం ఉండే ప్రతి ప్రదేశంలోనూ ఫస్ట్ ఎయిడ్ సదుపాయం ఉండాలి. ఎక్కడ పడితే అక్కడ ఉండాల్సిన ఈ ప్రథమ చికిత్స సౌకర్యం ఎక్కడా కనిపించకపోవడం విశేషం. ముఖ్యంగా వసతి గృహాలు, పాఠశాలల్లో ఇవి నామమాత్రంగానే ఉంటున్నా కొన్ని చోట్ల ఖాళీ బాక్సులే దర్శనమిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ఈ బాక్సుల్లో అత్యవసరమైన మందులు, గాయాలకు అవసరమైన హైడ్రోజన్ పెరాక్సైడ్, అయోడిన్, కాటన్ వంటివి ఉండాలి. కడుపునొప్పి, జ్వరం, విరేచనాలు, ఇన్‌ఫెక్షన్లకు పనికి వచ్చే అత్యవసర మందులు, ఇతర సామగ్రి ఉండాలి. వసతి గృహాలవంటి చిన్నపిల్లలు, విద్యార్థులుండే ప్రదేశాల్లో ప్రథమ చికిత్సకు అవసరమైన మెటీరియల్‌తో సహా శిక్షితులైన సిబ్బంది కూడా ఉండాలి. గురుకుల పాఠశాలల్లో తప్ప సాధారణ వసతి గృహాల్లో సంబంధిత సిబ్బంది లేకపోగా మెటీరియల్ కూడా ఉండడం లేదు. జ్వరం, విరేచనాలు, కడుపు నొప్పి నివారణ కోసం వినియోగించే కనీస స్థాయి మందులు కూడా ఎక్కడా ఉండడం లేదు. సమీపంలో ఉన్న పీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు నెలకొకసారి నిర్వహించే సామాన్య ఆరోగ్య పరీక్షలే సాంఘిక సంక్షేమ, బీసీ వసతి గృహాల్లోని విద్యార్థులకు శ్రీరామ రక్షగా నిలిస్తున్నాయి. అనుకోకుండా ఏ అపాయం వచ్చి పడినా అక్కడున్న సంక్షేమాకాధికారులే వైద్యం నిర్వహిస్తారు. పిల్లల ఆరోగ్యానికి వారే దిక్కు. వసతి గృహాల్లో పరిస్థితులిలా ఉంటే.. మమూలు పాఠశాలల్లో కనీసం ప్రథమ చికిత్సకు అవసరమైన మందులు కూడా ఉండడం లేదు. పిల్లలు ఆటలాడే సమయాల్లో పడిపోయి చిన్న చిన్న గాయాలు తగిలినా ప్రథమ చికిత్స అందించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఎటువంటి సౌకర్యాలూ లేవు.



ప్రైవేటులోనూ అదే పరిస్థితి

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమ చికిత్స అంతంత మాత్రంగానే ఉండగా... లక్షలు రూపాయలు వెచ్చించి చదివించే ప్రైవేటు పాఠశాలల్లో కూడా యాజమాన్యాలు దీనికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదు. అసలు ఆటస్థలాలే లేనప్పుడు తమకు ఈ ప్రథమ చికిత్సతో పనేంటని అనుకుంటున్నారో ఏమోగాని పాఠశాలలు, కళాశాలల్లో ఎటువంటి సౌకర్యాలూ లేవు.

బాక్సులూ కనుమరుగు...

గతంలో బస్సుల్లో డ్రైవర్ సీటుకు వెనుక భాగంలో ఫస్ట్ ఎయిడ్ కోసం ప్రత్యేకంగా బాక్సులు ఏర్పాటు చేసేవారు. ఆర్టీసీ గాని, ప్రైవేటు వాహనాల్లో గాని ఈ బాక్సులు ఉండేవి. కొన్నాళ్ల పాటు ఈ బాక్సుల్లో కొద్దో గొప్పో ప్రథమ చికిత్సకు సంబంధించిన మెటీరియల్ కూడా ఉండేది. అయితే ఇప్పుడు బస్సుల్లో మందులు కాని, బాక్సులు గాని ఏర్పాటు చేయడం లేదు. ప్రయాణ సమయంలో ప్రమాదాలు జరిగినప్పుడు, క్షతగాత్రుల్ని సమీపంలోని ఆసుపత్రులకు తరలించేలోగా ప్రథమ చికిత్స అందించేందుకు అవకాశం లేకపోతోంది.


పట్టించుకోని ప్రభుత్వ శాఖలు

ఇది ఇలావుండగా, అత్యంత అవసరమైన ఈ ఫస్ట్ ఎయిడ్ సౌకర్యాన్ని ఆయా ప్రభుత్వ శాఖలు పట్టించుకోవడం మానేశాయి. పాఠశాలలు, వసతి గృహాల్లో ఈ సౌకర్యం ఉందా లేదా అన్నదానపై విద్యా శాఖ, సంక్షేమ శాఖలు పర్యవేక్షణ జరపాలి. అదేవిధంగా బస్సులు, ఇతర ప్రవేటు వాహనాల్లో కూడా ఆయా యాజమాన్యాలు ప్రథమ చికిత్సను అందుబాటులో ఉంచాయా లేదా అన్న విషయాన్ని రవాణా శాఖ ఆరా తీయాలి. ప్రథమ చికిత్స బాక్సులు ఏర్పాటు చేయని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది.





మినహాయింపు!




దారిద్ర్యయ రేఖకు దిగువనున్న కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుంది. గ్రామీణ ప్రాంతాలకు చెందిన తెల్ల రేషన్ కార్డులు కలిగిన పేదల నుంచి ఇకపై ఇంటి పన్ను మినహాయించేందుకు ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. ఈ విషయాన్ని గ్రామీణాభివృద్ధి, పంచాయరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ స్వయంగా చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక వనరులు అంతంతే కావడంతో ఈ నిర్ణయం దాదాపు 90శాతం పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరనుంది.

- గ్రామీణ ప్రాంత పేదలకు ఊరట..
- ఇళ్ల పన్ను నుంచి మినహాయింపునకు ప్రభుత్వం సన్నద్ధం
- దారిద్ర్యరేఖ దిగువనున్న 90శాతం కుటుంబాలకు ప్రయోజనం

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి పన్నులంటేనే హడలిపోతుంటారు. వాస్తవంగా చెల్లించేది తక్కువే అయినా ఆ కొద్ది మొత్తమే వారికి భారం. దీనికి కారణం గ్రామీణ పాంతాల్లోని కుటుంబాల్లో 90 శాతం పేద కుటుంబాలే. ఆదాయ వనరులు అంతంత మాత్రమే. వ్యవసాయ పంట ఆధారంతోనే ఏడాది పొడవునా కుటుంబాల జీవనాన్ని నెట్టుకొస్తుంటారు. ఈ పరిస్థితిలో ఇంటి పన్నులు అనేటప్పటికీ భారంగా భావిస్తుంటారు. ఈ పరిస్థితిలో పేద కుటుంబాలకు ఇళ్ల పన్నుల నుంచి మినహాయింపు ఇస్తే... అది ఆయా కుటుంబాలకు తీపి కబురే...


ఈ కబురునే ఐటీ, గ్రామీణాభివృద్ధి, పంచాయరాజ్ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. దీంతో గ్రామీణ ప్రాంత పేద కుటుంబాలు ఇంటి పన్నుల నుంచి మినహాయింపు పొందే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. మంత్రి నిర్ణయానికి మంత్రివర్గ ఆమోదం, జీవో విడుదల కావలసి ఉంది.



ప్రభుత్వంపై భారం ఇలా..

గడిచిన సంవత్సరాల్లో ఇంటి పన్నుల వసూలు కోసం లక్ష్యాలను నిర్దేశించేవారు. లక్ష్యాలకు అనుగుణంగా పన్నుల వసూళ్లు జరిగేవి. ప్రస్తుతం పంచాయతీ కార్యదర్శులు ఇళ్ల పన్నులు వసూలు చేసే కార్యక్రమాన్ని ముమ్మరం చేశారు. ఇంటి పన్నులు కట్టడం ద్వారా తమకు హక్కుగా భావించి ఆ రశీదులు జాగ్రత్తగా భద్రపర్చుకుంటున్నారు. 2002లో పంచాయతీ కార్యదర్శి వ్యవస్థ వచ్చిన తర్వాత పంచాయతీ రికార్డుల నిర్వాహణ, పన్నుల వసూలు గాడిలో పడ్డాయి. రికార్డుల నిర్వాహణలో మధ్యవర్తుల పాత్ర ఇప్పటికీ ఉంది. కాని పన్నుల వసూలు విషయంలో కార్యదర్శులు పోటీ పడి వసూలు చేసే పరిస్థితి ఉంది. అందుచేతనే లక్ష్యాలకు దగ్గరగా పన్నుల వసూళ్లు జరుగుతున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2017-18లో ఇళ్ల పన్నుల లక్ష్యం రూ.20 కోట్లు ఉంటుందని అంచనా. మంత్రి ప్రకటనతో ఈ మొత్తంలో 90 శాతం వసూలయ్యే పరిస్థితి లేదు. గ్రామాల్లో 90శాతం కుటుంబాలకు తెలుపు రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ పరిస్థితిలో దారిద్రియ రేఖకు దిగువన ఉన్న వారిని ప్రభుత్వం పేద కుటుంబాలుగా పరిగణిస్తోంది. దీనిబట్టి తెలుపు రేషన్ కార్డున్న ప్రతి కుటుంబం పేద కుటుంబాలుగా గుర్తించాల్సి ఉంటుంది. ఈ పరిస్థితిలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో తెలుపు రేషన్ కార్డులు 5.5 లక్షల కుటుంబాలకు ఉన్నాయి. కాని జిల్లాలోని 920 పంచాయతీల్లో 4.23 లక్షల గృహాలే (2011 జనాభా లెక్కల ప్రకారం) ఉన్నాయని జిల్లా పంచాయతీ అధికారి చెపుతున్నారు. అంటే ఇళ్ల కంటే(కుటుంబాలు) తెలుపు రేషన్ కార్డులు 1.5 లక్షలు అధికంగా ఉన్నట్టు స్పష్టమవుతుంది. ఇదిలావుండగా ఇళ్ల పన్నుల విషయానికి వస్తే గ్రామా ల్లో నాలుగు/ఐదు కుటుంబాలు తప్పితే ప్రతి ఒక్కరికీ తెలుపు రేషన్ కార్డులే ఉన్నాయి. వీరందరికీ పన్ను నుంచి మినహాయింపుల లభించే అవకాశం ఉంది. సుమారుగా 4లక్షల కుటుంబాలు పన్ను మినహాయింపు లబ్ధి పొందనున్నాయి.

ఏడాది	డిమాండ్	వసూలు
2014-15	14.50	12.10 కోట్లు
2015-16	16.97	12.21 కోట్లు
2016-17	18.06	14.69 కోట్లు
2017-18	20 (కోట్లు అంచనా)	







ఇటువంటి భూములనే ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు సిద్ధమవుతోంది (ఫైల్)

దళితుల దరిచేరేనా?

- భూ యజమానులుగా మారలేకపోతున్న దళిత మహిళలు
- ప్రభుత్వం చెల్లిస్తున్న ధర గిట్టుబాటుకాకే
- భూ విక్రయానికి వెనకడుగు వేస్తున్న రైతులు
- ఇప్పటికి 52.74 ఎకరాలు సేకరించిన అధికారులు
- భూ కొనుగోలు పథక లక్ష్యానికి తూట్లు

శృంగవరపుకోట : దళిత వ్యవసాయ కూలీలను భూయజమానులుగా మార్చేందుకు ప్రభుత్వం సంకల్పించింది. వ్యవసాయ భూమిని కొనుగోలు చేసి వారి పేరున పట్టాలు జారీ చేయాలని భావిస్తోంది. జిల్లాలో భూమి లేని ప్రతి ఎస్సీ మహిళకు కనీసం ఎకరా భూమిని అందించాలన్నదే ప్రభుత్వం ఆశయం. జిల్లాలో 1.67లక్షల ఎస్సీ కుటుంబాలు ఉన్నాయి. వీరిలో 60శాతం కుటుంబాలు భూమి లేనివారే. కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. స్వయంశక్తి సంఘాల్లో ఉన్న నిరుపేద ఎస్సీ మహిళలకు భూములు అందించాలని సీఎం చంద్రబాబునాయుడు కలెక్టర్‌కు ఆదేశించారు. రూ.9లక్షలకు మూడు ఎకరాల మెట్ట భూమి, రూ.12 లక్షలకు ఒక పంట పండే రెండు ఎకరాల పల్లంభూమి, రూ.15లక్షలకు రెండు పంటలు పండే ఎకరా పల్లం భూమి కొనుగోలు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే ఇందుకు అనుగుణంగా భూ సేకరణ సాగడం లేదు. ఇంతవరకు కేవలం 52.74 ఎకరాలు భూమిను మాత్రమే కొనుగోలు చేసినట్టు అధికారులు చెబుతున్నారు. బాడంగి మండలం పింద్రంగి వలస, వీరసాగరం గ్రామాల పరిధిలో 25.74 ఎకరాలు, బొబ్బిలి మండలం అలజంగి గ్రామ పరిధిలో 13 ఎకరాలు, పిరిడి గ్రామ పరిధిలో 14 ఎకరాల వ్యవసాయ భూమిను రూ. 6.90 లక్షలకు కొనుగోలు చేశారు. ఈ భూమిను వ్యవసాయానికి అనుగుణంగా అభివృద్ధి చేసినట్టు తెలుస్తోంది. ఆగస్టు 15న పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

75శాతం రాయితీపై...

ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసిన దళిత మహిళలకు అందిస్తుంది. మొదటి ఏడాది మినహా.. తర్వాత నుంచి పదేళ్లలో వాయిదాల పద్ధతిలో ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది. భూ కొనుగోలుకు వెచ్చిన మొత్తంలో 75 శాతం రాయితీ వర్తిస్తుంది. 25 శాతం మాత్రమే ఎస్సీ మహిళా రైతులు ప్రభుత్వానికి కట్టాల్సి ఉంటుంది.

భూ కొనుగోల్లో అడ్డంకులు..

పార్వతీపురం, సాలూరు ప్రాంతాల పరిధిలో మరో 800 ఎకరాల వరకు కొనుగోలు చేసేందుకు వ్యవసాయ భూమిను గుర్తించారు. భూములు విక్రయించేందుకు రైతులు ముందుకు వచ్చారు. బహిరంగ మార్కెట్‌కు, ప్రభుత్వ ధరకు సగానికిపైకి ధరలో వ్యత్యాసం ఉండంతో రైతులెవ్వరూ ప్రభుత్వానికి ఇచ్చేందుకు సుముఖిత చూపడం లేదు. అలాని బహిరంగ మార్కెట్ ప్రకారం ధర చెల్లించేందుకు ప్రభుత్వం నిబంధనలు అడ్డుపడుతున్నాయి. దీంతో ఈ పథకం ముందుకు సాగడం లేదు.

కమిటీ సభ్యులు వీరే..

రియల్ ఎస్టేట్ రంగం విస్తరించిన తర్వాత విజయనగరం డివిజన్‌లో పల్లం కంటే మెట్ట భూముల ధరలు ఆకాశాన్ని అంటాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఈ కమిటీ కొనుగోలు చేయలేకపోతోంది. ఈ కమిటీకి మండల స్థాయిలో అధ్యక్షునిగా ఆర్డీవో, కన్వీనర్‌గా ఎంపీడీవో, సభ్యులుగా తహసీల్దార్, ఏవో, విద్యుత్ శాఖ అధికారి, మండల సర్వేయర్, భూగర్భ జల శాఖ ఏడి వ్యవహరిస్తున్నారు. ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా సంయుక్త కలెక్టర్ చైర్మన్‌గా ఉన్న కమిటీ కొనుగోలు ధరను నిర్ణయిస్తుంది. ఇందులో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సభ్యులు ఉన్నారు.

పథకం విజయవంతానికి కృషి చేస్తా..




ప్రభుత్వం ఎంతో ఉన్న లక్ష్యంతో ప్రవేశపెట్టిన భూ కొనుగోలు పథకాన్ని విజయవంత చేస్తాం. ప్రభుత్వ నిబంధనల మేరకు భూమి కొనుగోలు చేసి నిరుపేద దళిత మహిళలకు పట్టాలు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం ఎకరా భూమి కొనుగోలు చేసేందుకు రూ.15 లక్షల వరకు వెచ్చిస్తోంది. ఈ భూమిని సాగుచేస్తూ కుటుంబం అనందంగా జీవించాలనేది ప్రభుత్వ ఆశయం.

- ఎం.రాజు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, విజయనగరం

● జిల్లాలో పెరుగుతున్న అనధికారిక విద్యుత్ కోతలు ● తరచూ ఎమర్జెన్సీలోడ్ రిలీఫ్
● అమలు కాని 24 గంటల సరఫరా ● అవస్థలు పడుతున్న వినియోగదారులు

కట్‌కటా!



(శృంగవరపుకోట)

నిరంతర విద్యుత్ సరఫరా జరగాలన్న ప్రభుత్వ ఆశయం జిల్లాలో నెరవేరడం లేదు. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉన్నప్పటికీ అధికారులు 24 గంటలు విద్యుత్ సరఫరా చేయలేకపోతు న్నారు. దీంతో వినియోగదారులు అవస్థలు పడు తున్నారు. వర్షాకాలంలోనూ అప్రకటిత కోతల పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

జిల్లా కలెక్టరేట్‌లో కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి పూసపాటి ఆశోక్‌గజపతి రాజు సోమవారం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. జిల్లాలో అనధికారిక, అప్రకటిత కోతలపై ప్రజాప్రతినిధులు ఆయన దృష్టికి తెచ్చారు. విద్యుత్ లైన్లలో మరమ్మతులను గుర్తించే క్రమంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఎస్ఈ గంగాధర్ సమాధానం ఇచ్చారు. సహజంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం వేసవి కాలంలోనే ఉంటుంది. మార్చి నుంచి మే నెల వరకు కొనసాగుతుంది. ఈ సమయంలో విద్యుత్ వాడకం అధికంగా ఉండడంతో కోతలు విధించే పరిస్థితి ఉంటుంది. వేసవి ఉక్కబోత నుంచి తప్పించుకునేందుకు ఫ్యాన్‌లు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు వంటి వాటిని ఎక్కువగా వాడుతారు. ఎండలకు విద్యుత్ లైన్లు తెగిపడు తుంటాయి. ఇవన్నీ విద్యుత్‌సరఫరాలో అంతరాయానికి కారణం అవుతాయి.

కేటగిరీల వారీగా కనెక్షన్లు...

జిల్లాలో ఎనిమిది కేటగిరీల కింద మొత్తం 6,24,922 విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. వీటిలో కేటగిరి-1 కింద 5,44,013 కనెక్షన్లు ఎక్కువగా, కేటగిరి 8 కింద 13 కనెక్షన్లు తక్కువగా ఉన్నాయి. అలాగే బీపీఎల్ కేటగిరిలో ఎస్సీ, ఎస్టీలకు చెందిన విద్యుత్ కనెక్షన్లు 77,856, హెచ్‌టీ లైన్లు 258 వరకు ఉన్నాయి.

అప్రకటిత కోతలు

కొన్నేళ్ల నుంచి జూన్ నెలలో ఏడాదిలో అన్ని నెలలు కంటే అత్యధికంగా విద్యుత్ వాడకం నమోదు అవుతుంది. ఈనెలలో కూడ మే నెలతో సమానంగా ఎండలు మండుతున్నాయి. దీనికితో వ్యవసాయ పనులు మొదలవుతున్నాయి. బోర్లు పని చేసేందుకు విద్యుత్ మోటార్లు తిరుగుతుండడంతో విద్యుత్ వాడకం పెరుగుతుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో కోతలు అనివార్యమవుతుంది. జూలై నెల నుంచి వర్షాలు పడడంతో వాతావరణం చల్లబడుతుంది. విద్యుత్ వాడకం తగ్గుతుంది. పగటిపూట కాస్త ఎండలు కాసినప్పటికీ వేసవిలో చూపించినంతటి ఉక్కబోత ఉండదు. అయినప్పటికీ వేసవి కాలంలో మాదిరిగానే ఇప్పటికీ జిల్లాలో విద్యుత్ కోతలు అమలవుతున్నాయి. సోమవారం రాత్రి 7 నుంచి 9గంటల వరకు శృంగవరపుకోట సబ్ డివిజన్ పరిధిలో ఎమర్జన్సీ లోడ్ రిలీఫ్ పేరిట విద్యుత్ సరఫరాను నిలిపేశారు. ఆతరువాత కూడ మరో గంట పాటు విద్యుత్ రావడం, పోవడం జరిగింది. ఈనెల 5న ఉదయం 8 నుంచి సాయంత్రం 3గంటల వరకు మరమ్మతుల పేరిట అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపేశారు. ఇటీవల సరఫరా ఎక్కువగా ఆపేస్తున్నారు.

ఈపీడీసీఎల్‌పై భారం



విద్యుత్ ఉత్పత్తి చేస్తున్న ఏపీ జెన్‌కో నుంచి ఏపీఈపీడీసీఎల్‌కు విద్యుత్ సరఫరాను అందించే ఏపీ ట్రాన్స్‌కో లైన్లు దశాబ్ద కాలం కింద వేసినవే. ఈ సంస్థ లైన్లలో ఎక్కడ లోపం ఏర్పడినా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసిఎల్) మీద భారం పడుతుంది. ఏపీ ట్రాన్స్‌కో లైన్లు పూర్తిగా కొండ ప్రాంతాల నుంచి ఉన్నాయి. వర్షాకాలంలో చెట్లు కొమ్మలుపడి విద్యుత్ వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. దీనికితోడు ఈ లైన్లకు సమీపంలో వున్న తాటిచెట్లు కమ్మలు గాలికి తెగి వైర్లపై పడుతుండడంతో లైన్లు పాడవుతున్న సందర్భాలు ఉన్నాయి. ఇలా ఏపీఈపీడీసీల్ విద్యుత్ సబ్ స్టేషన్‌లకు సరఫరా లోపం వచ్చినప్పుడు ఈ సంస్థ ప్రజలకు ఎమర్జన్సీ లోడ్ రిలీఫ్‌ను విధిస్తోంది. దీంతో పట్టణాలు, గ్రామాలు అనే తేడా లేకుండా ఎప్పుడు విద్యుత్ సరఫరా ఉంటుందో తెలియని పరిస్థితి. దీంతో గృహ, వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమలకు చెందిన వినియోగదారులకు అవస్థలు తప్పడం లేదు.

కరువు జిల్లాగా ప్రకటించండి

● పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి
● ఏపీ రైతు సంఘ నాయకుల డిమాండ్

కలెక్టరేట్:వర్షాభావం వల్ల పంటలు పండే పరిస్థితి లేదని, ప్రభుత్వం స్పందించి కరువు జిల్లాగా ప్రకటించాలని ఏపీ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు డిమాండ్ చేశారు. సంఘం పిలుపు మేరకు బుధవారం కలెక్టరేట్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుకు నిరసనగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా రాంబాబు మాట్లాడుతూ రైతులు అష్టకష్టాలు పడి పంటలు పండిస్తున్నా పెట్టుబడులు కూడా రావడం లేదని తెలిపారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురించిందని చెప్పారు. వీటిని ఆరికట్టాలంటే ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని కోరారు. పండిన పంటకు గిట్టుబాటు ధరలేక అవస్థలు పడుతున్న రైతుల సమస్యలపై ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులు పూర్తి కాకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. జిల్లాలోని ఉపాధి హామీ కూలీలకు రూ.44కోట్లు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఏడు నెలలు నుంచి బిల్లులు మంజూరు చేయలేదన్నారు. వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధి చట్టం ప్రకారం పని చేసిన 15 రోజుల్లో డబ్బులు చెల్లించవల్సి ఉన్నా అమలు కాలేదన్నారు. అనంతరం జేసీ లఠ్కర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయులకు రెడ్డి శ్రీరాములు, ఎస్ గోపాలం, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న రైతు సంఘ నాయకులు

వైసీపీకి ప్రతిపక్ష హోదా కష్టమే

● టీడీపీ జిల్లా అధ్యక్షుడు చిన్నంనాయుడు

విజయనగరం టౌన్:రానున్న ఎన్నికల్లో వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రావడం కష్టమేనని టీడీపీ జిల్లా అధ్యక్షుడు మహంతి చిన్నంనాయుడు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల కాలంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. పథకాలు, కార్యక్రమాల్లో లోపాలు వుంటే, ప్రతిపక్షనేత జగన్ వాటిని ఎత్తిచూపితే బాగుంటుందని, ప్రజలు కూడా హర్షిస్తారన్నారు. సహనం కోల్పోయి మాట్లాడుతుండడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. వైస్ రాజశేఖర రెడ్డిని అడ్డుపెట్టుకొని లక్ష కోట్లు అవినీతికి పాల్పడిన జగన్ కొద్ది నెలలు జైలు జీవితం కూడా అనుభవించారన్నారు. అటువంటి జగన్మోహన్ రెడ్డి జననేతగా పేరొందిన చంద్రబాబును విమర్శించడం సిగ్గుచేటన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో కూడా వైసీపీ ఓటమి అంచున వున్నట్టు సర్వేలు చెబుతున్నాయన్నారు. ప్రతిపక్షంలో వుండగానే వైసీపీ నేత ఈ విధంగా ప్రవర్తిస్తుంటే అధికారంలోకి వస్తే, జనం రోడ్లపైనే తిరిగేపరిస్థితి వుండదన్నారు. ఇప్పటికైనా జగన్ విమర్శలు మానుకుని హుందాగా వ్యవహరించాలని కార్యదర్శి ఐవీపీ రాజులు చెప్పారు. సమావేశంలో టీడీపీ నాయకులు ఎస్ఎన్ఎం రాజు, విజ్జపు ప్రసాద్, సైలాడ త్రినాథ్, డాక్టరు వీఎస్ ప్రసాద్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



విలేఖరులతో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

సమాచారం

నేడు ప్రిన్సిపాళ్లతో సమావేశం

కలెక్టరేట్:జిల్లాలో గుర్తింపు పొందిన ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ కళాశాల ప్రిన్సిపాళ్లతో గురువారం సాయంత్రం 4 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించనున్నట్టు సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరక్టరు సునీల్‌రాజ్‌కుమార్ తెలిపారు. కలెక్టర్ వివేక్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి సంక్షేమాధికారులు, సహాయ సంక్షేమాధికారులు, ఇంటర్‌బోర్డు అధికారులు, ప్రిన్సిపాళ్లు హాజరుకావాలన్నారు. ఉపకార వేతన దరఖాస్తుల నమోదుపై చర్చించనున్నామని పేర్కొన్నారు.

జడ్పీ భవనంలోకి పంచాయతీ కార్యాలయం మార్పు

కలెక్టరేట్:కలెక్టరేట్ కార్యాలయం భవన సముదాయంలో ఉన్న జిల్లా పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పరిషత్ భవనంలోకి మార్పు చేసినట్టు డీపీవో బి.సత్యనారాయణ తెలిపారు. ఈవిషయాన్ని జిల్లా ప్రజలు, అధికారులు గమనించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

బ్లాక్ డే విజయవంతం చేయండి

దాసన్నపేట:ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం దళిత, క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట బ్లాక్ డే నిర్వహించనున్నట్టు నిర్వాహకులు కర్రా వెంకట్‌నాథ్, పి.జాన్, ఆర్.సాల్మన్‌రాజ్, ఆర్.సంజీవరావు, ఆర్.ఎస్.జాన్, ఆర్.మధుమనోహర్, ఎన్.డానియల్‌లు సంయుక్త ప్రకటనలో తెలిపారు. 2014 ఎన్నికల హామీల్లో దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుతూ బ్లాక్‌డే నిర్వహిస్తున్నామని చెప్పారు. దళిత క్రైస్తవులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలోపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

విద్యుత్ అదాలత్‌కు ఐదు ఫిర్యాదులు

రింగురోడ్డు: దాసన్నపేటలోని విద్యుత్ భవనంలో బుధవారం విద్యుత్ అదాలత్‌ను ఎస్ఇ ఎం.గంగాధర్ నిర్వహించారు. పలు సమస్యలపై ఐదుగురు వినతిపత్రాలు అందించారు. పట్టణంలోని బి2, బి3 సెక్షన్‌లలో విద్యుత్ స్తంబం ఒరిగిందని, సరిచేయాలని, గంట్యాడ మండలంలోని సెక్షన్-1లో ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలని, పూసపాటిరేగ మండలంలో 24గంటల విద్యుత్ సరఫరా అందించాలని, దత్తిరాజేరులో సోలార్ పంప్‌సెట్ కోసం అర్జీ పెట్టినా అధికారులు స్పందించడం లేదని పలువురు ఫిర్యాదులు అందజేశారు. వీటిని పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని ఎస్ఇ గంగాధర్ వారికి తెలిపారు. అదాలత్‌లో ఏడీఈ కె.గోపాలనాయుడు పాల్గొన్నారు.

నేడు విద్యా సంస్థల బంద్

దాసన్నపేట:విద్యాసమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం జిల్లా వ్యాప్తంగా విద్యా సంస్థలు బంద్ చేస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రతినిధి సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. బంద్‌కు విద్యార్థులు, పాఠశాలల యాజమాన్యాలు సహకరించాలని కోరారు.

మరుగుదొడ్ల అక్రమాలపై నేడు విచారణ

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

మరుగుదొడ్ల నిర్మాణంలో అక్రమాలపై జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గురువారం విచారణ చేపట్టనుంది. కొమరాడ మండలంలోని ఉలిపిరి, తొడుము గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాల్లో జరిగిన అక్రమాలపై న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి శ్రీహరి క్షేత్ర పరిశీలన చేసిన సంగతి తెలిసింది. అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించడంతో ఎంపీడీఓ, ఉపాధి హామీ సిబ్బంది, దర్యాప్తు అధికారి, మహిళా సంఘ అధ్యక్ష, కార్యదర్శులకు సేవాధికార సంస్థ నోటీసులిచ్చింది. సంస్థ ముందు హాజరైన వీరికి వెంటనే మరుగుదొడ్లు నిర్మించి పనులను పూర్తి చేయాలని ఆదేశించింది. తొడుము గ్రామంలో ప్రస్తుతం మరుగుదొడ్లు కొన్ని పూర్తి చేసినా ఇంకా మిగిలే ఉన్నాయి. ఉలిపిరి తదితర ఓడీఎఫ్ గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావాల్సివుంది. లబ్ధిదారుల నుంఇ మరుగుదొడ్లు పూర్తయినట్లు సంతకాలు సేకరించి న్యాయ సేవాధికారి సంస్థ ముందుంచే ప్రయత్నం కూడా కొందరు చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన సిబ్బందిని అదే మండలంలో కొనసాగిస్తుండడం పట్ల అధికారుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

కలెక్టరేట్:జామి మండలంలోని అలమండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీని తొలగించి కొందరు రోడ్డును వేసుకున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం డివిజన్ కమిటీ సభ్యుడు డేగల అప్పలరాజు డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీని తిరిగి నిర్మించేలా చూడాలన్నారు.

మద్యం షాపును తొలగించాలని వినతి

కలెక్టరేట్:సీతానగరం మండలం అంటిపేట గ్రామ కాలనీలో రెడ్డివాని వలస వెళ్లే రహదారిలో కొత్తగా ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని ఐద్వా నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు బుధవారం వారు కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. రహదారిపై షాపు ఉండటం వల్ల రామవరం, జగ్గునాయుడుపేట, గుమ్మిడివరం, సీతయ్యపేట, నారశివుని పేట గ్రామాలు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఐద్వా సభ్యురాలు రెడ్డి మణి, శ్రీదేవి తదితరులు అన్నారు.

నీతి ఆయోగ్ నూతన వైస్ చైర్మన్ ఎవరు?

1. 2017 ఆగస్టు 2న సురేశ్‌ప్రభు లోక్‌సభలో వెల్లడించిన వివరాల ప్రకారం ముంబై - అహ్మదాబాద్ హైస్పీడ్ రైల్వే ప్రాజెక్టుకు ఆర్థిక, సాంకేతిక సహకారం అందిస్తున్న దేశం?
ఎ) దక్షిణ కొరియా బి) ఆస్ట్రేలియా
సి) జపాన్ డి) అమెరికా

2. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల్లో 'NOTA' తొలగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది. 'NOTA' ని విస్తరించండి.
ఎ) None of the above
బి) Nothing of the above
సి) Not intersted on above applicants
డి) Nothing opinion on the above

3. 2017 ఆగస్టు 1న కేంద్రం ప్రారంభించిన వెబ్ పోర్టల్ e-Rakam ప్రధాన ఉద్దేశం?
ఎ) మహిళలపై వివక్షకు వ్యతిరేక వేదిక
బి) రక్షణపరమైన అంశాలను ప్రజలకు వెల్లడించడం
సి) వ్యవసాయ ఉత్పత్తులకు ఆన్‌లైన్ మార్కెటింగ్
డి) బాలలపై లైంగిక నేరాలను అరికట్టడం

4. ఇటీవల రాజీనామా చేసిన నీతి ఆయోగ్ వైస్ చైర్మన్?
ఎ) వి.కె.సారస్వత్ బి) అమితాబ్ కాంత్
సి) సింధుశ్రీ కుల్లార్ డి) అరవింద్ పనగడియా


5. నీతి ఆయోగ్‌కి సంబంధించి సరైనది?
ఎ) నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా
బి) ప్రణాళిక సంఘం స్థానంలో ఏర్పడిన సంస్థ
సి) 2015 జనవరి 1న ఏర్పాటు డి) పైవన్నీ

6. నీతి ఆయోగ్ నూతన వైస్ చైర్మన్?
ఎ) వివేక్ డెబ్రాయ్
బి) అరవింద్ సుబ్రమణ్యం
సి) రాజీవ్ మెహ్రా డి) రాజీవ్ కుమార్

7. నవాజ్ షరీఫ్ స్థానంలో పాకిస్థాన్ ఆపద్ధర్మ ప్రధానిగా ఎవరు నియమితులయ్యారు?
ఎ) ఖమర్ జావెద్ భజ్వా
బి) షాహిద్ ఖాకన్ అబ్బాసీ
సి) బిలావర్ భుట్టో డి) షెహబాజ్ షరీఫ్

8. ఇరాన్ అధ్యక్షుడిగా ఇటీవల ఎవరు ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) అహ్మది నెజాద్ బి) రియాల్ షరీఫ్
సి) హసన్ రోహని డి) ర్యుబిన్ రివ్లిన్

9. 2017 ఆగస్టు 1న భారత్‌తో ఖైదీల పరస్పర మార్పిడి ఒప్పందం కుదుర్చుకొన్న దేశం?
ఎ) సోమాలియ బి) దక్షిణాఫ్రికా
సి) కెన్యా డి) సౌదీ అరేబియా


ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

10. 2017 ఆగస్టు 2న ప్రయోగించిన 'వీనస్' అనే పర్యావరణ ఉపగ్రహం ఏ రెండు దేశాల సంయుక్త ప్రాజెక్టు?
ఎ) ఇజ్రాయెల్ - అమెరికా
బి) ఇజ్రాయెల్ - ఇండియా
సి) ఇజ్రాయెల్ - ఫ్రాన్స్
డి) ఇజ్రాయెల్ - రష్యా

11. సబ్సిడీ తొలగింపులో భాగంగా ఎల్‌పిజి సిలిండర్లపై నెలకు ఎంత పెంచాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) రూ.8 బి) రూ.4
సి) రూ.7.50 పై. డి) రూ.12.50 పై.

12. ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులైన భారత అధికారిణి?
ఎ) ఎస్. అపర్ణ బి) విక్రమ్ సేథ్
సి) సయ్యద్ అక్బరుద్దీన్
డి) రాజీవ్ కుమార్ చందర్

జికె అండ్ కరెంట్ అఫైర్స్

13. 'తెలంగాణ ఉన్నత విద్య మండలి' ప్రస్తుత చైర్మన్?
ఎ) దేవులపల్లి ప్రభాకరరావు బి) పాపిరెడ్డి
సి) నందిని సిధారెడ్డి డి) కె.ఆర్.నందన్

14. టపాసుల తయారీలో ఏ లోహాల వినియోగాన్ని నిషేధిస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) లిథియం, మెర్క్యురీ బి) ఆర్సెనిక్, ఆంటిమొని
సి) సీసం డి) పైవన్నీ

15. దేశంలోనే తొలిసారిగా 'హెలికాప్టర్ ట్యాక్సీ' సౌకర్యాన్ని ప్రవేశపెట్టిన నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) డెహ్రాడూన్
సి) బెంగళూరు డి) ముంబై

16. 'స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ)' నూతన మేనేజింగ్ డైరెక్టర్?
ఎ) మహమ్మద్ ముస్తఫా బి) రాజీవ్ మెహ్రా
సి) ఉషా అనంత సుబ్రమణ్యం డి) వేద ప్రకాశ్

17. బాధ్యతలు నిర్వర్తించని, పనితీరు సరిగాలేని 50 ఏళ్ల పైబడిన ఉపాధ్యాయులతో తప్పని సరిగా పదవీవిరమణ చేయించాలని నిర్ణయించిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) బీహార్
సి) ఉత్తరప్రదేశ్ డి) గుజరాత్

18. దేశ చరిత్రలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి తయారీ పరిశ్రమను ఏ నగరంలో ప్రారంభించారు?
ఎ) ఖడక్‌వాస్లా(మహారాష్ట్ర)
బి) చిత్తర్‌గఢ్(రాజస్థాన్)
సి) హైదరాబాద్(తెలంగాణ)
డి) అవడి(తమిళనాడు)

19. ఇటీవల ప్రవేశపెట్టిన 'Humraaz' ఎవరి కోసం ఉద్దేశించింది?
ఎ) ఆర్థిక శాఖ బి) సైన్యం
సి) మహిళలు డి) వ్యవసాయం

20. 13వ ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన వెంకయ్య నాయుడు, ప్రత్యర్థి గోపాలకృష్ణ గాంధీకి వచ్చిన ఓట్లు?



ఎ) 516 - 272
బి) 516 - 244
సి) 771- 516
డి) 516 - 284

21. పీటర్ ఓనిల్ ఇటీవల ఏ దేశానికి ప్రధానిగా ఎన్నికయ్యారు?
ఎ) ఫిజి బి) పపువా న్యూగినియ
సి) ఆస్ట్రేలియా డి) ఐర్లాండ్

22. జాతీయ చేనేత దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) ఆగస్టు 5
సి) ఆగస్టు 7 డి) ఆగస్టు 8

23. ప్రపంచ గిరిజన దినోత్సవం?
ఎ) ఆగస్టు 9 బి) ఆగస్టు 11
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 8

24. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన Rakam వెబ్‌పోర్టల్‌ను విస్తరించండి.
ఎ) రాష్ట్రీయ కిసాన్ అగ్రి మార్కెట్
బి) రాష్ట్రీయ కిసాన్ అగ్రి మూవ్‌మెంట్
సి) రాష్ట్రీయ కిసాన్ అగ్రి మండి
డి) రాష్ట్రీయ కిసాన్ అగ్రిమంచ్

25. ఏ దేశంలో భారత రాయబారిగా ప్రభాత్‌కుమార్ నియమితులయ్యాడు?
ఎ) మంగోలియా బి) కజకిస్థాన్
సి) అజర్‌బైజాన్ డి) ఫిజి

26. 2017 ఆగస్టు 4 కేంద్ర నోటిఫికేషన్ ప్రకారం మరణ ధృవీకరణ పత్రాల జారీకి ఆధార్ తప్పనిసరి. అయితే దీని నుంచి మినహాయించిన రాష్ట్రాలు?
ఎ) అసోం, మంగోలియా, జమ్మూకశ్మీర్
బి) అసోం, మణిపూర్, మేఘాలయ
సి) మణిపూర్, త్రిపుర, సిక్కిం
డి) జమ్మూకశ్మీర్ మాత్రమే

27. 2017 ఆగస్టు 4న లోక్‌సభ ఆమోదం ప్రకారం 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ' ఏ నగరంలో ఏర్పాటైంది?
ఎ) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
బి) జామ్‌నగర్(గుజరాత్)
సి) డెహ్రాడూన్(ఉత్తరాఖండ్) డి) అలపుజ(కేరళ)

28. ఇటీవల కేంద్ర ఆమోదం పొందిన 'అభయ' మొబైల్ యాప్‌ను మహిళల రక్షణ కోసం ఏ రాష్ట్రం రూపొందించింది?
ఎ) తెలంగాణ బి) కర్ణాటక
సి) హర్యానా డి) ఆంధ్రప్రదేశ్

29. ఢిల్లీ రేడియో కేంద్రం తొలి మహిళ డైరెక్టర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
ఎ) స్తుతి నారాయణ్ బి) శైలజా సుమన్
సి) అనుపమ కార్తిక్ డి) పద్మజారావు

30. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ పరపతి విధాన సమీక్షలో ప్రకటించిన వడ్డీ రేట్ల శాతం?
ఎ) రెపోరేటు - 6 బి) రివర్స్ రెపోరేటు - 5.75
సి) నగదు నిల్వల నిష్పత్తి - 4
డి) పైవన్నీ సరైనవే

31. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లు?
ఎ) 123 బి) 122 సి) 124 డి) 121

అవార్డులు

32. మండలి వెంకటకృష్ణారావు సంస్కృతి పురస్కారం-2017 గ్రహీత?
ఎ) మంతెన శ్రీధర్ బి) జాలూరి గౌరిశంకర్
సి) సుద్దాల అశోక్‌తేజ డి) గోరటి వెంకన్న

33. 2017కు గాను 'నేషనల్ జియోగ్రఫిక్ ట్రావెల్ ఫొటోగ్రాఫర్ ఆఫ్ ద ఇయర్' అవార్డును ఎవరు పొందారు?
ఎ) నియాలియో తైముసెంకో బి) ఆంథోని ల్యూ
సి) స్టెఫాని ఎడ్గర్ డి) సెర్జియో టాపిరో వెలాస్కో

34. 2017కు గాను 'జాలాది జాతీయ ప్రతిభ పురస్కారం' గ్రహీతలు?
ఎ) గోరటి వెంకన్న, సుద్దాల అశోక్‌తేజ
బి) గోరటి వెంకన్న, అనంత శ్రీరాం
సి) సుద్దాల అశోక్‌తేజ, సిరివెన్నెల సీతారామశాస్త్రి
డి) రామజోగయ్యశాస్త్రి, అనంత శ్రీరాం

35. 'రామన్ మెగసెసె అవార్డు-2017' గ్రహీతలు?



ఎ) అబ్దాన్ నబాన్ - ఇండొనేషియా
బి) గెత్సీ షణ్ముగం - శ్రీలంక
సి) టోపిబాయ్ - సింగపూర్
డి) పైవారందరూ

36. 'రామన్ మెగసెసె అవార్డు-2017' గ్రహీతలకు సంబంధించి సరికానిది?
ఎ) మోషియాకి ఇషిజవా - జపాన్
బి) లిలియ డిలిమ - ఫిలిప్పీన్స్
సి) సతోషి ఓమురా - జపాన్
డి) ఫిలిప్పీన్స్ ఎడ్యుకేషనల్ థియేటర్ ట్రస్ట్

సమాధానాలు

1) సి	6) డి	11) బి	16) ఎ	23) ఎ	30) డి
2) ఎ	7) బి	12) ఎ	17) బి	24) సి	31) ఎ
3) సి	8) సి	13) బి	18) సి	25) బి	32) ఎ
4) డి	9) ఎ	14) డి	19) బి	26) ఎ	33) డి
5) డి	10) సి	15) సి	20) బి	27) ఎ	34) ఎ
			21) బి	28) డి	35) డి
			22) సి	29) బి	36) సి

క్రీడలు

1. థామస్ బాబ్ నేతృత్వంలోని ఇంటర్నేషనల్ ఒలింపిక్ కమిటీ ప్రకటించిన ఒలింపిక్ వేదికల్లో సరికానిది?
ఎ) 2020 - టోక్యో(జపాన్)
బి) 2024 - పారిస్(ఫ్రాన్స్)
సి) 2028 - లాస్ ఏంజిల్స్(అమెరికా)
డి) 2032 - మాడ్రిడ్(స్పెయిన్)

2. 2017కి గాను 'ఈస్ట్ బెంగాల్ క్రికెట్ క్లబ్' ఎవరిని 'భారత్ గౌరవ్' పురస్కారానికి ఎంపిక చేసింది?
ఎ) మిల్కాసింగ్(అథ్లెట్)
బి) భైచుంగ్ భూటియ(ఫుట్‌బాల్)
సి) ధన్‌రాజ్‌పిళ్లై(హాకీ)
డి) లతా మంగేష్కర్(గాయని)

3. పారిస్ సెయింట్ జర్మన్(పిఎస్‌జి) ఫుట్‌బాల్ క్లబ్ ఏ ఆటగాడిని అత్యధిక ధరకు(222 మిలియన్ యూరోలు) కొనుగోలు చేసింది?
ఎ) నెయిమార్(బ్రెజిల్)
బి) లియోనల్ మెస్సి(అర్జెంటినా)
సి) క్రిస్టియానో రొనాల్డో(పోర్చుగల్)
డి) డిగో మారడోనా(అర్జెంటినా)

4. భారత బాక్సర్ విజేందర్ ఎవరిని ఓడించి WBO ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ గెలుపొందాడు?
ఎ) జుల్ఫికర్(చైనా)
బి) రాకి మార్సియానో(అమెరికా)
సి) జార్జ్ ఫోర్‌మన్(అమెరికా)
డి) జార్జి చువాలో(కెనడా)

5. 'ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్-2017'కి ఆతిథ్యమిచ్చిన నగరం?
ఎ) లండన్(బ్రిటన్) బి) సోచి(రష్యా)
సి) హెల్సింకి(ఫిన్లాండ్) డి) బీజింగ్(చైనా)

6. ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్-2017లో 100 మీటర్ల పురుషుల పరుగు పందెం విజేత?



ఎ) జస్టిన్ గ్లాటిన్(అమెరికా)
బి) క్రిస్టియన్ కెల్మన్(అమెరికా)
సి) ఉసేన్ బోల్ట్(జమైకా)
డి) మైకెల్ ఫెరా(జమైకా)

7. ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్-2017లో 100 మీటర్ల మహిళల పరుగు పందెం విజేత?
ఎ) ఎలైనీ థామ్సన్(జమైకా)
బి) టోరి బోయి(అమెరికా)
సి) మరిజోసిటాలు(ఐవరికోస్ట్)
డి) డఫ్నీ షిప్పర్స్(నెదర్లాండ్)

8. డోపింగ్‌లో పట్టుబడిన టెన్నిస్ ప్లేయర్ సారా ఇరాని ఏ దేశస్థురాలు?
ఎ) ఫ్రాన్స్ బి) అమెరికా సి) స్పెయిన్ డి) ఇటలీ

సమాధానాలు

1) డి	3) ఎ	5) ఎ	7) బి
2) సి	4) ఎ	6) ఎ	8) డి

JOBS ఉద్యోగాలు

సిపిసిఎల్

ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలోని చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (సిపిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 33

విభాగాలు - ఖాళీలు: ఇంజనీర్(కెమికల్ 15, మెకానికల్ 6, ఎలక్ట్రికల్ 3, సివిల్ 1, మెటలర్జీ 2), ఐటీ & ఎస్ ఆఫీసర్ 1, హ్యూమన్ రిసోర్స్ ఆఫీసర్ 3, సేఫ్టీ ఆఫీసర్ 1, మార్కెటింగ్ ఆఫీసర్ 1

అర్హత: సంబంధిత విభాగంలో కనీసం 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి. పోస్టును అనుసరించి ఉండాల్సిన అదనపు అర్హతల సమాచారాన్ని వెబ్‌సైట్‌లోని ప్రకటనలో చూడవచ్చు.

వయసు: జూలై 31 నాటికి 30 ఏళ్లు మించరాదు

ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 11 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 1


దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8

వెబ్‌సైట్: www.cpcl.co.in

What is the average number..

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given questions.
Bar graph shows the percentage of number of Manager, Clerk and PO in five different Banks P, Q, R, S and T and table shows the total number employees in five different Banks.



Banks	Total no.of employees
P	1250
Q	2050
R	1800
S	1150
T	1620

1. What is the total number of Clerks in Bank P, Q and R together?
(1) 1785 (2) 1821 (3) 1479 (4) 1692
(5) None of these
2. The number of PO in Bank P is **approximately** what percentage of the number of PO in Bank T?
(1) 121% (2) 116% (3) 75% (4) 101%
(5) None of these
3. What is the ratio between the number of Manager and Clerk in Bank Q?
(1) 3 : 5 (2) 7 : 5 (3) 8 : 7 (4) 5 : 7
(5) None of these
4. What is the average number of employees from all the Banks together?
(1) 1654 (2) 1600 (3) 1580 (4) 1574
(5) None of these
5. What is the difference between the number of Manager and PO in Bank S?
(1) 138 (2) 126 (3) 136 (4) 135 (5) None of these

Direction (6-10): Study the following information carefully and answer the given questions.
A box contains 5 black, 1 white, some blue and some red balls. The probability of picking out 1 blue ball is $\frac{1}{5}$ and probability of picking out 1 red ball is $\frac{1}{2}$.

6. What is the probability of picking out 1 black ball from the box?
(1) $\frac{1}{2}$ (2) $\frac{1}{3}$ (3) $\frac{1}{4}$ (4) $\frac{1}{5}$ (5) None of these
7. When two balls are picked out, then what is the probability that one is blue and other is black?
(1) $\frac{1}{19}$ (2) $\frac{2}{19}$ (3) $\frac{3}{19}$ (4) $\frac{4}{19}$ (5) None of these
8. B is twice as efficient as A and A can do a piece of work in 15 days. A started the work and after a few days B joined him. They completed the work in 11 days, from the starting. For how many days did they work together?
(1) $\frac{7}{3}$ days (2) 3 days (3) 2 days
(4) $\frac{11}{3}$ days (5) 1 days
9. A rectangular park 60m long and 40m wide has two concrete crossroads running in the middle of the parkand rest of the park has been used as a lawn. If the area of the lawn is 2109 m^2, then what is the width of the road?
(1) 3 m (2) 5 m (3) 3.5 m (4) 4.5 m
(5) None of these
10. The ratio between the number of passengers travelling by Ist class and IInd class between the two railway stations is 1 : 50, whereas the ratio of Ist class and IInd class fares between the same stations is 3 : 1. If on a particular day, ₹1325 were collected from the passengers travelling between these stations, then what was the amount collected from the IInd class passengers ?
(1) ₹ 750 (2) ₹1000 (3) ₹ 850 (4) ₹ 1250
(5) None of these

Direction (11-15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's Special

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$ (3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a - 8\sqrt{a} + 15 = 0$ II. $2b^2 + 7b - 225 = 0$
12. I. $3a^2 + 5a - 28 = 0$ II. $2b^2 + 23b + 63 = 0$
13. I. $2a + 9b = 15$ II. $a + 3b = 9$
14. I. $a^2 + 10a - 11 = 0$ II. $2b^2 - 7b + 6 = 0$
15. I. $60a^2 - 326a - 22 = 0$
II. $36b^2 - 196b - 11 = 0$

Hints & Solutions

(1-5):

1. (2) Required total
$= 1250 \times \frac{36}{100} + 2050 \times \frac{30}{100} + 1800 \times \frac{42}{100} = 450 + 615 + 756 = 1821$
2. (2) No. of PO in Bank P
$= 1250 \times \frac{30}{100} = 375$
No. of PO in Bank T
$= 1620 \times \frac{20}{100} = 324$
$\therefore$ Required %
$= \left(\frac{375}{324} \times 100\right)\% = 115.74\% = 116\%$
3. (5) Required ratio = 50 : 30 = 5 : 3
4. (4) Required average
$= \frac{1250 + 2050 + 1800 + 1150 + 1620}{5}$
$= \frac{7870}{5} = 1574$
5. (1) Required difference
$= 1150 \times \left(\frac{38 - 26}{100}\right)$
$= 1150 \times \frac{12}{100} = 138$

(6-10):

6. (3) Let us assume there are m blue balls and n red balls.
Probability of picking out 1 blue ball is
$\Rightarrow \frac{m}{(6+m+n)} = \frac{1}{5} \Rightarrow 5m = 6 + m + n$
$\Rightarrow 4m = 6 + n$
Similarly probability of picking out 1 red ball is
$\left(\frac{n}{(6-m-n)}\right) = \frac{1}{2}$
$2n = 6 + m + n$
$\Rightarrow 4m = 6 + (6 + m)$
$\Rightarrow 4m = 12 - m$
$\Rightarrow 3m = 12$
and $n = 6 + m \Rightarrow n = 10$
$\frac{5_{c_1}}{20_{c_1}} = \frac{5}{20} = \frac{1}{4}$
7. (2) Let us assume there are m blue balls and n red balls.
Probability of picking out 1 blue ball is
$\frac{m}{(6+m+n)} = \frac{1}{5} = 6 + m + n$
$\Rightarrow 4m = 6 + n$
Similarly probability of picking out 1 red ball is
$\left(\frac{n}{6-m-n}\right) = \frac{1}{2}$
$= 2n = 6 + m + n$
$\Rightarrow 4m = 6 + (6 + m)$
$\Rightarrow 4m = 12 - m$
$\Rightarrow 3m = 12 \quad \Rightarrow m = 4$
and $n = 6 + m \Rightarrow n = 10$
$\frac{^4C_1 \times {^5C_1}}{20C_2} = \frac{4 \times 5}{190} = \frac{2}{19}$
8. (3) Efficiency A : B = 1 : 2 = $x : 2x$
Let total unit = $15x$
Since work completed in 11 days which means
A continued for 11 days and B joined him in Middle
$\therefore 11x + B(2x) = 15x$ (where B is the no. of days for which B worked)
B = 2 days
9. (1) Area of Park = 60 × 40 = 2400 m^2
Let Bredth of the roads running inside the park is x.
ATQ,
$(60 + 40)x - x^2 = 2400 - 2109$
$\Rightarrow x = 3\ m$
10. (4) Let the number of passengers travelling by Ist Class and IInd Class be x and $50x$ respectively.
Then amount collected from Ist Class and IInd Class will be ₹ $3x$ and ₹ $50x$ respectively.
Given, $3x + 50x = 1325$
$\Rightarrow 53x = 1325 \Rightarrow x = 25$
$\therefore$ Amount collected from IInd Class
$= 50 \times 25 =$ ₹ 1250

(11-15):

11. (2) I. $a - 8\sqrt{a} + 15 = 0$
$\Rightarrow a - 5\sqrt{a} - 3\sqrt{a} + 15 = 0$
$\Rightarrow \sqrt{a}(\sqrt{a} - 5) - 3(\sqrt{a} - 5) = 0$
$\Rightarrow (\sqrt{a} - 3)(\sqrt{a} - 5) = 0 \Rightarrow a = 9, 25$
II. $2b^2 + 7b + 225 = 0$
$\Rightarrow 2b^2 - 18b + 25b - 225 = 0$
$\Rightarrow 2b(b - 9) + 25(b - 9) = 0$
$\Rightarrow (2b + 25)(b - 9) = 0 \Rightarrow b = -\frac{25}{2}, 9$
Clearly, $a \geq b$
12. (1) I. $3a^2 + 5a - 28 = 0$
$\Rightarrow 3a^2 + 12a - 7a - 28 = 0$
$\Rightarrow 3a(a + 4) - 7(a + 4) = 0$
$\Rightarrow (3a - 7)(a + 4) = 0 \Rightarrow a = \frac{7}{3}, -4$
II. $2b^2 + 23b + 63 = 0$
$\Rightarrow 2b^2 + 14b + 9b + 63 = 0$
$\Rightarrow 2b(b + 7) + 9(b + 7) = 0$
$\Rightarrow (2b + 9)(b + 7) = 0 \Rightarrow b = -\frac{9}{2}, -7$
Cleary, $a > b$
13. (1) I. $2a + 9b = 15$ ...... (i)
$a + 3b = 9$ ...... (ii)
Equation (i) – Equation (ii) × 2, we get
$2a + 9b - 2a - 6b = 15 - 18$
$\Rightarrow 3b = -3 \Rightarrow b = -1$
Put the value of b in euqation (ii),
$a + 3 \times (-1) = 9$
$\Rightarrow a = 9 + 3 = 12$
Clearly, $a > b$
14. (3) I. $a^2 + 10a - 11 = 0$
$\Rightarrow a + 11a - a - 11 = 0$
$\Rightarrow a(a + 11) - 1(a + 11) = 0$
$\Rightarrow (a - 1)(a + 11) = 0$
$\Rightarrow a = 1, -11$
II. $2b^2 - 7b + 6 = 0$
$\Rightarrow 2b^2 - 4b - 3b + 6 = 0$
$\Rightarrow 2b(b - 2) - 3(b - 2) = 0$
$\Rightarrow (2b - 3)(b - 2) = 0 \Rightarrow b = \frac{3}{2}, 2$
Clearly, $a < b$
15. (5) I. $60a^2 - 326a - 22 = 0$
$\Rightarrow 30a^2 - 163a - 11 = 0$
$\Rightarrow 30a^2 + 2a - 165a - 11 = 0$
$\Rightarrow 2a(15a + 1) - 11(15a + 1) = 0$
$\Rightarrow (2a - 11)(15a + 1) - 0$
$\Rightarrow a = \frac{11}{2}, -\frac{1}{15}$
II. $36b^2 - 196b - 11 = 0$
$\Rightarrow 36b^2 + 2b - 198b - 11 = 0$
$\Rightarrow 2b(18b + 1) - 11(18b + 1) = 0$
$\Rightarrow (2b - 11)(15b + 1) = 0$
$\Rightarrow b = \frac{11}{2}, -\frac{1}{18}$

JOBS ఉద్యోగాలు

ఇండియన్ ఆయిల్

ఇండియన్ ఆయిల్- **మార్కెటింగ్ ప్రొఫెషనల్స్ (ఆఫీసర్స్)**పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
అర్హత: 60 శాతం మార్కులతో (రెండేళ్ల పీజీ డిప్లొమా/ పీజీ)(మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌తో బిజినెస్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: యుజిసి నెట్(2017 నవంబరు) స్కోరు, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
యుజిసి నెట్‌లో రాయాల్సిన సబ్జెక్ట్: మేనేజ్‌మెంట్ (కోడ్ 17)
2017 జనవరి& అంతకు ముందు జరిగిన యుజిసి నెట్ ఎగ్జామ్ స్కోర్స్‌ను పరిగణనలోకి తీసుకోరు. అభ్యర్థులు ముందుగా యుజిసి నెట్(2017 నవంబరు) ఎగ్జామ్‌కు దరఖాస్తు చేసుకొని రోల్ నెం/ రిజిస్ట్రేషన్ నెం వచ్చిన తరవాతనే ఇండియన్ ఆయిల్ సంస్థకు అప్లయ్ చేసుకోవాలి.
యుజిసి నెట్ సమాచారం కోసం http://cbsenet.nic.in వెబ్‌సైట్‌ను చూడవచ్చు
వెబ్‌సైట్: www.iocl.com

ఎన్‌సిఇఆర్‌టి

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ & ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి)- **ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 240
పోస్టుల వారీ ఖాళీలు: ప్రొఫెసర్ 36, అసిస్టెంట్ ప్రొఫెసర్ 133, అసోసియేట్ ప్రొఫెసర్ 71
అర్హత: (ఎంఇడి/ ఎమ్మే) (ఎడ్యుకేషన్/ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్/ సెక్యూరిటీ/ డిఫెన్స్ సైన్స్/ ఫుడ్ టెక్నాలజీ/ అగ్రికల్చర్)/ పీజీ(సైన్స్/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ బోటనీ/ జువాలజీ)/ ఎమ్మే- ఎడ్యుకేషన్/ ఎంటెక్/ మాస్టర్ (ఫైన్ ఆర్ట్స్/ జర్నలిజం/ మాస్ కమ్యూనికేషన్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
ఎంపిక: షార్ట్ లిస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 18
చిరునామా: Section Officer, Recruitment - 1 Section, Room No.12, 5th floor, Zakir Hussain Block, NCERT, Sri Aurobindo Marg, New Delhi - 110016
వెబ్‌సైట్: www.ncert.nic.in

బిఇఎల్

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బిఇఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సీనియర్ అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
ఖాళీలు: 16
అర్హత: ఆర్మీ/ ఎయిర్ ఫోర్స్/ నేవీలో కనీసం పదిహేనేళ్లు పనిచేసిన జెసిఒ ర్యాంక్ ఎక్స్ సర్వీస్‌మన్ దరఖాస్తు చేసుకోవచ్చు.
వయసు: సెప్టెంబరు 1 నాటికి 52 ఏళ్లు మించరాదు
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన నమూనాలో నింపిన దరఖాస్తు ఫారాన్ని సబ్మిట్ చేసుకోవాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.bel-india.com

అడ్మిషన్స్

మ్యాట్ - సెప్టెంబరు 2017

దేశవ్యాప్తంగా ఉన్న 160 బిజినెస్ స్కూళ్లలో ఎంబిఏ, పీజీడీఎం & ఎలైడ్ ప్రోగ్రాముల ప్రవేశానికి ఉద్దేశించిన **మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (మ్యాట్ -సెప్టెంబరు 2017)**కు ప్రకటన విడుదలయింది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఆఖరు ఏడాది పరీక్షలు రాస్తున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
మ్యాట్‌ను పేపర్ బేస్డ్/ కంప్యూటర్ బేస్డ్ విధానాల్లో నిర్వహిస్తారు. **పేపర్ బేస్డ్ టెస్ట్:** సెప్టెంబరు 3న
కంప్యూటర్ బేస్డ్ టెస్ట్: సెప్టెంబరు 9 నుంచి
దరఖాస్తు ఫీజు: రూ.1400
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: http://apps.aima.in/matsept17

నగరంలో మోస్తరు వర్షం

విజయనగరం టౌన్: పట్టణంలో బుధవారం మోస్తరు వర్షం కురి సింది. ఉదయమంతా వేసవిని తలపించే ఎండతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం నాలుగు గంటల తరువాత వాతావరణంలో మార్పు కన్పించింది. గాలులతో కూడిన వర్షం పడింది. దీంతో ప్రజలకు వేడి, ఉక్కబోత నుంచి ఉపశమనం పొందారు. గంటపాటు కురిసిన వర్షానికి తోపుడు బళ్లు, ఫుట్‌పాత్ వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. కాలువలు పూడుకుపోవడంతో మురుగు నీరు రోడ్డెక్కింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అవస్థలకు గురయ్యారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు అప్పలనాయుడు

ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టండి

విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వ పనితీరు సంతృప్తికరంగా ఉందని ప్రజలు చెబుతుంటే ప్రతిపక్ష నేత జగన్ సీఎం చంద్రబాబు, ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారని, వాటిని తిప్పికొట్టాలని టీడీపీ శిక్షణ కార్యక్రమాల ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి కలిశెట్టి అప్పలనాయుడు చెప్పారు. దుప్పాడలో విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలోని పలు నియోజకవర్గాల టీడీపీ శ్రేణులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలిశెట్టి మాట్లాడుతూ, వైసీపీ నేత జగన్‌తో పాటు, ఆపార్టీ నేతలు టీడీపీపై విమర్శలు ఎక్కుపెడుతున్నారన్నారు. వీటిని ఎవరి స్థాయిలో వారు తిప్పికొట్టాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించే బాధ్యత కార్యకర్తలపైనే ఉందని చెప్పారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

విజయనగరం టౌన్: సినీ నటుడు మహేష్‌బాబు జన్మదిన వేడుకలు సిటీవైడ్ మహేష్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పూల్‌బాగ్ కాలనీలోని చెవిటి, మూగ పాఠశాలలో కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు డి.హుస్సేన్, పి.కాశి, ఎం.ఈశ్వరరావు, డి.రాంబాబు, టి.శ్రీను, రమణరాజు, గోపి, పీవీజీ శంకరరావు, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై దాడి

విజయనగరం క్రైం: విజయనగరం సర్కిల్ పరిధిలోని కోరుకొండ గ్రామంలో బెల్టుషాపుపై ఎస్‌ఐ ఎన్.రాజేశ్వరి, సిబ్బంది దాడి చేసి 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. బెల్టుషాపు నిర్వాహకురాలు చింతలపూడి అక్కమ్మను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు. అలాగే మండల పరిధిలోని చెల్లూరు గ్రామంలో బెల్టుషాపుపై ఇఎస్‌టిఎఫ్ ఇన్‌చార్జి సీఐ రాజగోపాలరావు, ఎస్‌ఐ శివ కుమార్, సిబ్బందితో దాడిచేసి 15 మద్యం సీసాలు పట్టుకున్నారు. నిర్వాహకుడు మజ్జి ఆదినారాయణను అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం ఎక్సైజ్ సర్కిల్-2 పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బెల్టు షాపుల సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సీఐ రాజగోపాలరావు చెప్పారు.

పేకాట రాయుళ్లపై అరెస్టు

విజయనగరం క్రైం: మండలంలోని రాకోడు గ్రామ శివారు ప్రాంతంలోని పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3,500 నగదు స్వాధీనం చేసుకున్నట్టు రూరల్ ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. బుధవారం సాయంత్రం రాకోడు గ్రామం శివారు ప్రాంతంలోని కొంతమంది వ్యక్తులు పేకాడుతున్నట్టు పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్‌ఐ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడిచేశారు. ఈ దాడిలో 8మందిని అదుపులోకి తీసుకున్నారు. పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసినట్టు ఎస్‌ఐ చెప్పారు.

ఆస్తి కోసం అన్నదమ్ముల మధ్య ఘర్షణ

విజయనగరం క్రైం: విజయనగరం మండల పరిధిలోని గుంకలాం గ్రామంలో ఆస్తి కోసం బుధవారం అన్నదమ్ముల మధ్య ఘర్షణ పడ్డారని రూరల్ ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు. వివరాల్లోకి వెళితే, గుంకలాం గ్రామానికి చెందిన ఆవాల అచ్యుతరావు, తమ్ముడు ఆవాల అప్పలస్వామి నాయుడులు ఆస్తి విషయమై గత కొంతకాలంగా ఘర్షణ పడుతున్నారని తెలిపారు. బుధవారం ఆస్తి తగదాపై మళ్లీ గొడవ చోటుచేసుకోవడంతో తమ్ముడు అప్పలస్వామి నాయుడు, అన్నయ్య అచ్యుతరావుపై రాయితో కొట్టడంతో గాయాలయినట్టు తెలిపారు. అన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ రామకృష్ణ తెలిపారు.

చుక్కల్లో ధరలు

- కన్నీరు తెప్పిస్తున్న ఉల్లి
- టమాటా కిలో రూ.60పైనే
- శ్రావణ మాసం, సప్లయి తక్కువగా ఉండడమే కారణం


కూరగాయలు విక్రయిస్తున్న దృశ్యం

విజయనగరం టౌన్: కాయగూరల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి. రూ.200కు సంచి నిండడం లేదు. శ్రావణమాసం పెళ్లిళ్ల సీజన్ కావడం, వరుస వర్షాలతో డిమాండ్‌కు తగ్గ సప్లయి లేకపోవడంతో కూరగాయాలకు రెక్కలొచ్చాయి. దీంతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. ఉల్లి ధర సామాన్యుడికి కంట నీరు తెప్పిస్తోంది. పీడబ్ల్యూడీ మార్కెట్‌తో పోల్చితే రైతు బజార్లో ధరలు కొంత నిలకడగానే ఉంది. మార్కెట్‌లో టమాటా కిలో రూ.60కు పైనే ధర పలుకుతోంది. వంకాయలు, బీరకాయలు, బెండకాయలు రూ.40లు, ఉల్లిపాయలు రూ.30లు ఉంది. పచ్చిమిర్చి, కాకరకాయల ధరలు స్థిరంగా ఉన్నాయి. క్యారెట్, బీట్‌రూట్ ధరలు రైతు బజార్లో రూ.25కు పైమాటే. బహిరంగ మార్కెట్లో వీటిధరలు స్థిరంగా లేవు. ప్రతి రోజూ హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. మార్కెట్‌కు వచ్చే సరుకుల సప్లయి తక్కువగా ఉండడం, డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ఈ ధరలు రోజు,రోజుకి పెరుగుతున్నాయి. అధికారులు స్పందించి బహిరంగ మార్కెట్లో కూరగాయల ధరలు నియంత్రించేలా చర్యలు చేపట్టాల్సివుంది.

భవన క్రమబద్ధీకరణకు గడువు పెంపు

విజయనగరం టౌన్: భవనాల క్రమబద్ధీకరణ (బీపీఎస్) గడువు ఈనెలాఖరు వరకూ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏడాదిగా ప్రభుత్వం బీపీఎస్ గడువును పెంచుతూ వస్తున్న విజయనగరం పట్టణంలో మాత్రం దరఖాస్తుల సంఖ్య పెరగడం లేదు. పట్టణంలో అక్రమంగా నిర్మించినవి ఎక్కువగానే ఉన్నాయి. అయితే టౌన్ ప్లానింగు అధికారులు రోడ్ల విస్తరణపైనే దృష్టిసారించి దీనిపై దృష్టిపెట్టడం లేదు. ఈనేపథ్యంలో బీపీఎస్ కోసం 329మంది మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. వీటి ద్వారా రూ.1.25కోట్లు ఆదాయం మున్సిపాలిటీకి వచ్చింది. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఒక్క దరఖాస్తును తిరస్కరించి, మిగతా వాటికి సంబంధించిన ప్రక్రియను టౌన్ ప్లానింగు అధికారులు పూర్తి చేశారు. ఈనెలాఖరు వరకూ గడువు పెంచిన నేపథ్యంలో మున్సిపల్ అధికారులు బీపీఎస్‌పై ప్రచారం చేపడితే దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

నేడు బ్లడ్ బ్యాంక్ ప్రారంభం

దాసన్నపేట: పట్టణంలోని కోట జంక్షన్ సమీపంలో గుమ్చీసెంటర్ వద్ద ఎన్‌వీఎన్ బ్లడ్‌బ్యాంక్ గురువారం ఉదయం 9.55 గంటలకు ప్రారంభించనున్నట్లు నీడ్స్ సొసైటీ అధ్యక్షుడు జి.శ్రీధర్ తెలిపారు. ముఖ్యఅతిథులుగా కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ జి.పాలరాజుతో పాటు విశాఖ రీజియన్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరక్టర్ ఎల్.ఎ. గోవిందం, అడిషినల్ డీఎంహెచ్‌వో జె.రవి కుమార్ తదితరులు హాజరవుతారన్నారు.

వినాయక ఉత్సవాలకు పట్టణం ముస్తాబు

- పందిళ్లు ఏర్పాట్లలో నిర్వాహకులు

విజయనగరం టౌన్: వినాయక ఉత్సవాలకు విజయనగరం పట్టణం ముస్తాబవుతోంది. మరో 14రోజులే ఉండడంతో పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు చేసే పందిరి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వినాయక విగ్రహాలను ఎంపిక చేసుకోవడంతో పాటు, వినాయక ఉత్సవాలు అయ్యే వ్యయం, మరోవైపు నవరాత్రుల్లో స్వామి వారికి పూజలు, దీంతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటులు నిర్వాహకులు బిజీబిజీగా మారారు. మరోవైపు వినాయక విగ్రహాలు తయారు చేసేవారు కూడా తమ పనిలో నిమగ్నమైవున్నారు. ఇప్పటికే ఉత్సవ నిర్వాహకులు ఇచ్చే ఆర్డర్ ప్రకారం సంబంధిత నమూనాతో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో వాటికి రంగులు అద్దే కార్యక్రమంలో ఉన్నారు. కాలుష్య నియంత్రణ మండలి, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌ను ఉపయోగించరాదని చెబుతున్నా నేపథ్యంలో కొందరు నిర్వాహకులు తక్కువ బరువు, తక్కువ ధర, తక్కువ సమయంలో తయారయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, మట్టితో విగ్రహాల తయారీకి నిర్వాహకులు కూడా ముందుకు వస్తున్నారు. ఇక లైటింగ్, మైక్‌సెట్ ఏర్పాటు కోసం ఒకవైపు పోలీసు పర్మిషన్, మరోవైపు తాత్కాలిక విద్యుత్ సరఫరా కోసం నిర్వాహకులు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. మైక్ పర్మిషన్ కోసం ఏ స్టేషన్ పరిధిలో వారు సంబంధిత సీఐకి దరఖాస్తు చేసుకోవాలని, డీఎస్పీ ఆదేశాల మేరకు సీఐ సంబంధిత మైక్‌సెట్‌కు పర్మిషన్ ఇస్తారు.. ఉత్సవాలకు ఇంట్లో వున్న విద్యుత్‌ను ఉపయోగించకుండా విద్యుత్‌శాఖ తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఇస్తుంది. ఇందుకోసం 500 కిలోవాట్స్, 1 కిలోవాట్, 2 కిలోవాట్ ఈ లెక్కన విద్యుత్ శాఖ అధికారుల పై డీడీ తీయాల్సి వుంటుంది.

మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం

విజయనగరం పట్టణంలోని స్పార్క్స్ స్వచ్ఛంద సంస్థ, పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయనగరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో మట్టి విగ్రహాల పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ మేరకు ఈ నెల తొలి వారంలోనే పర్యావరణ పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడు పీవీ నర్సింహారాజు నివాసంలో ఈ మేరకు సమావేశం నిర్వహించారు. ఈ నెల 20నుంచి విజయనగరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో కూడా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు.

ప్రశాంత్‌నగర్‌లో సమస్యలు పరిష్కరిస్తాం

- మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లో సమస్యలు పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. బుధవారం చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి అధికారులు ప్రశాంత్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఇక్కడి సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. ఆరు నెలల క్రితం ప్రారంభించిన కాలువ పనులు సగంలోనే కాంట్రాక్టర్ నిలిపివేశాడని, కొత్త కాంట్రాక్టర్ ఆ పనులు విడిచి మిగిలిన పనులు చేపడుతున్నారన్నారు. పాత కాంట్రాక్టరు అసంపూర్తిగా వదిలేసిన పనుల పూర్తికి ఎవరూ ముందుకురావడం లేదని, దీనివల్ల మురుగునీరు రోడ్డెక్కుతోందని చెప్పారు. ఇటీవల మున్సిపల్ గ్రీవెన్స్‌సెల్‌లో కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. దీనికి చైర్మన్ స్పందించి కాలువ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని కాంట్రాక్టరు ఆదేశించారు. రోడ్డుపైకి మురుగునీరు రాకుండా అడ్డుకట్ట వేయాలని చైర్మన్ రామకృష్ణ సూచించారు. నెలరోజుల్లో సమస్య పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


మురుగు కాలువను పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 1, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో పాల్గొంటారు.



మిథునరాశి:(మే21-జూన్21): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యాసంస్థలతో పనులు పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. దూరప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బృందకార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం సాధిస్తారు. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం.. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): చిన్నారులు విషయంలో పెద్దలుగా మీ బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆనందం కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సన్నిహితుల అంతరంగం తెలుసుకుని నడుచుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో ప్రోత్సాహకరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు వినోదాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మొదటి పేజీ తరువాయి

గిరిజనోద్ధరణే లక్ష్యం

వేస్తున్నారని గుర్తుచేశారు. టీడీపీ హయాంలో గిరిజనులకు రోజూ పండగేనన్నారు. మారుమూల, కొండ శిఖర గ్రామాల ప్రజలకు పూర్తిస్థాయిలో విద్య, వైద్యం అందించడమే లక్ష్యమని చెప్పారు. మౌలిక సదుపాయాలు కల్పన, మెరుగుపర్చేందుకు రహదారుల నిర్మాణాలు ఎంతో ముఖ్యమని, అందుకే రూ. 200 కోట్లతో 500 గిరిజన గ్రామాలకు రహదారులు నిర్మిస్తామని వెల్లడించారు. ఇప్పటికే 75 రహదారులకు అటవీశాఖ క్లియరెన్స్ ఇచ్చిందని, పనులు జరుగుతున్నాయని తెలిపారు. మలేరియా నివారణలో భాగంగా క్యూబీసీ యూనిట్లు రెండు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గిరిజన యువతకు ఉపాధి కల్పించే శిక్షణలు వైటీసీల ద్వారా అందిస్తున్నామని, ఇకపై గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రతి పీహెచ్‌సీని 24 గంటలు పీహెచ్‌సీగా అప్ గ్రేడ్ చేయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. మైనింగ్‌శాఖ ద్వారా ఏర్పాటు చేసిన మొబైల్ యూనిట్ గిరిజన ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గిరిజనులకు శత శాతం రుణాలు బ్యాంకుల ద్వారా అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో గిరిజన రైతులకు అవసరమైన సేవలందించాలని, పశువులు, కోళ్లు పెంపకం ఎంతో లాభసాటిగా ఉంటుందని, దీనిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మంత్రి సూచించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వాతీరాణి మాట్లాడుతూ జీసీసీ ఉత్పత్తుల విక్రయాలను ప్రోత్సహించేందుకు మంత్రి రంగారావు సూచన మేరకు జడ్పీలో దుకాణాన్ని కేటాయిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ జగదీష్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజనులు తెల్ల బువ్వ అన్నం తింటున్నారంటే దివంగత ఎన్టీ రామారావు చలవేనని అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించామని గుర్తుచేశారు. ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని అన్నారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ జాతీయ నాయకుడు నిమ్మక జయ రాజు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ, ఆర్డీవో బి.సుదర్శనదొర, మాజీ ఎమ్మెల్యేలు ఆర్‌పీ భంజ్‌దేవ్, జనార్ధన్ థాట్రాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి, ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్, గుమ్మలక్ష్మీపురం జెడ్పీటీసీ ఎ.భాస్కరరావు, గిరిజన ఉపాధ్యాయ సంఘ నాయ కులు కృష్ణబాబు, గిరిజన సంఘాల నాయకులు తమ్మ య్య తదితరులు ప్రసంగించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ, ఎంపీపీ దత్తి కామేశ్వరి, జడ్పీటీసీలు డొంకాడ మంగమ్మ, గొట్టాపు గౌరీశ్వరితో పాటు టీడీపీ నాయకులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి



లెక్క.. ఇక పక్కా


- ఎట్టకేలకు ఇసుక రవాణా ధరల నిర్ణయం
- రీచ్‌ల నుంచి నేరుగా కోనుగోలుదారుడి వద్దే డంపింగ్
- ట్రాక్టర్లతో మాత్రమే రవాణాకు అనుమతి
- లేదంటే కేసులు తప్పవు

(శృంగవరపుకోట)

జిల్లాలో ప్రధానంగా గోస్తనీ, చంపావతి, నాగావళీ, సువర్ణముఖీ తదితర నది పరివాహక ప్రాంతాల్లో అధికారిక ఇసుక రిచ్‌లను గుర్తించారు. వాటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇసుక అవసరమైన వారంతా ఈ ఇసుక రిచ్‌ల నుంచి తవ్వుకోవచ్చు. లోడింగ్‌కు నిర్దేశించిన కూలీని చెల్లించాలి. అద్దె ట్రాక్టర్‌లను పెట్టుకున్న వారంతా లోడింగ్ ధరతో పాటు సబ్‌కమిటీ నిర్దేశించిన విధంగా కిలోమీటర్ల ప్రకారం ధర చెల్లించాల్సి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక ఆక్రమాలను అరికట్టేందుకు ఉచిత ఇసుక విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. పర్యావరణానికి హాని కలగకుండా వుండేందుకు ఇసుక లభ్యత వున్న ప్రదేశాలను గుర్తించడం ద్వారా అధికారిక రిచ్‌లను ఏర్పాటు చేశారు. అయితే ఈ విధానాన్ని కూడా అక్రమార్కులు తమకు అనుకూలంగా మలుచుకున్నారు. రీచ్‌లతో పాటు ఎక్కడబడితే అక్కడ ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. సామాన్యులకు అందని ధరకు అమ్ముతున్నారు. టాక్టర్ ఇసుకను రూ.3వేల వరకు విక్రయిస్తున్నారు. దీంతో ఇసుక పేరు చెబుతేనే భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. ఇసుక ఉచితమని ప్రభుత్వం చెప్పినప్పటికీ ఇసుక సిండికేట్ వ్యాపారుల పన్నాగంతో అత్యధిక ధరకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, ఇతర అభివృద్ధి పనులపై ఈ ప్రభావం పడింది. క్షేత్రస్థాయిలో ఉచిత ఇసుక విధానం అమలు సక్రమంగా లేకపోవడం వల్ల వచ్చిన ఇబ్బందులు ప్రభుత్వ దృష్టికి వెళ్లాయి. ఇసుక అక్రమ రవాణా వ్యాపారంలో ప్రజా ప్రతినిధులు వున్నట్లు తెలుసుకున్నారు. దీంతో జూలై 18న జరిగిన మంత్రి మండలి సమావేశంలో సీఎం చంద్ర బాబునాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. అక్రమ ఇసుక తవ్వకాలకు పాల్పడుతున్నవారిపై కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇసుక సిండికేట్ వెనుక వున్నవారెవరైనా సరే పీడీ యాక్ట్ విధించాలని సూచించారు. దీంతో పాటు ప్రజలకు ఇసుక అందే విధంగా జిల్లాల వారీగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటుచేయాలని నిర్దేశించారు. ఈ కమిటీలే ఇసుకధరలను నిర్ణయించాలని చెప్పారు. దీంతో జిల్లాస్థాయిలో కలెక్టర్ వివేక్‌యాదవ్ ఆధ్వర్యంలో రెవెన్యూ డివిజినల్ అధికారి, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో కమిటీ ఏర్పడింది. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌లతో కమిటీ ఏర్పాటుచేశారు. ఈ కమీటీలు లోడింగ్, రవాణ ఖర్చులకు సంబంధించిన ధరలు నిర్ణయించాయి. ఆ ప్రకారమే ఇసుకను తరలించాల్సివుంది. అనుమతి వున్న రీచ్‌లు ఏవో స్పష్టంగా ప్రకటించనున్నారు. ఇప్పటికే కొన్నిరీచ్‌లను అమల్లోకి తీసుకొచ్చారు. ఉదాహరణకు శృంగవరపుకోట మండల పరిధిలో వున్న గోస్తనీనది పరివాహక ప్రాంతంలో గోపాలపల్లి, కొత్తకోట, వేములాపల్లి రీచ్‌ల నుంచి ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతించారు. అధికారికంగా రీచ్‌లనుంచి అనధికారికంగా తీసుకెళ్లినా.. అమ్మినా.. గుట్టగుట్టలు నిల్వవుంచినా జీవో నెంబరు 42ప్రకారం కేసులు నమోదుచేసే అవకాశం వుంది. రెండేళ్ల జైలుశిక్షతో పాటు రూ.2లక్షలు జరిమానా విధించవచ్చు. ఉచిత ఇసుకను స్థానికులెవరైనా అడ్డుకుంటే క్రిమినల్ కేసులు పెట్టేందుకు అవకాశం కల్పించారు. ఇసుక అక్రమ తవ్వకాల సమాచారం ఇచ్చేందుకు 1090 డయల్ యువర్ 100నెంబర్లకు ఫోన్ చెయ్యవచ్చు.



వేములాపల్లి ఇసుకరీచ్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్ అరుణకుమారి(ఫైల్)




చికెన్ ధరలు

	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	70	78
విత్‌స్కిన్	150	129
స్కిన్‌లెస్	160	152

కోడి గుడ్లు (నెక్)

విశాఖపట్నం	రూ.360
విజయనగరం	రూ.364
శ్రీకాకుళం	రూ.364

చిటపట చినుకులతో నేలమ్మ మురిసిపోతుంది. ఎటు చూసినా పచ్చని అందాలే. మొక్కలు తెచ్చిన అందమే అదంతా. వర్షాకాలం వచ్చిందంటే చాలు.. మొక్కలు పెంచడం పరిపాటి. అయితే అరిజోనా (అమెరికా)లోని 'టోంబ్‌స్టోన్ పట్టణం'లో 1885లో నాటిన ఓ రోజా పూల మొక్క నేటికీ విరబూస్తూ ప్రపంచ పర్యాటకులను ఆకర్షిస్తోంది.



రోజా పూల మొక్క @132

ఎన్నో రోజా పువ్వు మొక్కల్ని చూసి ఉంటారు. కానీ 'టోంబ్‌స్టోన్ రోస్ ట్రీ' మాత్రం అన్నింటికన్నా ప్రత్యేకం. 1885లో నాటిన ఈ మొక్క రోజు రోజుకు వృద్ధి చెందుతూ తొమ్మిది వేల చదరపు అడుగుల్లో విస్తరించింది. వసంతకాలంలో ఈ పూల మొక్కను చూస్తే.. ఎన్నో తెలుపు రోజా పూలతో నేలపై అరవిరిసిన వెన్నెల్లా తోస్తుంది. ప్రపంచంలోనే 'అతి పెద్ద రోజా పూల పొద'గా ఇది గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. ఈ చెట్టుకు 132 సంవత్సరాల చరిత్ర ఉంది.



ఈ పూల మొక్క అందాలను ఆస్వాదించాలంటే వసంతకాలం(మార్చి నుంచి ఏప్రిల్) అనువైన సమయం. అంతేకాదు ఈ కాలంలో ప్రత్యేకంగా ఇక్కడ 'రోజ్ ఫెస్టివల్' కూడా జరుగుతుంది.

ఈ రోజా పూల మొక్క 'ద వైట్ లేడీ బ్యాంక్సియా రోజ్' జాతికి చెందింది. ఈ చెట్టు చూడటానికి పొదలా ఉంటుంది. సాధారణంగా రోజా పూల మొక్కలకు ముళ్లు ఉంటాయి. కానీ ఈ మొక్కకు ముళ్లు ఉండక పోవడం విశేషం. 'బ్యాంక్స్ రోజ్' అని కూడా వీటిని పిలుస్తారు. బ్రిటన్‌కు చెందిన పర్యావరణవేత్త, వృక్ష శాస్త్రజ్ఞుడు 'సర్ జోసెఫ్ బ్యాంక్స్' పేరు మీదుగా వీటికి ఆ పేరు వచ్చింది.

స్కాట్లాండ్‌కు చెందిన హెన్నీ గీ, మేరీలు 1884లో ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ఆ తర్వాత స్కాట్లాండ్ వదిలి వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు. మేరీకి తన కుటుంబాన్ని వదిలి వచ్చినందుకు ఎంతో బాధగా ఉండేది. అంతేకాదు తాను చిన్న నాటి నుంచి ఎంతో ప్రేమగా పెంచుకున్న మొక్కలు, ఆ తోట అస్తమానం గుర్తుకు వచ్చేవి. ఈ విషయాలన్నింటినీ వివరిస్తూ తన కుటుంబానికి ఉత్తరం రాసింది. మేరీ కుంటుంబం మేరీ ప్రేమగా పెంచిన కొన్ని మొక్కల కొమ్మలను ఆమెకు బహుమతిగా పంపింది. అవి చూసిన మేరీ ఎంతో సంతోషపడింది. అందులోని రోజా పూల కొమ్మను 'టోంబ్‌స్టోన్'లో ఉంటున్న తన స్నేహితురాలు అమెలియా ఆడమ్సన్‌కు బహుమతిగా ఇచ్చింది మేరీ. తమ స్నేహానికి గుర్తుగా అమెలియా, మేరీలు రోజా పూల కొమ్మను నాటారు. తమ స్నేహంలానే, ఆ రోజా పూల మొక్క కూడా కలకాలం ఉంటుందని మేరీ, అమెలియాలు ఆనాడు ఊహించి ఉండరు. వారు పెట్టిన ఆ మొక్క ఎంతో ఎదిగి 'అతిపెద్ద రోజా పూల మొక్క'గా పేరు పొందింది. కానీ ఆ మొక్కకు అంత పేరు రావడానికి కారణం ఈథెల్ మెసియా. ఆమె ఎవరంటే.. అమెలియా ఇంటిని కొనుగోలు చేసిన ప్రకృతి ప్రేమికురాలు. మెసియా ఆ ఇంటిని కొన్నప్పటికే ఆ పూల మొక్క ఎంతో ఏపుగా పెరిగింది. దాన్ని చూసి మెసియా ఎంతో మురిసిపోయింది. తీగలు వృద్ధి చెందేలా వెదురు కర్రలతో దానికో షెడ్ నిర్మించింది. అలా ఆ చెట్టు మరింత పెరిగి తొమ్మిది వేల చదరపు అడుగుల్లో విస్తరించింది.

రంగులు వేయండి



మీకు తెలుసా?

● నారింజ (ఆరెంజ్) రంగు ఎంత దూరం నుంచయినా కనిపిస్తుంది. అందుకే ట్రాఫిక్ సిగ్నల్ లైట్‌లలో ఈ రంగును ఉపయోగిస్తారు.

● అమెరికాలో స్కూలు బస్సులకు నారింజ రంగునే ఉపయోగిస్తారు.



ఔనా!

ఉప్పును వంటల్లో ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. బట్టలు నానపెట్టడానికి, చేతులు కడుక్కునేందుకు, పళ్లు తోముకోవడానికి, దిష్టి తీసేందుకు వినియోగిస్తుంటారు. ఇలా.. మహా అయితే ఓ పది, పదిహేను రకాలుగా వాడుకుంటాం. కానీ ఉప్పును.. 1400 రకాలుగా వాడుకోవచ్చుట. ఈ విషయాన్ని సాల్ట్ ఇన్‌స్టిట్యూట్ వాళ్లు కొన్ని సంవత్సరాలుగా పరిశోధనలు చేసి మరీ చెబుతున్నారు.



నవ్వుల్ నవ్వుల్


మేనేజర్ : ఏమయ్యా ఆదీ! నీ బలహీనత ఏమిటి?

ఆది : ఆఫీసు నుంచి ఇంటికి వెళదామని అనుకున్నాక ఇక ఏ పని చేయలేను.


మేనేజర్ : మరి నీ బలం ఏమిటి?

ఆది : ఆఫీసుకు వచ్చేంత వరకు ఇంటికి వెళదామనుకోను.

మేనేజర్ : !!!!!!!!!!!!




దారి కనుక్కోండి




జవాబులు

ఏకాక్షర పదాలు : 1. v 2.b 3.g 4 p చెప్పగలరా? : వేదన

బొమ్మ గీయండి





అక్షరం ఒకటే!

కింది గడుల్లో ఒకే ఒక ఆంగ్ల అక్షరం రాయండి. తెలుగు మాట వినిపిస్తుంది.

1. ☐ షయం
2. ☐ డియం
3. ☐ రాఫి
4. ☐ డికెలి

- గంగరాజు మోహనరావు, అరుతిపట్టు



చెప్పగలరా?

వేసవిలో ఉన్నాను కానీ వాసవిలో లేను
దరిలో ఉన్నాను కానీ దారిలో లేను
నదిలో ఉన్నాను కానీ గదిలో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

చిట్టి గురువుల సేవలు ప్రశంసనీయం

ద్వారపూడిలో పర్యటించిన కర్ణాటక బృందం



చిట్టి గురువులతో మాట్లాడుతున్న కర్ణాటక బృంద సభ్యురాలు

విజయనగరం టౌన్: విజయనగరం మండలం ద్వారపూడిలో కర్ణాటక బృందం బుధవారం పర్యటించింది. బృంద సభ్యులు కర్ణాటక రాష్ట్రం బాగోలేట్ జడ్పీ చైర్పర్సన్ వీణ, స్వచ్ఛభారత్ పర్యవేక్షణాధికారి నందిని, ఐఏఎస్ అధికారులు అశ్వితి, మహంతిన్, నికాస్, ఉమాదేవితో పాటు 19 మంది బృంద సభ్యులు ద్వారపూడిలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, వ్యక్తిగత మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం చిట్టిగురువులతో మాట్లాడారు. ఒక్కొక్క చిట్టిగురువు ఎంత మందికి చదువు చెప్పి అక్షరాస్యులుగా తీర్చిదిద్దారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కర్ణాటక బృందం అడిగిన ప్రశ్నలకు చిట్టి గురువులు సమాధానం ఇచ్చారు. చిట్టి గురువుల సమాధానాలకు కర్ణాటక బృందం ఎంతో సంతృప్తి చెందింది. ద్వారపూడిని మరింత అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్‌కే ద్వారపూడి తలమానికంగా తయారు చేయాలని ఈ సందర్భంగా కర్ణాటక బృంద సభ్యులు చిట్టిగురువులకు చెప్పారు. సోలార్ యూనిట్ ఏర్పాటుతో పాటు అక్కడి ప్రజలతో మమేకమై మాట్లాడారు.

సాధించిన లక్ష్యాలపై 15న సంకల్పం చేద్దాం

● 2022 నాటికి నవ భారతాన్ని నిర్మిద్దాం ● వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ప్రధాని



పాల్గొన్న కలెక్టర్ వివేక్‌యాదవ్, తదితరులు

కలెక్టరేట్ : జిల్లాలు, రాష్ట్రాల్లో సాధించిన లక్ష్యాలపై ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒక సంకల్పం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమానికి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం రాత్రి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ 2022 నాటికి నవభారతాన్ని నిర్మించేందుకు ప్రజలు అంతా సిద్ధం కావాలని కోరారు. ప్రతి వ్యక్తి, ప్రతి కుటుంబం, ప్రతి సంస్థ 2022 నాటికి సాధించేందుకు కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. యువతలోనే నాయకత్వ లక్షణాలు పుష్కలంగా ఉంటాయని వారు ఏ కార్యక్రమానికి నాయకత్వం వహించినా లక్ష్యాలు సాధించగలరని చెప్పారు. కలెక్టర్లు గొప్ప అదృష్టవంతలని దేశం కోసం పని చేసే అవకాశం దక్కుతుందన్నారు. 100 అత్యంత వెనుకబాటుతనం ఉన్న జిల్లాల్లో సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిస్తే దేశ ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చుకోవచ్చునన్నారు. 2022 నాటికి జిల్లా స్థాయిలో చేరుకోగల 10 నుంచి 15 లక్ష్యాలను సిద్ధం చేసుకుని ఈనెల 15న ప్రకటించాలని అన్నారు. జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీలో జిల్లాలోని మేధావులు, అధికారులు, ప్రజలు, విద్యార్థుల సహకారం తీసుకోవాలన్నారు. అభివృద్ధిలో జిల్లాల మధ్య పోటీ ఉండాలని తెలిపారు. జిల్లా నుంచి కలెక్టరు వివేక్‌యాదవ్, సీపీవో విజయలక్ష్మి తదితరులున్నారు.

ఉలిక్కి పడిన ఏవోబీ

● ఉనికిని చాటుతున్న మావోయిస్టులు



మావోయిస్టులు

సాలూరు రూరల్: ఏవోబీలో మావోయిస్టుల ఉనికి తగ్గిందని బీఎస్ఎఫ్ ఐజీ కోరాపుట్‌లో ప్రకటించిన వారం రోజుల వ్యవధిలోనే సర్పంచ్‌ను హత్య చేసి తమ ఉనికిని చాటుకోవడం విశేషం. ఏవోబీలో హాటిబరి సర్పంచ్ జగన్నాథ ఖోరను మావోలు హత్య చేయడంతో మన్యంలో భయాందోళనలు చోటుచేసుకున్నాయి. కోరాపుట్ జిల్లాలో ఏవోబీలో వారం రోజుల క్రితం బీఎస్ఎఫ్ ఐజీ అశ్విన్ కుమార్ సింగ్ పర్యటించారు. ఏవోబీలో మావోల పరిస్థితులను సమీక్షించారు. అనంతరం ఏవోబీలో మావోల ఉనికి తగ్గిందని ప్రకటించారు. ఈ ప్రకటన చేసిన వారం రోజుల వ్యవధిలోనే మావోలు హాటిబరిలో సర్పంచ్ జగన్నాథ ఖోరను పోలీసు ఇన్‌ఫార్మర్‌గా పేర్కొంటూ హతమార్చడంతో పాటు వాహనాలను దగ్ధం చేశారు. ఏవోబీలో మావోలు పట్టు సాధించేందుకు కార్యాచరణ చేస్తున్నారు. గతేడాది అక్టోబర్ 24న మల్కనగిరి జిల్లా పనసపుట్ పంచాయతీ పరిధిలో రామ్‌గడ్ అటవీప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అగ్రనేతలతో సహా 31 మంది మావోలు మృతి చెందారు. వారిలో శ్రీకాకుళం-కోరాపుట్ డివిజన్ కార్యదర్శి దయ సైతం ఉన్నారు. ఆయన మరణించిన నాయకత్వ లేమి లేదనే తెలియజెప్పడానికి ఫిబ్రవరి 1న 26వ నెంబర్ జాతీయ రహదారిలో సుంకి సమీపాన ముంగారి గుమ్మి వద్ద మందుపాతర పేల్చడంతో ఎనిమిది మంది పోలీసు డ్రైవర్లు మరణించారు. ఇటీవల పొట్టంగి, బందుగాం పంచాయతీల్లో ఇన్‌ఫార్మర్ల పేరిట హత్యలు జరిగాయి. కాగా ఏవోబీలో గనుల తవ్వకాలకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తలుపులు తెరుస్తున్నాయని, వాటిని అడ్డుకోవడానికి ఉద్యమబాటలోకి రావాలని తాజా సంఘటన వద్ద మావోలు విడిచిపెట్టిన లేఖలో పిలుపునిచ్చారు. ఈ లేఖ బట్టి ఏవోబీలో గనుల తవ్వకాలకు అనుమతులిస్తే వాటి ఆధారంగా మరింత బలపడేందుకు మావోలు వ్యూహరచన చేస్తున్నారని పరిశీలకుల అభిప్రాయం. మావో అమరవీరుల వారోత్సవాలు ఈ నెల 3వతేదీతో ముగిశాయి. ఈ వారోత్సవాల్లో పోస్టర్లకే మావోలు పరిమితమయ్యారు. వారోత్సవాల అనంతరం నందపూర్ పంచాయతీలో తమ ఉనికిని చాటుకున్నారు. ఇప్పటికే ఇరు రాష్ట్రాల సరిహద్దుల్లో పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుత సంఘటన నేపథ్యంలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని ఏవోబీలో గిరిజన గ్రామాల్లో ఆందోళన నెలకొంది.



దహనం చేసిన వాహనాలు (ఫైల్)

మోదీ నాయకత్వంలోనే దేశాభివృద్ధి

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భవిరెడ్డి



కాగడాలతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

దాసన్నపేట: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెంది ప్రపంచంలో అగ్రగామిగా దూసుకెళ్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భవిరెడ్డి అన్నారు. బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమం 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బుధవారం రాత్రి కోట జంక్షన్ నుంచి గంటస్థంబం వరకు కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత్‌మాతాకీ జై అంటూ నినదిస్తూ స్వాతంత్ర్య ఉద్యమంలో అమరులైన దేశ భక్తులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భవిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మోదీ కృషి చేస్తున్నారన్నారు. ఆనాటి అమర వీరుల త్యాగమే నేడు భారతదేశంలో స్వేచ్ఛా సౌభ్రాతృత్వాలు సజావుగా సాగుతున్నాయన్నారు. అమరవీరుల ఆశయాలను నేటి యువత ఆచరించి మోదీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రతినిధులు పి.అశోక్, ముద్దాడ మధు, ఎస్ఎస్‌కె భాషా, మజ్జి రమేష్ , శంభాన కార్తీక్ , వి.సతీష్, సత్తి అచ్చిరెడ్డి, కూర్మారావు, ఎస్ఆర్‌కె రామకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

కురిసింది వాన..

విజయనగరం/గుర్ల: విజయనగరం పట్టణంలో బుధవారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. దీంతో పట్టణంలో ఉన్న పలు రోడ్ల కూడళ్లు జలమయమయ్యాయి. కాగా గుర్ల మండలంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. గుర్ల, పాలవలస, గుజ్జంగివలస, నక్కలపేట, కలవచర్ల తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. భారీ ఉరుములు, మెరుపులతో ప్రజలు భయాందోళన చెందారు. గుజ్జంగివలస ఇంటిపై కప్పు మీద పిడుగుపడి ఇల్లు ధ్వంసం అయ్యింది. పాలవలస గ్రామంలో పొలాల్లో మేస్తున్న ఆవు మీద పిడుగుపడి ఆవు మృతి చెందింది. ఈ వర్షంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



గుర్ల వీధుల్లో నిలిచిన వర్షం నీరు







విజయనగరంలో కురుస్తున్న వర్షం

భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించండి

బాడంగి: ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ ప్రతినిధి శంకరరావు అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏజెన్సీ వారితో మాట్లాడుతూ వారానికి మూడు రోజులు గుడ్లు మంజూరు చేయాలని రూ. 6.18 మంజూరు చేయడం విడ్డూరమన్నారు. ఏజెన్సీలకు చెందిన బకాయిలు చెల్లించడం లేదని తెలిపారు. మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలపై 18న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు శంకరరావు తెలిపారు. ఆ రోజు ధర్నాలో మధ్యాహ్న భోజన నిర్వాహకులతో పాటు ఆశాలు, అంగన్‌వాడీలు పాల్గొంటారని చెప్పారు.

పారిశుధ్య కార్మికుల సమ్మె బాట



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

బొబ్బిలి: 279 జీవోను వ్యతిరేకిస్తూ పారిశుధ్య కార్మికులు రెండు రోజులు విధులకు హాజరు కారని సీఐటీయూ పి.శంకరరావు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను మోసం చేసిందన్నారు. 279 జీవోను అమలు చేస్తూ టెండర్లకు సిద్ధం చేసిందన్నారు. జీవోను వ్యతిరేకిస్తూ 11, 12 తేదీల్లో విజయవాడలో నిరాహారదీక్ష నిమిత్తం వెళుతున్నామన్నారు. 279 జీవో టెండర్‌లను నిలపకపోతే నిరవధిక సమ్మెలోకి దిగుతామన్నారు. ఈయన వెంట బి.వెంకటరమణ, బి.మూర్తి, సీహెచ్ వాసు, బి.జగదీష్, ఎం.శంకరరావు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పకడ్బందీగా అమలు చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

బొబ్బిలి రూరల్: మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని ఎంఈవో సీహెచ్ లక్ష్మణరావు తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో బుధవారం ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చిట్టిగురువులను ఎంపిక చేయా లన్నారు. ప్రతి పాఠశాలలోను చిట్టి గురువులను గుర్తించి కార్య క్రమం సిద్ధం చేయాలన్నారు. సమయపాలన పాటించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలకు చెందిన ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.

వసుధ సేవలు అభినందనీయం

తెర్లాం: విశాఖ వసుధ ఫౌండేషన్ వారు అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ పి.చంద్రశేఖర్ కోరారు. బుధవారం తెర్లాం ఎంపీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ సంస్థ యాజమాన్యం మంతిన వెంకటరమణరాజు విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గ వశుధ సంస్థ కార్యకర్త ముగడ వెంకటరమణ తెర్లాం మాజీసర్పంచ్ ఎన్.బాబ్జీరావు, హెచ్ఎం మరిశర్ల సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు వివిధ పోటీలు

తెర్లాం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వివిధ రకాల పోటీలు జరిగాయి. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో క్విజ్ పోటీలు, క్రికెట్, కబడ్డీ, తదితర పోటీలు నిర్వహించారు. ఎంపీడీవో భానుమూర్తి పాడిన పాటలు పలువురిని ఆకట్టుకోగా ఉపాధి ఏపీవో కర్రి కేశవరావు వేసిన డ్యాన్స్‌లు అందర్నీ అలరించాయి.పోటీల్లో గెలుపొందిన వారికి ఈనెల 15న బహుమతులను అందజేయనున్నట్లు ఏపీవో కర్రి కేశవరావు తెలిపారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

రామభద్రపురం: మండల పరిషత్ సమావేశ భవనంలో ఈ నెల 11న మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించన్నునట్లు ఎంపీడీవో ఎస్.అప్పలరాజు తెలిపారు. ఎంపీపీ అప్పికొండ అధ్యక్షతన జరగనున్న సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

ఆధునిక పద్ధతులతో అధిక దిగుబడులు



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

తెర్లాం: ఆధునిక పద్ధతుల ద్వారా వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏవో బొత్స శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నందబలగ, కుసుమూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తే అధిక ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. రసాయనిక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. మోతాదుకు మించి ఎరువులు వాడకుండా ఉంటే తెగుళ్ల బారి నుంచి రక్షించుకోవచ్చునన్నారు. వరుస పద్ధతుల ద్వారా వరినాట్లు వేసుకుంటే అధిక లాభాలు ఆశించవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు తమ్మినాయుడు, సీహెచ్ ఇందిర, ఎంపీఈవోలు అరుంధతి, సుధీర్‌లు పాల్గొన్నారు.

బొబ్బిలి రూరల్: వరినాట్లు వరుస క్రమంలో నాటితే అధిక దిగుబడులు సాధించవచ్చునని ఏవో ఎం.శ్యాంసుందరరావు తెలిపారు. మండలంలోని నారాయణప్పవలస, కాశిందొరవలసలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ఆయన వరినాట్లుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చదరపు గజం విస్తీర్ణంలో 33 దుబ్బులు ఉండేలా నాటాలన్నారు. వరుస వరుసకు 25 సెంటీమీటర్ల దూరం ఉండేలా వరినాట్లు నాటాలన్నారు. మొక్క మొక్కకు 25 సెంటీమీటర్లు ఉండేలా చూడాలన్నారు. తెగుళ్ల నివారణకు వరుసనాట్లు చక్కని పరిష్కారమని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవో జోగినాయుడు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి సహకరించండి

వైద్యాధికారి సంజీవనాయుడు

రామభద్రపురం: ఆసుపత్రి అభివృద్ధికి కమిటీ సభ్యులు సహకరించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఎంకేవీ సంజీవనాయుడు తెలిపారు. ఆసుపత్రి కార్యాలయంలో బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చొక్కాపు రామకృష్ణ ఆధ్వర్యంలో కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 24 గంటలు ఆసుపత్రి సేవలు రోగులకు అందిస్తున్నామన్నారు. ప్రసూతి సేవలు అన్ని వేళలా అందజేస్తూ తల్లిబిడ్డ సంరక్షణకు సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. గ్రామాల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందజేస్తున్నామన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని గ్రామపంచాయతీల్లో దోమల మందు పిచికారి చేయించి జ్వరాల తీవ్రతను తగ్గించడానికి కృషి చేస్తున్నామన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్‌ను ప్రతి ఒక్క విద్యార్థికి వేయించడానికి సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు. అనంతరం చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ డయేరియా వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక గది కేటాయించి వైద్యసేవలు అందించేందుకు వీలుగా గది నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్రమంత్రి అశోక్‌ను కోరామని మంత్రి సానుకూలంగా స్పందించి గది నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీహెచ్‌వో చిన్నికృష్ణ, కమిటీ సభ్యులు, హెల్త్ సూపర్‌వైజర్ వాసుదేవరావు, ఫార్మాసిస్ట్ కిశోర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రామకృష్ణ

రుణాలను సక్రమంగా వినియోగించుకోండి



రామభద్రపురం, బొబ్బిలిలో లబ్ధిదారుల దరఖాస్తులు పరిశీలిస్తున్న దృశ్యం

రామభద్రపురం: వివిధ కార్పొరేషన్‌ల ద్వారా ప్రభుత్వం యువతకు అందజేస్తున్న రుణాలను సక్రమంగా వినియోగించుకుని వాయిదాలను చెల్లించాలని ఎంపీపీ అప్పికొండ శ్రీరాములనాయుడు తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌ల రాయితీ రుణాలకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో పొందుపరిచిన లబ్దిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండల పరిధిలో 136 యూనిట్లు వివిధ బ్యాంకుల ద్వారా మంజూరు కాగా సుమారు 470 మంది దరఖాస్తులు అందజేశారు. అర్హులైన వారిని ఎంపిక చేసి వారి జాబితాలను బ్యాంకు అధికారులకు అందజేస్తామని తెలిపారు. రుణాలు తీసుకున్న లబ్ధిదారులంతా ఖచ్చితంగా యూనిట్‌లు నెలకొల్పి నిరుద్యోగాన్ని పారదోలాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ మడక తిరుపతినాయుడు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బొబ్బిలి రూరల్: మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ గోర్జి వెంకటమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపు రుణాల నిమిత్తం 970 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో ఎ.త్రినాధరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ 567, ఎస్సీ 264, ఎస్టీ 26, కాపు 79, మైనార్టీ వర్గాలు 11, విశ్వబ్రాహ్మణులు 25 మంది దరఖాస్తులు చేసుకున్నారన్నారు. మండలానికి బీసీ కులస్తులు 180 యూనిట్లు, ఎస్సీ 67 యూనిట్లు, ఎస్టీ 12 యూనిట్లు, కాపు 12 యూనిట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. లబ్ధిదారులు ఇంటర్వ్యూల అనంతరం యూనిట్లు ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు వస్త్రాల పంపిణీ

డొంగురువలస (బొబ్బిలి రూరల్): గిరిజనులు ప్రగతి పథంలో నడవాలంటే ప్రాథమిక విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని కారుణ్య సంస్థ వ్యవస్థాపకుడు జేసీ రాజు అన్నారు. బుధవారం అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండలంలోని డొంగురువలస, ఎరకొందర వలస గ్రామాలకు చెందిన గిరిజనులకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన సాంప్రదాయాలు, భాషను బోధనలో చేర్చాలని తెలిపారు. రేడియో వంటి ప్రసార మాధ్యమాల ద్వారా అక్షరాస్యత పట్ల గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. వైద్యసేవలు ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలన్నారు. వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి గిరిజనులను చైతన్యవంతులు చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కేశవ, సూర్యారావు, గిరిజన పెద్దలు పాల్గొన్నారు.

నేడు రైతుసేవలో రెవెన్యూ సదస్సు

బాడంగి: మండలంలో గురువారం డొంకినవలస గ్రామంలో రైతు సేవలో రెవెన్యూ శాఖ సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జనార్ధనరావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు రైతుసేవలో రెవెన్యూ సదస్సుకు 215 దరఖాస్తులు రైతుల నుంచి స్వీకరించినట్లు అధిక భాగం భూ తగాదాలు, అన్ రిజిష్టర్ పత్రాలు స్వీకరించినట్లు తెలిపారు.

రేపు రుణాలకు ఇంటర్వ్యూలు

బాడంగి: రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారికి 11న బ్యాంక్ మేనేజర్‌లతో ఎంపిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ప్రతినిధి జగన్నాథంనాయుడు తెలిపారు. ఎస్సీ, బీసీ, మైనార్టీలకు చెందిన అభ్యర్థులు ఆ రోజు ఎంపీడీవో కార్యాలయంలో జరగనున్న కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన తెలిపారు. లబ్ధిదారులు విద్యార్హత కలిగిన సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

ఆధార్ అనుసంధానం కాక మంజూరు కాని వేతనాలు

బాడంగి: ఉపాధి వేతనదారులకు సంబంధించి 3వేల మంది వరకు ఆధార్ అనుసంధానం కాకపోవడంతో వారి ఖాతాల్లో వేతనాలు జమకాలేదని ఉపాధి ఏపీవో సాకేటి పెదప్పలనాయుడు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలకు ఆధార్ జతకాకపోవడంతో సమస్య ఏర్పడిందన్నారు. తక్షణమే ఫీల్డ్ అసిస్టెంట్‌లు వేతనదారుల ఆధార్ నకళ్లు సేకరించి శనివారం నాటికి ఖాతాలో వేతనాలు జమయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రస్తుతం 600మంది ఉపాధి పనులు చేస్తున్నారన్నారు.

గ్యాస్ సమాచారం

గత నెల 8న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 9న బుక్ చేసుకున్న బొబ్బిలి పట్టణ వినియోగదారులకు గురువారం గ్యాస్ సరఫరా చేస్తారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- నక్షత్రం
శ్రీవాసవి	- దర్శకుడు
వెంకటకృష్ణ	- ఫిదా
వెంకటేష్	- గ్రీన్‌కార్డు
శ్రీలక్ష్మి	- గౌతమ్‌నంద

భవిత కేంద్రంలో విద్యార్థులకు ఫిజియోథెరపీ

చీపురుపల్లి : పట్టణంలోని పోలీస్‌లైన్ పాఠశాలలో ఉన్నటువంటి భవిత కేంద్రంలో ప్రభుత్వ ఫిజియోథెరపిస్టు డాక్టర్ డి.హిమబిందు విద్యార్థులకు ఫిజియోథెరపీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి జమ్ము మహలక్ష్మునాయుడు మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఈ పాఠశాలలో దివ్యాంగుల విద్యార్థులకు ఫిజియోథెరపి నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల మానసిక పరిస్థితితో పాటు చురుగ్గా ఉండడానికి అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రత్యేక అవసరాల పిల్లల పట్ల ఉపాధ్యాయులు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌టీలు త్రినాధరావు, సత్యన్నారాయణ పాల్గొన్నారు.

అందని ఉపాధి వేతనాలు

● ఆకలితో అలమటిస్తున్న వేతనదారులు


వేతనాలకు నిరీక్షిస్తున్న ఉపాధి కూలీలు

గరివిడి: ఉపాధి పనులు చేసిన కూలీలకు వేతనాలు అందక ఆకలితో అలమటిస్తున్నారు. మండే ఎండలో కాలే కడుపులతో శ్రమించే శ్రమ జీవుల వేతనాలు మంజూరు చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వహించడంతో వేతనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేరే ప్రాంతాలకు వలస వెళ్ళకుండా స్థానికంగా ప్రభుత్వం ఉపాధి పనులు కల్పించడం ముదావహం. అయితే మండే ఎండల్లో రక్తాన్ని కరిగించి స్వేదాన్ని చిందించి శ్రమిస్తే నెలలు గడిచినా వేతనం అందివ్వకపోవడంపై వేతనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఉపాధి ద్వారా లభించే పైకంతో కాసింత గంజినీళ్ళు తాగుదామన్నా ప్రభుత్వం ఉపాధి డబ్బులు మంజూరు చేయకపోవడంపై వేతనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని కోడూరు గ్రామానికి చెందిన 150 మంది ఉపాధి కూలీలకు తాము పనిచేసిన 100 రోజులకు కనీసవేతనం సుమారు 8 లక్షలు. నెలలు గడిచినా అందలేదు. బ్యాంకుకు వెళితే సంబంధిత అధికారిని కలవమంటున్నారు. అధికారి దగ్గరికి వెళితే నిధులు మంజూరు కాలేదంటున్నారు. దీంతో దిక్కుతోచని స్థితిలో శ్రమజీవులు లబోదిబోమంటున్నారు. ఇకనైనా శ్రమజీవుల కష్టాలను గుర్తించి తక్షణమే వేతనాలు చెల్లించడంలో సంబంధిత అధికారులు దృష్టిసారించాల్సినవసరం ఉంది. లేని పక్షంలో వారు ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితి ఏర్పడుతుంది.

● పదిరోజుల్లో సమస్యకు పరిష్కారం

ఉపాధి వేతనసమస్యకు పదిరోజుల్లో పరిష్కారం లభిస్తుందని ఉపాధి ఏపీవో నాగశేషు స్పష్టం చేశారు. కొందరికీ బ్యాంకు ఖాతాలు లేకపోవడం, ఆధార్ అనుసంధానం జరగకపోవడం బ్యాంకుల్లో సాంకేతక పరమైన సమస్యలు ఉత్పన్నమవడంతో వేతనాల మంజూరులో జాప్యం జరిగిందన్నారు.

- నాగశేషు, ఉపాధి ఏపీవో

పాఠశాలల అభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే కిమిడి మృణాళిని


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

గరివిడి: ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కిమిడి మృణాళిని అన్నారు. మండలంలో తాటిగూడ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను ఆమె బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ఆమె స్పందిస్తూ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పిస్తుందన్నారు. పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. విద్యార్థులకు చదువులు చెప్పడంతోపాటు, ఆటపాటలలోను తర్ఫీదునిస్తూ ఉన్నతంగా ఎదిగేలా ఉపాధ్యాయులు దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఈసిఎస్ వైస్ ఛైర్మన్ సారిపాక సురేష్ కుమార్, కిమిడి నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరి ఆలయంలో పూజలు


పూజలు చేస్తున్న మహిళలు

గరివిడి: శ్రావణమాసం పురస్కరించుకుని గర్భాం రోడ్డులో గల కన్యకాపరమేశ్వరి ఆలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 102 మంది మహిళలచే 1010 గాజులతో అర్చన, కుంకుమ పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జాడ కన్నబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఎస్.వెంకట రాజు వీవీఎస్ఎస్ఎన్ గుప్త, దుర్గా జగన్నాధరావు, తదితరులు పాల్గొన్నారు.

హైరిస్క్ గర్భిణులపై ప్రత్యేక దృష్టి

● గర్భాం పీహెచ్‌సీ వైద్యాధికారిణి సంధ్యారాణి


గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మెరకముడిదాం : హైరిస్క్ గర్భిణులను గుర్తించి వారిపై ప్రత్యేకదృష్టి సారిస్తున్నామని గర్భాం పీహెచ్‌సీ వైద్యాధికారిణి సంధ్యారాణి తెలిపారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ (పీఎంఎస్ఎంఎ) పథకంలో భాగంగా బుధవారం గర్భిణులకు తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతినెల 9న గర్భిణులకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 59మంది గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించామని, వీరిలో నలుగురు గర్భిణులు హైరిస్క్ వారిగా గుర్తించామని తెలిపారు. వీరికి ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తులు, సలహాలు అందించామని తెలిపారు. ఈకార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరామ్ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం


మాట్లాడుతున్న జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ వర్మ

గరివిడి: సమాజానికి శ్రీరామ లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని లయన్స్ జిల్లా గవర్నర్ డీఎస్ఎస్వీ వర్మ అన్నారు. గరివిడిలో మంగళవారం రాత్రి ఫేకర్ అతిథిగృహంలో శ్రీరామ్ లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్మ మాట్లాడుతూ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెంటర్‌ను శ్రీరామ్ లయన్స్ క్లబ్ దత్తత తీసుకోవడాన్ని అభినందించారు. పదవి అనేది గౌరవం కాదని బాధ్యత అని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. లయన్స్ క్లబ్‌ల రీజనల్ ఛైర్మన్‌గా టి.కమలాకరరావు, శ్రీరామ్ లయన్స్ క్లబ్ అధ్యక్షునిగా టివి రమణరావు తదితరులను ఆయన ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఫేకర్ సిఇఎంఎస్ఎస్ శర్మ, జీఎం కె.వి.ఎస్.ఎస్.ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్సీ, ఎస్టీ రుణాల ఇంటర్వ్యూలు

చీపురుపల్లి : ప్రభుత్వ అందిస్తున్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రాయితీ రుణాలకు లబ్ధిదారులకు ఎంపిక మంగళవారం ముగిసింది. గతంలో ఆన్‌లైన్ నమోదు చేసుకున్న ఎస్టీ, ఎస్టీ లబ్ధిదారులకు ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న వారికి సంబంధిత ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఎస్సీ రుణాల కోసం 70 మంది, ఎస్టీ రుణాల కోసం 5. మైనార్టీ 4గురు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మండలంలో ఆయా గ్రామాల పరిధిలో ఉన్నటువంటి బ్యాంకుల ప్రతినిధులు లబ్ధిదారులు ఎంపిక చేసుకున్న యూనిట్లు వాటిపై వారికి ఉన్న అవగాహనను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆటల పోటీలు


పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

చీపురుపల్లి : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆటల పోటీల సందడి నెలకొంది. అన్ని ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలో ఆయా ఉపాధ్యాయులు విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా కబడ్డీ, రన్నింగ్ రేస్ వంటి ఆటల పోటీలు పెడుతున్నారు. తరగతుల వారీగా విద్యార్థుల వారి స్థాయిని బట్టి పోటీలు నిర్వహిస్తున్నారు. జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రతిరోజు సాయంత్రం ఈ పోటీలను చేపడుతున్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆగష్టు 15న బహుమతులు అందజేస్తారు.విద్యార్థులు కూడా ఆటలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

చీపురుపల్లి రూరల్ : స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని బుధవారం కర్లాం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదవ తరగతి విద్యార్థులు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పీఈటీ కాపరోతు మురళీధరరావు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీవన ఎరువుల వినియోగంతో వరికి లాభం

● రైతు శిక్షణా కేంద్రం ఏడీవో విజయ

చీపురుపల్లి రూరల్ : జీవన ఎరువుల వినియోగం వల్ల వరి సాగులో అధిక ప్రయోజనాలు పొందవచ్చునని రైతు శిక్షణా కేంద్రం ఏడీవో ఎల్. విజయ అన్నారు. మెట్టపల్లిలో బుధవారం జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి హాజరైన ఆమె రైతులకు పలు సూచనలు చేశారు. జీవన ఎరువులైన పిఎస్‌బి, అజోస్పైరిల్లమ్ రకాలు వ్యవసాయ శాఖ కార్యాలయంలో యాభై శాతం సబ్సిడీపై లభిస్తాయని ఆమె తెలిపారు. ఎకరానికి ఐదు కిలోల జీవన ఎరువును చినికిన గెత్తంలో మాగ పెట్టి పైరుకు అందించాలని ఆమె తెలిపారు. దీని వల్ల యూరియాపై ఆధారపడ వలసిన అవసరం ఉండదన్నారు. జీవన ఎరువుపై ప్రభుత్వం యాభై శాతం రాయితీ కల్పిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఎస్ రవీంద్రనాథ్, సర్పంచ్ మీసాల కాశమ్మ, పాపినాయుడు, ఎంపీటీసీ చందక గురునాయుడు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏడీవో విజయ

వినాయక ఉత్సవాలకు ఏర్పాట్లు

చీపురుపల్లి : వినాయక చవితి ఉత్సవాలకు కమిటీ సభ్యులు చురుగ్గా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా బుదవారం పట్టణంలోని లావేరు రోడ్డు గొల్లవీదిలో వినాయక ఉత్సవాలకు సంబంధించి పందిరి రాట ముహూర్తం చేశారు. వార్డు సభ్యులు ఆర్.స్వాతి ఆధ్వర్యంలో మహిళలు పూజలు నిర్వహించారు. ఇక్కడ కూడా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు నవరాత్రుల సంబరాలను ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బెల్లాల శ్రీనివాసరావు, ఆర్.చంద్రశేఖర్, ఇప్పిలి అప్పారావు, ఎం.శ్రీనివాసరావు, మహిళలు పాల్గొన్నారు.

ఓషా మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

మెరకముడిదాం : మండలంలోని గర్భాం వై రోడ్డు జంక్షన్‌వద్ద నూతనంగా నిర్మించిన ఓషామిల్లును బుధవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే కిమిడి మృణాళిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మిల్లులో పూజలు చేసి అనంతరం స్విచ్ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి రెస్కో ఛైర్మన్ దన్నాన రామచంద్రుడు, ఎంపీపీ తాడ్డి సన్యాశినాయుడు డీసీఎంఎస్ ఎస్వి రమణ రాజు, మెరకముడిదాం, గరివిడి, చీపురుపల్లి మండలాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రేపు రుణాలకు ఇంటర్వ్యూలు

మెరకముడిదాం : 2016-17, 2017-18 సంవత్సరంలో బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు కొరకు గతంలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జగన్నాధరాజు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని అభ్యర్థులు ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలతో హాజరుకావాలన్నారు.

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- గౌతమ్‌నంద
అమోగ్	- గ్రీన్‌కార్డ్
వంశీ	- నక్షత్రం
విష్ణు	- ఫిదా

2616 మంది ఓటు నమోదుకు దరఖాస్తు

గజపతినగరం రూరల్: నియోజకవర్గ పరిధిలో గతనెలలో నిర్వహించిన నమోదు కార్యక్రమంలో 2616 మంది యువతీ, యువకులు ఓటు హక్కుకు దరఖాస్తులు చేసుకున్నారని తహసీల్దార్ బి. శేషగిరిరావు తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ, గజపతినగరం మండలానికి సంబంధించి 545మంది, దత్తిరాజేరు మండలంలోని 572, బొండపల్లి 632, గంట్యాడ 682, జామి మండలంలోని 12 గ్రామాలకు సంబంధించి 185 మంది కొత్తగా ఓటుహక్కు హక్కు కోసం దరఖాస్తులు అందజేశారని చెప్పారు.

అసంపూర్తి పనులతో క్రీడలకు అడ్డంకి

● సమీపిస్తున్న ఆగస్టు 15.. అధ్వానంగా మైదానాలు
● వీలుకాని క్రీడా పోటీలు ● విద్యార్థుల ఆందోళన

గజపతినగరం రూరల్: విద్యార్థులకు విద్యతో పాటు క్రీడా రంగాల్లో మంచి నైపుణ్యం పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా మండలంలోని నాలుగు హైస్కూళ్లలో క్రీడా మైదానాల్లో అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. ఈపనుల్లో జాప్యం తీవ్ర జాప్యం చోటుచేసుకుంటుంది. కొద్దిరోజులుగా కురుస్తున్న వర్షాలతో అరకొరగా పూర్తయిన పనులతో క్రీడా మైదానాలు మరింత అధ్వానంగా మారాయి. అభివృద్ధి పనులకు సంబంధించి గ్రావెల్, ఇసుక వేసి వదిలేశారు. దీంతో వర్షాలకు క్రీడామైదానాలు బురదమయమయ్యాయి. ఆటలు ఆడుకునేందుకు వీలుకాకపోవడంతో విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని జూన్‌లో గంగచోళ్లపెంట, మరుపల్లి, గజపతినగరం బాలుర హైస్కూళ్లు, లోగిస హైస్కూల్‌లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ క్రీడా కోర్టుల అభివృద్ధికి ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరయ్యాయి. ఒక్కో మైదానానికి రూ. 2. 80లక్షలతో పూర్తికి చర్యలు తీసుకున్నారు. జూన్‌నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశాలున్నాయి. మెటీరియల్ రూ.1.80లక్షలు, కూలీలతో పనులు చేపట్టేందుకు రూ. లక్ష ఖర్చుచేయాలి. అయితే, కాంట్రాక్టర్లకు అప్పగించడంతో గంగచోళ్లపెంటలో ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. మరుపల్లి కొంతమేర పూర్తయ్యాయి. గజపతినగరం, లోగిసలో అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం వస్తోంది. క్రీడా మైదానాల అభివృద్ధి పనులు జరగక పోవడంతో విద్యార్థులు తీవ్ర ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. యథావిధిగా క్రీడా మైదానాలు ఉన్నా ఆటల పోటీలు జరిగేవని విద్యార్థులు అంటున్నారు. ఇప్పుడు అభివృద్ధి పేరిట మట్టివేసి బురదమయం చేశారని పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు అంటున్నారు. రెండు రోజులే సమయం ఉండడంతో పనులపై ఆయా గ్రామాల విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.


గజపతినగరం బాలుర హైస్కూల్‌లో అసంపూర్తిగా ఉన్న మైదానం


గంగచోళ్లపెంట ఆరుబయట ఆటలాడుతున్న విద్యార్థులు

పనులు పూర్తికి చర్యలు

క్రీడా మైదానాల అభివృద్ధి పనుల్లో జాప్యం మాట వాస్తవమే. మరుపల్లిలో పనులు పూర్తి కావచ్చాయి. లోగిస, గజపతినగరంల్లో రెండు రోజుల్లో పనులు పూర్తి చేయనున్నాం. గంగచోళ్ల పెంట హైస్కూలులో వ్యాయామ ఉపాధ్యాయుడు లాంగ్ లీవ్‌లో ఉన్నందున పనులు ప్రారంభించలేదు. రెండు రోజుల కిందట కొత్తగా పీడీ వచ్చారు. అక్కడ కూడా త్వరగా పనులు చేపడతాం.

- కృష్ణవేణి, ఏపీవో

అందరి భాగస్వామ్యంతో స్వచ్ఛ భారత్


ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీదేవి

గజపతినగరం రూరల్: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములుకావాలని ఎంపీ పీ గంట్యాడ శ్రీదేవి కోరారు. స్వచ్ఛ భారత్ వారోత్సవాలు సందర్భంగా బుధవారం ఎంపీడీవో కార్యాలయనుంచి వీధుల్లో ర్యాలీ చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహితంగా గ్రామాలను తీర్చిదిద్దాలని ఆమె కోరారు. ప్రతీ ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించాలని పిలుపునిచ్చారు. బహి రంగ మలవిసర్జనతో ఎన్నో అనారోగ్య సమస్యలు ఎదురవుతాయని అన్నారు. మరుగుదొడ్డి నిర్మాణాలకు ప్రభుత్వం నగదు ప్రోత్సాహమందిస్తుందన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆశాదేవి మాట్లాడుతూ మూడు విడతలుగా మండలంలో ఓడీఎఫ్ గ్రామాలను ఎంపిక చేశామన్నారు. ఈ గ్రామాల్లో శతశాతం మరుగుదొడ్ల నిర్మాణాల పూర్తికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి. శేషగిరిరావు, ఎంపీడీవో కృష్ణవేణి, వెలుగు ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై అవగాహన


పీహెచ్‌సీలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గజపతినగరం రూరల్: ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల పనితీరు, విధి విధానాలపై మరుపల్లిలోని ఏపీ మోడల్ స్కూలు విద్యార్థినులకు ప్రత్యేక అధికారి ఎం. ప్రసన్నలక్ష్మి బుధవారం అవగాహన కల్పించారు. స్థానిక ఆసుపత్రిలో ఆసుపత్రిలో వైద్యుల సేవలు , పరికరాల పనితీరు తదితర అంశాలను వివరించారు.విద్యార్థినులకు విద్యతో పాటు ఇతర సామాజిక అంశాలపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామని ఆమె చెప్పారు. కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయిని టి.సునీత, హెల్త్‌కేర్ ఉద్యోగిని సూర్యకుమారి పాల్గొన్నారు.

నారు రక్షణకు సూచనలు


మాట్లాడుతున్న ఏవో హర్షలత

గంట్యాడ:మండలంలోని సిరిపురం, రావివలస గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి గ్రేష్ హర్షలత రైతులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వర్ష భావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో వరి నారును రక్షించుకునేందుకు రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆధునిక పద్ధతిలో సాగు చేయాలని కోరారు. డ్రమ్ము సీడర్ విధానం, శ్రీ వరి సాగుపై అవగాహన కల్పించారు. జింక్ వాడుకోవాలన్నారు. సిరిపురం గ్రామంలోని ఈవోపీఆర్‌డి సుజాత కూడా పాల్గొన్నారు.

జిన్నాంలో తెరవని ఆరోగ్య ఉపకేంద్రం

జిన్నాం (గజపతినగరంరూరల్): జిన్నాం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం ద్వారా సక్రమంగా వైద్య సేవలందడంలేదని, ఎప్పుడు తాళాలు వేసి ఉంటుందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వర్షాకాలం కావడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఆరోగ్య ఉప కేంద్రాల్లో వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలి. కానీ, జిన్నాంలో ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంపై పలువురు రోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన జి. ఆదిలక్ష్మి ప్రస్తుతం జ్వరంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అలాగే గ్రామంలో చిన్న, చిన్న జ్వరాలు వచ్చినా వైద్య సిబ్బంది అందుబాటులో ఉండడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


మూతపడి ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం

లాకౌట్ ఎత్తివేయండి

● ఉమా జూట్‌మిల్లు కార్మికుల వినతి

కొత్తవలస : అర్ధానపాలెంలోని ఉమా జూట్ ప్రొడక్స్ మిల్లును వెంటనే తెరవాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈనెల 12నుంచి సీతంపేటలోని ఉమా జూట్ అండ్ ట్వైన్స్ మిల్లులో ఉత్పత్తి ప్రారంభిస్తున్నందున... ఈ మిల్లును కూడా వెంటనే తెరిచి తమకు పని కల్పించాలని వారు కోరారు. ఒకే యాజమాన్యానికి చెందిన ఈ మిల్లుల్లో ఒకటి తెరిచి, మరొకటి మూసివేసి ఉంచడం సరికాదన్నారు. ఇదిలా ఉంటే ఈ ఈ మిల్లు కార్మికులు ఇప్పూను వదిలేస్తే లాకౌట్ ఎత్తివేతకు సిద్ధమేనని యాజమాన్యం సంకేతాలు ఇచ్చినట్టు తెలిసింది. దీంతో కార్మికులు ఇప్పూలో కొనసాగాలా? వదిలి బైటకు రావాలా? అనే విషయమై తేల్చుకోలేకపోతున్నారు.

ఎంఆర్ టీకా.. చిన్నారికి సిరా చుక్క

● ఓటు నమోదులా గుర్తింపు
● జోరుగా వ్యాక్సినేషన్

సాలూరు రూరల్: ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించిన వారికి సిరా చుక్క వేస్తుంటారు. ఆ వ్యక్తి మళ్లీ వచ్చి ఓటు వేయకుండా.. ప్రస్తుతం ఎంఆర్ టీకా వేసిన విద్యార్థులకు సైతం ఇలా సిరా చుక్క వేస్తున్నారు. జిల్లాలో ఈ నెల ఒకటి నుంచి ఎంఆర్ (మీజిల్స్ రూబెల్లా టీకా) వ్యాక్సిన్ కార్యక్రమం జరుగుతున్నది. పది నెలల నుంచి15 ఏళ్ల వారికి ఈ టీకా వేస్తున్నారు. తొలి విడతగా జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 11 వరకు పాఠశాలల్లో వేయనున్నారు. తర్వాత గ్రామాల్లో టీకా కార్యక్రమం నిర్వహిస్తారు. పాఠశాలల్లో వేసిన వారికి మళ్లీ ఈ టీకా వేయనవసరం లేదు. అయితే గ్రామాల్లో విద్యార్థి ఉన్నప్పుడు టీకా వేసినట్టు గుర్తించడానికి ఎన్నికల్లో ఓటరుకు వేసినట్టు సిరా చుక్కను ఎంచుకున్నారు. ఈ సిరా చుక్కను చిన్నారి బొటన వేలిపై వేస్తున్నారు. సాలూరు మండలం దాగరవలస తదితర గ్రామాల్లో, పాచిపెంట మండలం పనసలపాడు, చాకిరేవువలస తదితర గ్రామాల్లో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం జరిగింది. అనంతరం దానిపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. రెండో విడతగా గ్రామాలకు వెళ్లినపుడు ప్రస్తుతం టీకా వేసిన వారిని గుర్తించడానికి వీలుగా ఇలా సిరా చుక్కను వేస్తున్నామని వారు తెలిపారు.


పనసలపాడులో టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది , (ఇన్‌సెట్లో) సిరా మార్క్..

ఖైనీ, గుట్కాలపై సమర భేరి

గుమ్మలక్ష్మీపురం: మండలంలో ఖైనీలు, గుట్కాలపై ఎల్విన్‌పేట పోలీసులు సమర భేరీ మోగించారు. ఎల్విన్‌పేట ఎస్‌ఐ కిరణ్‌కుమార్ నాయకుడు ఖైనీ, గుట్కాలు అమ్మితే చర్యలు తప్పవని గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ గోడ పత్రికలను వ్యాపారుల సమక్షంలో విడుదల చేశారు. ఇటీవల పోలీసులు దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. వ్యాపారులకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.


గోడ పత్రికను విడుదల చేస్తున్న పోలీసులు

శిథిలమైన చెక్ డ్యాంలు

ఏజెన్సీలో చెక్‌డ్యాంలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు ఇబ్బందులు మొదలయాయి. గత ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాలు చెక్‌డ్యాంల ద్వారా సాగు చేసేవారు. వాటిని ప్రభుత్వం రక్షిస్తూ వస్తుండేది. ఇప్పుడు వాటి నిర్వహణకు నిధులు లేకపోవడంతో అవి మూలకు చేరాయి. దీనితో వాటి పై ఆధారపడిని రైతులు లబోదిబోమంటు న్నారు. ఎన్నడూ లేని పరిస్థితి దాపురించిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ నాయకులెవరూ వీటి గురించి పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.

(కురుపాం రూరల్)

మండలంలోని అన్ని చెక్‌డ్యాంలు నిర్వహణ లోపంతో కునారిల్లుతున్నాయి. గతంలో ఐటీడీఏ, స్పెషల్ మైనర్ ఇరిగేషన్, అటవీశాఖ, జట్టు ఇలా పలు ఏజెన్సీల ఆధ్వర్యంలో చెక్‌డ్యాములు నిర్మించారు. అ

● వేలాది ఎకరాల పంటకు నష్టం

ప్పట్లో తక్కువ పెట్టుబడితో గిరిజనులకు చెందిన వేలాది ఎకరాలకు సాగునీరు అందింది. గిరిజనులు సైతం కాలువలను శ్రమదానంతో త్రవ్వుకుని, బాగుచేసుకుని సాగునీరు పొలాలకు మళ్లించేవారు. కొన్నాళ్ల పాటు పొలాలకు సక్రమంగా నీరందింది. ఆ తరువాత చెక్‌డ్యాములు శిథిలావస్థకు చేరుకున్నాయి. వాటి నిర్వహణకు తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు రాకపోవడంతో నేడు మండలంలో వందలాది చెక్‌డ్యాముల కింద ఉన్న వేలాది యకరాల భూములకు సాగునీరు అందడం లేదు. కిచ్చాడలో గుమ్మడిగెడ్డపై నిర్మించిన చెక్‌డ్యాము ద్వారా 250 ఎకరాలకు సాగునీరు పుష్కలంగా అందేది. వరదలకు చెక్‌డ్యాము వద్ద పూడిక పేరుకుపోయింది. దీనిని తొలగించ కపోవడంతో చెక్‌డ్యాము వద్ద నీటి నిల్వ సామర్థ్యం తగ్గి ఆయకట్టుకు నీరందడం లేదు. రైతులు శ్రమదానం చేసి చెక్‌డ్యాము నుంచి గెడ్డలోని నీరు వెళ్లే చోట మట్టి పెళ్లలు పెట్టుకుని, కాలువలకు నీరుమళ్లేచోట పూడికలు తీసి పొలాలకు నీరు మళ్లించుకుం టున్నారు.


కిచ్చాడలో నిర్వహణకు నోచుకోని చెక్‌డ్యాము

ఎంతోచేస్తామని వాగ్దానాలు చేసి గద్దెనెక్కి న నాయకులు కనీసం రైతులను కూడా పట్టించుకో వడంలేదని వాపోతున్నారు. వేలాది ఎకరాలు బీడు వారే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగుదేశం నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించి నప్పుడు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నా రని తరువాత కనీసం పట్టించుకోవడం లేదని గిరిజన నాయకులు ఆరోపిస్తున్నారు. చెక్‌డ్యామును నమ్ముకు ని ఆయకట్టు పరిధిలోని వాణిజ్య పంటలను సాగుచేస్తు న్న రైతులు నీటి కోసం చాలా ఇబ్బందులు పడు తున్నారు. తక్షణం చెక్‌డ్యాము నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

విమర్శించే ముందు నిజాలు తెలుసుకోండి

సీమనాయుడువలస (జియ్యమ్మవలస): ఎవరినైనా ప్రతి విమర్శ చేసే ముందు నిజాలు తెలుసుకుని విమర్శిస్తే మంచిదని జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు ఆగూరు వైకుంఠరావు, మండలాధ్యక్షుడు కెంగువ వెంకటనాయుడు ఎమ్మెల్సీ శత్రుచర్ల విజయరామరాజు ముఖ్య అనుచరులకు సూచించారు. బుధవారం వీరు సీమనాయుడువలస కూడలిలో విలేఖరులతో మాట్లాడారు. ప్రొటోకాల్, గౌరవ మర్యాదలు బీజేపీ జాతీయ ఎస్టీ మోర్చా కార్యదర్శి జయరాజుకు తెలుసన్నారు. వీరి మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందని మండిపడ్డారు. ప్రజలచేత ఎన్నుకోబడిన వారు వారి పరిధిలో ఉంటారే తప్ప వేరొకరి పరిధిలోకి వెళ్లరనే విషయం గుర్తించుకోవాలన్నారు. ప్రొటోకాల్ ప్రకారమే అయితే బుధవారం నిర్వహించిన గిరిజనోత్సవాలకు జిల్లాలో ఉన్న ఎమ్మెల్సీలందరి పేర్లు ఆహ్వాన పత్రికలో పొందుపరిచి శత్రుచర్ల విజయరామరాజు పేరు ఎందుకు పొందుపరచలేదో చెప్పాలన్నారు. ఆయన శ్రీకాకుళం జిల్లాలో ఎన్నుకోబడ్డారనేది గ్రహించాలన్నారు. ఇలాంటి విషయాలు తెలుసుకుని ప్రతి విమర్శ చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నడు కూరు ధూళికేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి టొంప శ్రీనివాసరావు, మండల కార్యదర్శి గిరిజాల కృష్ణ పాల్గొన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న నాయకులు

డ్రమ్ సీడర్ విధానంపై రైతులకు శిక్షణ

చెక్కవలస (కొమరాడ): డ్రమ్ సీడర్ ద్వారా వరి సాగుపై మండల వ్యవసాయాధికారి విజయభారతి రైతులకు శిక్షణ నిర్వహించారు. బుధవారం నాగావళి నది ఆవల ఉన్న పాలెం పంచాయతీ చెక్కవలసలో నాట్లు వేసిన పంట పొలంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ విధానం ద్వారా నాట్లు వేస్తే పంట పది రోజులు ముందుగా కోతకకు వస్తుందన్నారు. తక్కువ పెట్టుబడితో పంట సాగుకు అనుకూలమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.


డ్రమ్ సీడర్‌తో నాట్లు పై శిక్షణ ఇస్తున్న ఏవో విజయభారతి

మరుగుదొడ్లపై దృష్టి సారించండి

గరుగుబిల్లి: మూడవ విడతలో ఎంపిక చేసిన పంచాయతీల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో జి.పార్వతి అన్నారు. బుధవారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిక చేసిన పంచాయతీల్లో మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీవో టి.రామకృష్ణనాయుడు, ఈసీలు వైఆర్‌డీ ప్రసాద్, వి.శంకరరావు, టీఏలు పోలారావు, వెంకటరమణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో పార్వతి

విద్యుత్ స్తంభాలకు జియోట్యాగింగ్

గొట్టివలస (గరుగుబిల్లి): గ్రామాల్లో గతంలో ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు జియో ట్యాగింగ్ చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించడంతో ఉపాధి సిబ్బంది ఈ పనిలో నిగమ్నమయ్యారు. పంచాయతీరాజ్ కమిషనర్ గ్రామ పరిధిలో విద్యుత్ స్తంభాలను సర్వే చేయడంతో పాటు జియోట్యాగింగ్ చేసి ప్రత్యేక యాప్‌లో సమగ్ర సమాచారాన్ని అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

ఆదివాసీ సమస్యలపై స్పందించని ప్రభుత్వాలు

● ఆదివాసీ దినోత్సవంలో గిరిజన నాయకులు

గుమ్మలక్ష్మీపురం: ఆదివాసీల సమస్యలపై ప్రభుత్వాలు స్పందించడం లేదని ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోలక లక్ష్మణమూర్తి ఆరోపించారు. ఇక్కడ ఆదివాసీ దినోత్సవంలో వక్తలు మాట్లాడారు. ఐటీడీఏలు ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్నా రహదారులు, ఇతర మౌలిక వసతులు లేని గ్రామాలు వందల్లో ఉన్నాయన్నారు. గిరిజన ప్రజలకు వైద్యం అందక మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ప్రతి ఐటీడీఏ పరిధిలో గిరిజన మ్యూజియం ఏర్పాటు చేయాలన్నారు. విజయనగరం జిల్లాలో గిరిజన విశ్వవిద్యాలయం త్వరితగతిన ఏర్పాటు చేయాలన్నారు. 1/70, అటవీ హక్కుల చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా గిరిజన సంఘం నాయకులు


ఆదివాసీ దినోత్సవ ర్యాలీలో గిరిజన నాయకులు

మండంగి రమణ మాట్లాడుతూ గిరిజనులకు పక్కా ఇళ్ల మంజూరు కావడం లేదని, పథకాల అమలులో అవినీతి పెరిగిపోయిందని ఆరోపించారు. పార్వతీపురం డివిజన్ గిరిజన సంఘం నాయకుడు అవినాష్ ప్రసంగిస్తూ దేశం మొత్తంపై గిరిజన ప్రాంతాల్లో 6వ షెడ్యూల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎంఈవో శంకరరావు, గిరిజన సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గిరిజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

టీకా వేయించుకోండి

శివిని (కొమరాడ): 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు ఉన్న పిల్లలకు ఎంఆర్ టీకా వెయ్యడానికి చర్యలు తీసుకుంటున్నట్టు కొమరాడ పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ పల్ల శంకరరావు అన్నారు. శుక్రవారం శివినిలోని సన్ రే పాఠశాలలో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు బోటు అప్పలరసయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

కలిసి ఉంటే కలదు సుఖం

తోటపల్లి (గరుగుబిల్లి): తోటపల్లి జట్టు ప్రకృతి ఆదిదేవోభవన కార్యాలయంలో బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జట్టు సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ డొల్లు పారినాయుడు ఆదితల్లి విగ్రహానికి పూలమాల వేసి ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల మ


ఆదితల్లి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

తాలకు తావులేకుండా కలిసిమెలిసి జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంకేవీఎస్పీ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ మార్కొండ నూకంనాయుడు, మీభూమి, అన్నపూర్ణ ఉత్తన్నలు సీతఁవోలు మద్రావు శ్రీనివాసరావు, పి.మురళీ, గొల్లు మురళీమోహన్, అన్నపూర్ణమ్మ, ప్రబోధ్, సునీల్‌పాల్గొన్నారు.

రస్తాకుంటుబాయిలో

రస్తాకుంటుబాయి (కురుపాం రూరల్): ఆదివాసీ దినోత్సవం బుధవారం రస్తాకుంటుబాయి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఆర్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బడి పిల్లలకు గిరిజన వేషధారణ వేయించారు. గిరిజనులు వినియోగించే పలురకాల పరికరాలు, చిరుధాన్యాలు పిల్లలకు చూపించారు. నేటి బాలలే రేపటి గిరిజన సంప్రదాయాలకు ప్రతినిధులు అని ఆర్ట్ సంస్థ ప్రతినిధి షేక్ గౌస్, ప్రధానోపాధ్యాయుడు సింహాచలం అన్నారు.


రస్తాకుంటుబాయిలో ఆదివాసీ దినోత్సవం

మరుగుదొడ్లు నాణ్యతతో ఉండాలి

నాగూరు (గరుగుబిల్లి): గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు నాణ్యతతో ఉండేలా దృష్టి సారించాలని ఉపాధి ఈసీ వైఆర్‌డీ ప్రసాద్ అన్నారు. బుధవారం నాగూరులో మరుగుదొడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధిలో క్రీడా మైదానాలు, శ్మశాన వాటికలు పనులు వేగవంతం చేస్తున్నామన్నారు. రావివలస, గరుగుబిల్లి, కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మైదానాలు అభివృద్ధికి ఒక్కొక్క రూ. 4.50 లక్షలు, శ్మశాన వాటికలకు రూ. 8.50 లక్షలు చొప్పున ఉపాధి నిధులు మంజూరయ్యాయన్నారు. 21 పంచాయతీల్లో పనులు ప్రారంభమయ్యాయన్నారు. అలాగే 20 ఎకరాలకు పైగా పండ్ల తోటలు పెంపకంపై ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. ఉపాధి పనుల్లో లోపాలు ఉంటే చెల్లింపులు నిలిపి వేస్తామన్నారు.


మరుగుదొడ్ల ను పరిశీలిస్తున్న దృశ్యం

వర్షంతో రైతుల్లో ఊరట

గరుగుబిల్లి: మండలంలో బుధవారం కురిసిన వర్షంతో రైతుల్లో ఊరట కనిపించింది. కొద్ది రోజులగా వర్షాలు లేక వరి ఉబాలు కాలేదు. నీటి సౌకర్యం లేక నారుమళ్ల ఎండిపోయాయి. నాగావళికి ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ఉబాలు పూర్తయినా సాగునీటి సౌకర్యం లేని ప్రాంతాల్లోని రైతులు ఆందోళనలో ఉన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షంతో కొంత ఉపయోగం ఉంటుంది. మండలంలో 6,005 హెక్టార్లకు గాను, ప్రస్తుతం వరి ఉడుపులు, ఎదలు మొత్తంపై సుమారు 2100 హెక్టార్లలో సాగు అయ్యింది. వర్షాలు కురిసిన పక్షంలో ఉబాలు కాని పొలాలు పూర్తయ్యే అవకాశం ఉంటుంది. ఇప్పటికే వరి నాట్లు సమయం అయిపోయింది.

ఆంధ్రజ్యోతి
4
గురువారం 10 ఆగస్టు 2017
నెల్లిమర్ల
నెల్లిమర్ల । డెంకాడ । భోగాపురం । పూసపాటిరేగ

మరుగుదొడ్లు నిర్మించుకోండి

నెల్లిమర్ల: ప్రతి ఇంటివారు వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని గ్రామస్థాయి అధికారులన్నారు. ఓడీఎఫ్ గ్రామమైన కొండగుంపాంలో గ్రామ కార్యదర్శి శారదతో పాటు పలువురు అధికారులు బుధవారం ఇంటింటికి వెళ్ళి అవగాహన కల్పించారు. సంపూర్ణ పారిశుధ్యం సాధించాలంటే మరుగుదొడ్లు అవసరం ఉందన్నారు. బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల 80 శాతం రోగాలు సంక్రమిస్తున్నాయని దీన్ని ప్రజలు గ్రహించాలన్నారు. అలాగే ఇప్పటి వరకు నిర్మించుకున్న వాళ్ళు తప్పనిసరిగా ఉపయోగించాలని స్వచ్ఛగ్రామం కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బందితో పాటు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థినుల ఆరోగ్యంపై ఆరా

గురుకుల పాఠశాలను పరిశీలించిన డీఎంహెచ్‌వో



పాఠశాల సిబ్బందితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మజ

నెల్లిమర్ల: స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పద్మజ బుధవారం సందర్శించారు. విద్యార్థినులతో మాట్లాడి పాఠశాలలో అందుతున్న వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా ? లేదా? అనే విషయంపై అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థినుల ఆరోగ్యం పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు కూడా అప్రమత్తంగా ఉండి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహారం తీసుకునే ముందు, తీసుకున్న తర్వాత చేతులను శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌తోనూ, సిబ్బందితోనూ కూడా కొద్దిసేపు మాట్లాడారు.

సతివాడ పాఠశాలకు ఇనుప గేటు ఏర్పాటు

ఎస్ఎంసీ చైర్మన్ కోరాడ సీత

నెల్లిమర్ల: మండలంలోని సతివాడ ప్రాథమిక పాఠశాలకు ప్రధాన గేటు ఏర్పాటు చేసినట్టు పాఠశాల పర్యవేక్షక కమిటి చైర్మన్ కోరాడ సీత చెప్పారు. ఈ పాఠశాలకు పదేళ్లుగా గేటు లేకపోవడంతో కుక్కలు, పందులు, పశువులు పాఠశాల ఆవరణలోనికి ప్రవేశించి పాఠశాలను పాడుచేసేవని చెప్పారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు రూ.35 వేల తో ఇనుప గేటును ఏర్పాటు చేశామని తెలిపారు. దీనికి సర్పంచ్ ఆల్తి కాంతమ్మ, గ్రామ పెద్దలు కూడా సహకరించారన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు గ్రామ పెద్దల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు.



పాఠశాలకు ఏర్పాటుచేసిన ఇనుప గేటు

విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు

నెల్లిమర్ల: మండలంలోని సతివాడ ఆదర్శ పాఠశాలలోని విద్యార్థులకు నేత్ర వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. విజయనగరానికి చెందిన పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సుమారు 400 విద్యార్థులకు నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు ఎప్పటికప్పుడు నేత్ర వైద్య పరీక్షలు చేయించుకుంటే లోపాలను తొలి దశలోనే గుర్తించవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రుణాల లబ్ధిదారుల ఎంపిక

పూసపాటిరేగ: ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న రుణాలకుగాను బుధవారం ఎంపికలను నిర్వహించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, తదితర అర్హులకు రుణాలకుగాను ఆరు బ్యాంకుల పరిధిలోగల ధరఖాస్తు దారులకు ఎంపిక ప్రక్రియను నిర్వహించారు. మొత్తం 1463 మందికి ఎంపిక ప్రక్రియను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జ్ ఎంపీడీవో నారాయణరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. నేడు మరో మూడు బ్యాంకుల పరిధిలో దరఖాస్తుదారులకు ఎంపికను చేయనున్నారు. బుధవారం జరిగిన ఎంపిక ప్రక్రియకు ఇంకా సమాచారం అందక చాలా మంది దరఖాస్తుదారులు ఈ కార్యక్రమానికి హాజరుకాలేకపోయారు.



దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

అంకిత భావంతో పనిచేయండి

డిప్యూటీ డీఈవో సత్యనారాయణమూర్తి

నెల్లిమర్ల: ఉపాధ్యాయ వృత్తి వరం లాంటిదని అంకిత భావంతో పనిచేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పార్వతీపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎస్.సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం ఉన్నత పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయులకు బుధవారం నిర్వహించిన వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవ ప్రదమైనదని సమాజం భావిస్తుందన్నారు. నిబద్ధతతో పని చేసి అందరి నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్ళినా సమష్టికృషితో లక్ష్యాన్ని చేధించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులతో స్నేహభావంగా ఉంటూ వారికి అర్థమైన రీతిలో విద్యా బోధన చేయాలన్నారు.

సమష్టిగా పనిచేసి ప్రభుత్వ పాఠశాలల పనితీరును మరింత మెరుగు పర్చాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల అభ్యున్నతికి కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలను పలువురు కొనియాడి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అంబళ్ళ కృష్ణారావు, హెచ్‌ఎం తవిటినాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

వరిలో డ్రమ్ సీడర్ పద్ధతిపై అవగాహన

డెంకాడ: వరి సాగులో డ్రమ్ సీడర్ పద్ధతిలో వ్యవసాయం చేయడం వల్ల వలప ఖర్చు తక్కుతుందని, అలాగే దిగుబడి అధికంగా వస్తుందని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ ఆశాదేవి తెలిపారు. మండలం శింగవరం గ్రామంలో ఆత్మ సౌజన్యంతో బుధవారం నిర్వహించిన వరిలో డ్రమ్ సీడర్ పద్ధతిపై అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కలుపు నివారణ నియంత్రణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అలాగే విజయనగరం ఏడీఏ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆత్మలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖలైన ఉద్యానవన శాఖ పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ, మత్స్యశాఖలపై రైతులకు జిల్లా కేంద్రంలో శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. అలాగే ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు లక్ష్మణ్ శ్రీనివాస్ మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతిలో యాజమాన్య పద్ధతులు మెలకువలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి హరికృష్ణ, వ్యవసాయ విస్తరణ అధికారులు బి.రామకోటి, భాను, ఆత్మ ఏడీఎం షర్మిల, రైతులు పాల్గొన్నారు.



రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఆత్మ పీడీ ఆశాదేవి

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

భోగాపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశం భవనంలో బుధవారం నిర్వహించాల్సిన మండల సర్వసభ్య సమావేశం, కోరం చాలక అధ్యక్షుడు కర్రోతు బంగార్రాజు అంగీకారం మేరకు వాయిదా వేస్తున్నట్టు ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజ తెలిపారు. మండల సర్వసభ్య సమావేశానికి సంబంధించి 16 మంది ఎంపీటీసీలకు గాను ఎంపీపీ కర్రోతు బంగార్రాజు, రావాడ, కవులవాడ, ముక్కాం, చేపలకంచేరుకు చెందిన అప్రభుక్త సూర్యనారాయణ, పైల బంగారమ్మ, గనగళ్ల ఎల్లమ్మ, నీలాపు సూర్యలక్ష్మి హాజరయ్యారు. సమావేశం ప్రారంభించి సుమారు గంట సమయం దాటినా సభ్యులు రాకపోవడంతో కోరం చాలక సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. అలాగె 16 మంది ఎంపీటీసీల్లో ఆరుగురు వస్తే కోరం సరిపోతుందని దీంతో సమావేశం జరిపించోచ్చుని, బిల్లులు కూడా పాస్ చేయోచ్చని ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజ తెలిపారు. తర్వాత మండల సర్వసభ్య సమావేశం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. దీంతో మండల సమావేశానికి హాజరైన జడ్పీటీసీ పడాల రాజేశ్వరి, అధికారులు వెనుతిరిగారు.



మండల సమావేశం వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న ఎంపీడీవో

'ప్రతి విషయం ఎంపీటీసీలకు వివరించండి'

భోగాపురం: మండల పరిషత్ ద్వారా జరుగుతున్న అన్ని విషయాలు ఎంపీటీసీలందరికీ క్షుణ్ణంగా తెలియజేయాలని, ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవద్దని వైసీపీ నాయకులు పి.సురేష్‌బాబు, ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, కాకర్లపూడి శ్రీనివాసరాజు ఎంపీడీవో ఎచ్చెర్ల పద్మజకు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలో మండల పరిషత్ ద్వారా జరుగుతున్న ఏ విషయాలు ఎంపీటీసీలకు చెప్పడం, చర్చించడం జరగడం లేదన్నారు. ఇకపై ఆ విధానం మానుకోవాలన్నారు. దీనిపై ఎంపీడీవో మాట్లాడుతూ అన్ని విషయాలు ఎంపీటీసీల అంగీకారంతో జరుగుతున్నాయని, వారు అంగీకరిస్తున్నట్టు సంతకాలు కూడా చేస్తున్నారని చెప్పారు.

ప్రతిభ చూపిన వారికి ఘనంగా సన్మానం

పార్వతీపురం: ఆదివాసీ దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో రాణించిన గిరిజనులను ఘనంగా సన్మానించారు. బుధవారం మంత్రి రంగారావు తదితరుల చేతులమీదుగా రాజకీయాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో రాణించిన గిరిజనులను ఘనంగా సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజు, ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

రాయితీ రుణాలను వినియోగించుకోండి

ఎంపీపీ కంది చంద్రశేఖర్



డెంకాడలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

డెంకాడ: మండల కార్యాలయంలో బుధవారం ఉదయం 10 గంటల నుంచి బీసి, ఎస్సీ, కాపు, మైనారిటీలు సుమారు 132 మంది నిరుద్యోగ యువతి, యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు.ఎంపీపీ కంది చంద్రశేఖర్, జెడ్పీటీసీ సభ్యుడు పతివాడ అప్పలనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డెంకాడ ఎస్‌బీఐ మేనేజర్ వి.శ్రీదేవి, గ్రామీణవికాస్ బ్యాంక్ మేనేజర్ దిలీప్ శుక్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ కంది చంద్రశేఖర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతి, యువకుల స్వయం ఉపాధికి ప్రభుత్వం అందిస్తున్న రాయితీ రుణాలను సంక్రమంగా వినియోగించుకోవాలన్నారు. అలాగే క్రమం తప్పకుండా బ్యాంక్ వాయిదాలను చెల్లించి దీని ద్వారా ఉపాధిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగ యువతి యువకులు హాజరయ్యారు.

రామచంద్రపేటకు రహదారి కష్టాలు

భోగాపురం: మండలం రామచంద్రపేట గ్రామ ప్రజలకు రహదారి కష్టాలు తప్పడంలేదు. ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి రామచంద్రపేట వెళ్లాలంటే ఇబ్బందులు పడాల్సిందే. రహదారి పూర్తిగా గోతులమయమై రాళ్లు తేలాయి. దీంతో బాటసారులు నడవాలంటే కష్టతరంగా ఉంది. అలాగే ఆటోలు, ద్విచక్రవాహనాలు తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్తున్నా పదేపదే మరమ్మతులకు గురవుతున్నాయి. ఈ రహదారి పూర్తిగా శిథిలమవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతూ తప్పనిసరి పరిస్థితుల్లో రాక పోకలు సాగిస్తున్నారు. అదే రహదారిలో నిరంతరం అధికంగా క్వారీ లారీలు రాకపోకలు సాగిస్తుండడంతో రహదారి పూర్తిగా ఛిత్రమైంది ఈ విషయమై నాయకులకు మొరపెట్టుకున్నా ఫలితం కానరావడం లేదని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రహదారి కష్టాలు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర : నక్షత్రం
శ్రీనివాస : గౌతమ్‌నంద

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ : నక్షత్రం

భోగాపురం

శ్రీగోపాలకృష్ణ : నక్షత్రం


హైజంప్ చేస్తున్న విద్యార్థి

క్రీడల్లో విద్యార్థుల సత్తా

శృంగవరపుకోట రూరల్ : ధర్మవరం ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పంద్రాగస్టు క్రీడా పోటీల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు. బుధవారం నిర్వహించిన లాంగ్‌జంప్, హైజంప్, 100 మీటర్ల రన్నింగ్, కబడ్డీ పోటీల్లో నువ్వా..నేనా అన్నట్టు తలపడ్డారు. పీఈటీ శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను తిలకించేందుకు స్థానికులు అధికంగా తరలివచ్చారు.


తహసీల్దార్ కార్యాలయ ఆవరణ శుభ్రపరుస్తున్న విద్యార్థులు

పచ్చదనం-పరిశుభ్రత చేపట్టిన 'కోస్టల్' విద్యార్థులు

కొత్తవలస : విద్యార్థులు తమ కార్యాలయాల ఆవరణను శుభ్రపర్చడం ఆనందదాయకమని కొత్తవలస సీఐ బి.లలిత, తహసీల్దార్ కె.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నరపాంలోని కోస్టల్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు.. పోలీసుస్టేషన్, తహసీల్దార్ కార్యాలయాల్లో పచ్చదనం-పారిశుధ్యం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వీఆర్‌కే నరసింహరాజు, ఎస్ఐలు నీలకంఠం, ప్రశాంత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కె.రవి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.గణేష్, అనూరాధ తదితరులు పాల్గొన్నారు.


కొత్తవలసలో పడుతున్న వర్షం

కొత్తవలసలో మోస్తరు వర్షం

కొత్తవలస : కొత్తవలసలో బుధవారం మధ్యాహ్నం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రంగా ఉంది. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఒక్కసారిగా వాతావరణంలో మార్పు చోటు చేసుకుని వర్షం పడింది. రెండురోజులకొకసారి పడుతున్న ఈ వర్షాలు వరి నార్లు బతికించుకోవడానికి మాత్రమే ఉపయోగపడతాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. భారీ వర్షాలు లేక ఇప్పటివరకు ఎక్కడా వరి నాట్లు మొదలు కాలేదన్నారు.

'ధర్మవరం పంచాయతీని పట్టించుకోండి'

శృంగవరపుకోట రూరల్: ధర్మవరం పంచాయతీలో పాలన పడకేసినా.. అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని గ్రామానికి చెందిన స.హ. చట్టం ఉద్యమకర్త కొప్పాక లక్ష్మణరావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కొన్నేళ్లుగా ఈ పంచాయతీకి ఐదుగురు ఈవోలు వచ్చి..వెళ్లారు తప్ప ప్రజలకు ఉపయోగపడలేదన్నారు. జనన, మరణ ధ్రువపత్రాలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుత ఇన్‌చార్జి ఈవో అందుబాటులో లేరని వాపోయారు. ఈ విషయమై కలెక్టర్‌కు లేఖ రాశామని తెలిపారు. ఆయన స్పందించి పాలన గాడిలో పెట్టాలని కోరారు.

కేంబ్రిడ్జ్‌లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

శృంగవరపుకోట : ఎస్.కోట కేంబ్రిడ్జ్ పాఠశాలలో బుధవారం ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ క్విట్‌ఇండియా దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు ఈ పోటీలను నిర్వహించామన్నారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషాలను ధరించి వారి ఔన్నత్యాన్ని చాటిచెప్పారు. ఈ పోటీల్లో డి.వంశీ (1వ తరగతి), కె.రేష్మ(2వ తరగతి), కె.భువన (ఒకటో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను సాధించారు.


విద్యార్థులతో రఘురాజు

ఐటీఐ పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

శృంగవరపుకోట : ఎస్.కోట ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్వహిస్తున్న ఐటీఐ పరీక్షలను తహసీల్దార్ ఎం.అరుణకుమారి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. అన్ని గదులకు వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థుల పరీక్ష పత్రాలను చూశారు. డిపార్ట్‌మెంట్ అబ్జర్వర్ సీహెచ్ రాజును అడిగి విద్యార్థుల హాజరు శాతం తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ విలేఖరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రం తనిఖీ చేశానన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని చెప్పారు. ఆమె వెంట రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ గౌరీశంకర్, హెచ్ఎం రెడ్డి సత్యంనాయుడు తదితరులు ఉన్నారు.

మాస్ కాపీయింగ్‌పై చర్యలు తీసుకోవాలి

ఎస్.కోట ఐటీఐ కళాశాలలో పరీక్షల సందర్భంగా జరుగుతున్న మాస్ కాపీయింగ్‌పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నేతలు ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఫీజులు దోపిడీ నియంత్రించాలని కోరారు. బీసీ బాలికల కళాశాల వసతిగృహానికి మహిళా వార్డెన్‌ను నియమించాలని కోరారు. ఈ ప్రకటన విడుదల చేసిన వారిలో ఎస్ఎఫ్ఐ ఎస్.కోట డివిజన్ అధ్యక్షుడు కె.సన్యాసిపాత్రుడు, కార్యదర్శి ఆర్.శ్రీను, సభ్యులు ఎం.శివ, ఎస్.గణపతి ఉన్నారు.


పరీక్షల తీరును పరిశీలిస్తున్న తహసీల్దార్ అరుణకుమారి

సమస్యల పరిష్కారానికి కృషి

కొత్తవలస : సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీపీ పి.రాజన్న అన్నారు. బుధవారం కొత్తవలసలోని టీడీపీ కార్యాలయంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు కొరుపోలు అప్పారావు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ పట్టణంలోని వార్డులను సందర్శించి సమస్యలు తెలుసుకునేందుకు కార్యకర్తలతో కలిసి వస్తానన్నారు. ఎర్రవానిపాలెంలో అంగన్‌వాడీ భవనానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఏడో వార్డులో మంచినీటి పథకం, రాజీవ్‌నగర్‌లో సిమెంట్ రోడ్డు, రాజపాత్రునిపాలెం నుంచి కె.కోటపాడు అప్రోచ్ రోడ్డుకు ప్రతిపాదనలు చేశారు. వీటికి ఎమ్మెల్యే లలితకుమారి, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ నిధులు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో నేతలు కొరుపోలు అప్పారావు, పి.శ్రీనివాసరావు, బి.శంకరరావు, డి.శ్రీను, యల్లపు సూరిబాబు, వల్లెపు కైలాష్, పి.సూర్య, పి.ఈశ్వరరావు, ఇ.దేముడుబాబు, కొరుపోలు సూరిబాబు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రాజన్న

లాకౌట్ ఎత్తివేయండి

● ఉమా జూట్‌మిల్లు కార్మికుల వినతి

కొత్తవలస : అర్దానపాలెంలోని ఉమా జూట్ ప్రొడక్ట్స్ మిల్లును వెంటనే తెరవాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈనెల 12నుంచి సీతంపేటలోని ఉమా జూట్ అండ్ ట్వైన్స్ మిల్లులో ఉత్పత్తి ప్రారంభిస్తున్నందున... ఈ మిల్లును కూడా వెంటనే తెరచి తమకు పని కల్పించాలని వారు కోరారు. ఒకే యాజమాన్యానికి చెందిన ఈ మిల్లుల్లో ఒకటి తెరిచి, మరొకటి మూసివేసి ఉంచడం సరికాదన్నారు. ఇదిలా ఉంటే ఈ మిల్లు కార్మికులు ఇప్పుడు వదిలేస్తే లాకౌట్ ఎత్తివేతకు సిద్ధమేనని యాజమాన్యం సంకేతాలు ఇచ్చినట్టు తెలిసింది. దీంతో కార్మికులు ఇప్పుడే కొనసాగాలా? వదిలి బైటకు రావాలా? అనే విషయమై తేల్చుకోలేక పోతున్నారు.

డ్రమ్‌సీడర్, సీడ్ డ్రిల్‌పై అవగాహన

శృంగవరపుకోట రూరల్: సంతగైరమ్మపేట, ఎస్.కోట తలారీ గ్రామాల్లో బుధవారం వ్యవసాయాధికారిణి చుక్క నీలవేణి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల రైతులకు డ్రమ్‌సీడర్, సీడ్‌డ్రిల్ పద్ధతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.


ఎస్.కోట తలారీలో పొలం పిలుస్తోంది నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారులు

యువతా.. మత్తుతో చిత్తు కావద్దు

● ఎస్.కోట న్యాయస్థానం న్యాయమూర్తి విజయ్‌గౌతమ్


మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయ్‌గౌతమ్

శృంగవరపుకోట రూరల్ : యువత మత్తుతో చిత్తు కావద్దని ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి డి.విజయ్‌గౌతమ్ అన్నారు. బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా పోతనాపల్లిలో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరూ బెల్ట్‌షాపులు నిర్వహించకుడదని ఆదేశించారు. ప్రతి తల్లిదండ్రులు తమ బిడ్డలను చక్కగా చదివించి, సమాజానికి పనికొచ్చేవిధంగా తీర్చిదిద్దాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, దీంతో అనర్థాలతో పాటు చట్టపరమైన చర్యలను ఎదుర్కొనాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సుఖ, సంతోషాలతో జీవనం సాగించాలన్నారు. అనంతరం న్యాయవాదులు వివిధ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కూనిరెడ్డి ఉమా మహేశ్వరి, తహసీల్దార్ అరుణకుమారి, ఎంపీడీవో జె.మన్మథరావు, న్యాయవాదులు నానిగిరి తులసీదాస్, మండా కామేశ్వరరావు, ప్రకాష్‌రావు, సత్యనారాయణ, సూరిదేముడు, ముక్కు అనురాధ, త్రినాథ్, డబ్ల్యూఎన్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగండి

● క్రియేటివ్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ ప్రీతి

శృంగవరపుకోట రూరల్ : దివ్యాంగులు, కుష్టు వ్యాధిగ్రస్థులు మనోవేదనకు గురి కాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని క్రియేటివ్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్ టి.ప్రీతి అన్నారు. బుధవారం ఆమె శివరామరాజుపేట, కృష్ణాపురం, కొట్టాం గ్రామాల్లో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామస్థులకు శిక్షణపై అవగాహన కల్పించారు. స్వయం ఉపాధి కోసం తమ సంస్థ ఉచిత శిక్షణ అందిస్తోందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రీతి

సినిమాలు

శృంగవరపుకోట	
శ్రీనివాస	నక్షత్రం
శ్రీవెంకటేశ్వర	ఫిదా
కొత్తవలస	
శ్రీజయ	ఫిదా
శ్రీరాజా	గౌతమ్‌నంద
శ్రీలక్ష్మీనరసింహ	వాసుకి
జామి	
జ్యోతి	గౌతమ్‌నంద

కౌలుదారులకు గుర్తింపు కార్డులు తప్పనిసరి

పాపయ్యవలస (సాలూరురూరల్): కౌలుదారులకు తప్పనిసరిగా గుర్తింపుకార్డులు పొందాలని మక్కువ వ్యవసాయశాఖ సిబ్బంది ఎం. ఆనంద్, వై.వంశీ పి లుపునిచ్చారు. బుధవారం వారు పాపయ్యవలసలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలురైతులకు అవగాహన కల్పించారు. శ్రీవరి సాగు, డ్రమ్ సీడర్‌లో నాట్లు వేయడం తదితర అంశాలను తెలిపారు. తెగుళ్ల నివారణ, సస్యరక్షణ చర్యలు వివరించారు.



రైతులతో వ్యవసాయసిబ్బంది

అవయవ దానంపై అవగాహన



మాట్లాడుతున్న వైద్యులు గణేశ్వరరావు

సాలూరు: పట్టణంలోని సత్యసాయి డిగ్రీ కాలేజీలో బుధవారం అవయవ దానంపై రోటరీక్లబ్, వికాసతరంగిణి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి హాజరైన వైద్యులు వి. గణేశ్వరరావు, శివకుమార్ మాట్లాడుతూ, రక్తదానంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడుతున్నట్లే, అవయవదానంతో ఎంతో మందికి ప్రాణబిక్ష పెట్టవచ్చునన్నారు. రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు జె. కళ్యాణ్ చక్రవర్తి, రవివర్మ, ఐ. వెంకటేశ్వరరావు, పువ్వలసిరి గోపి, వికాస తరంగిణి సభ్యులు టి. విశ్వనాథం పాల్గొన్నారు.

సేవలతోనే గుర్తింపు



డీటీ చంద్రమౌళిని సత్కరిస్తున్న తహసీల్దార్, డిపో డీలర్లు

సాలూరు: సేవలందించిన అధికారులకు తప్పనిసరిగా ప్రజల్లో గుర్తింపు ఉంటుందని తహసీల్దార్ పేడాడ జనార్దనరావు అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో పదోన్నతి, బదిలీపై వెళ్లిన వీఆర్వోలు, సీఎస్‌డీటీ చంద్రమౌళి, సర్వేయర్‌లకు రెవెన్యూ సిబ్బంది, రేషన్ డీలర్లు సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎస్‌డీటీ, ఎలక్షన్ డీటీగా చంద్రమౌళి సేవలను సిబ్బంది ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. విధి నిర్వహణలో బాధ్యతగా ప నిచేయాలని సూచించారు. వీఆర్వోల సేవలను కొనియాడారు. సీఎస్‌డీటీ చంద్రమౌళి, వీఆర్వో సంఘ జిల్లా నాయకుడు బెహరా మురళి, సర్వేయర్ చిరంజీవి, వీఆర్వోలకు సత్కరించారు. రేషన్ డిపో డీలర్ల సంఘం నాయకులు పాల్గొన్నారు.

బదిలీ టీచర్లకు సన్మానం

పాచిపెంట: బదిలీపై వెళ్లిన టీచర్లను పాచిపెంట ఎస్సీ పాఠశాలలో హెచ్‌ఎం విజయకుమార్, కోలా ఆనంద్ తదితరులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఎనిమిదేళ్లుగా పాఠశాలలో సేవలందించి బదిలీపై వెళ్లిన జీజే రత్నాకర్‌బాబు, కవిత, ఉషారాణిలను ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు, గ్రామస్తులు సన్మానించి వారి సేవలు కొనియాడారు.

అలంకారప్రాయంగా ఆరోగ్య ఉప కేంద్రాలు

● నిత్యం మూతవేసి దర్శనం ● సక్రమంగా అందని వైద్యం ● గ్రామీణుల అవస్థలు

పాచిపెంట: వైద్యసేవలు సకాలంలో అందించాలనే ఉద్దేశంతో గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ఆరోగ్య ఉపకేంద్రాలు అలంకారంగా మారుతున్నాయి.ఈ కేంద్రాలు నిత్యం మూతపడి ఉండటంతో ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కొన్నిచోట్ల నామ మాత్రంగా సేవలందిస్తున్నారు. మండలంలోని పాచిపెంట, గురువునాయుడుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 15 ఆరోగ్య ఉపకేంద్రాలున్నాయి. వీటి ద్వారా సకాలంలో వైద్య సాయమందించాల్సి ఉంది. ప్రతి బుధవారం ఈ కేంద్రాల్లో గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందించాలి. వారికి ఆరోగ్యంపై సూచనలు అందజేయాలి. అయితే, పర్యవేక్షణ లోపంతో క్షేత్రస్థాయి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పీహెచ్‌సీ పరిధిలోని హెల్త్ విజిటర్, హెల్త్ సూపర్‌వైజర్, హెల్త్ నర్సు వైద్యాధికారి పర్యవేక్షించాల్సి ఉన్నా ఆ దిశగా ప్రయత్నాలు సాగడంలేదు. ఆరోగ్య ఉప కేంద్రాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచడంపైనా శ్రద్ధ వహించడంలేదు. ఆకతాయిలకు నిలయంగా మారుతున్నాయి. భవనాలు అద్దాలు, తలుపులు శిథిలమై కనిపిస్తున్నాయి. మండల ప్రత్యేకాధికారిగా ఈ సీజన్‌లో పర్యవేక్షణకు నియమితులైన డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎం. చామంతి ఇటీవల ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉపకేంద్రాల పనితీరుపై అసంతృప్తి వ్యక్తంచేశారు. పర్యవేక్షణ అధికారులపై ఆమె ఆగ్రహంవ్యక్తం చేశారు. మండలంలో పలుచోట్ల రూ. 14 లక్షల వ్యయంతో ఆరోగ్య ఉపకేంద్ర భవనాలు నిర్మించారు. అయినా. అవి నిరూపయోగంగా ఉన్నాయి. ఆరోగ్య ఉపకేంద్రాల ద్వారా వైద్య సాయమందేలా చర్యలు తీసుకోవాలని గిరిజన, గిరిజనేతరులు కోరుతున్నారు.



కొత్తవలసలో వృథాగా ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం

కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దాలి

● చైర్‌పర్సన్ విజయకుమారి

సాలూరు: కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బంగారమ్మపేట స్కూల్‌ను తీర్చిదిద్దాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి అన్నారు. బుధవారం రోటరీ క్లబ్ సభ్యులతోపాటు ఆమె గాంధీపార్కు, బంగారమ్మపేట స్కూల్‌ను పరిశీలించారు. రోటరీక్లబ్ దత్తత తీసుకున్న తర్వాత గ్రీన్ రోటరీ కార్యక్రమంలో భాగంగా పార్కును ఆహ్లాదకరంగా మారుస్తామని రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు జె. కళ్యాణ్ చక్రవర్తి, రవివర్మ చైర్‌పర్సన్, కమిషనర్ ఎంఎం నాయుడుకి వివరించారు. మున్సిపాల్టీ పరంగా తమకు సహకారం అందిస్తే పార్కు, స్కూల్ అభివృద్ధి చేస్తామని చెప్పారు. పార్కులో బెంచీలు, మొక్కలు నాటడం, నీటి సదుపాయం, వాటర్ ఫౌంటైన్ శుభ్రపరచటం, పార్కు ఆవరణలో ఉన్న రీడింగ్ రూమ్‌లో గ్రంథాలయం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తామన్నారు. ప్రహరీలకు మరమ్మతులు, పైపులైన్ల ఏ ర్పాటు వంటి పనులు మున్సిపాల్టీ చేపడతుందని చైర్‌పర్సన్ వివరించారు. బంగారమ్మపేట స్కూల్‌కు గేటు, మరుగుదొడ్లు, విద్యార్థులకు బెంచీలు, డిజిటల్ తరగతి గది వంటివి రోటరీ తరపున ఏర్పాటు చేస్తామని సభ్యులు తెలిపారు. స్కూల్‌లో ఉన్న సమస్యలను హెచ్‌ఎం ఆర్. రజనీకాంత్‌ను చైర్‌పర్సన్ అడిగితెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడారు. రెండో తరగతి విద్యార్థులతో ఇంగ్లీష్ బాగా చదవడంపై సంతృప్తిని వ్యక్తం చేశారు. టీడీపీ నేత గొర్లె మాధవరావు, కౌన్సిలర్ వసంతల శ్రీను, రోటరీ సభ్యులు పువ్వలసిరి గోపి, ఇండుపూరి వెంకటేశ్వరరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.



విద్యార్థినితో పాఠం చదివిస్తున్న చైర్‌పర్సన్

కౌన్సిలర్ 'గొర్లె' మృతి



మృతి చెందిన అప్పారావు (ఫైల్)

సాలూరు: స్థానిక తొమ్మితో వార్డు కౌన్సిలర్ గొర్లె అప్పారావు (55) బుధవారం మృతి చెందారు. కొద్ది రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృ తికి టీడీపీ ఇన్‌చార్జి ఆర్‌పీ భంజ్‌దేవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గొర్లె విజయకుమారి, మాధవరావు, కమిషనర్ ఎంఎం నాయుడు, కౌన్సిల్ సభ్యులు, టీడీపీ నేత నిమ్మాది చిట్టి, నాయకులు సంతాపం తెలిపారు.

మహేష్ అభిమానుల వితరణ

సాలూరు: సినీ హీరో మహేష్‌బాబు పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని అమ్మానాన్న ఆశ్రమంలోని వృద్ధులకు పట్టణ మహేష్‌బాబు అభిమాన సంఘ సభ్యులు బియ్యం, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఐదోవార్డు కౌన్సిలర్ నాగార్జున, అభిమానులు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు స్వాహా

● కార్యాలయాలు గిరిజనుల ముట్టడి

సాలూరు రూరల్: గంజాయిభద్ర పంచాయతీ గిరిజనులు ఉపాధి కూలి చెల్లించాలని కోరుతూ ఆందోళన చేశారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం రోజున వారు ఈ ఆందోళన పట్టడం విశేషం. గంజాయిభద్ర పంచాయతీలో ధూళిభద్ర, ఎగువశెంబి గ్రామాలకు చెందిన గిరిజనులు తమ ఉపాధి సొమ్ము కైంకర్యం చేశారని ఆగ్రహిస్తూ ప్రజాసంఘాల నేతల ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో, ఉపాధి కార్యాలయాలను ము ట్టడించారు. ఎనిమిది గ్రూప్‌లకు చెందిన 80 మంది మూడేళ్లుగా ఉపాధి పనులు చేస్తున్నట్టు తాడంగి జాంబ్రి, డుంబ్రి తదితరులు ఈ సందర్భంగా తెలిపారు. తమకు చెల్లించాల్సిన కూలిలో గంజాయి భద్రకు చెందిన బీసు, రామయ్యలు, నేరేళ్లవలసకు చెందిన ప్రసాద్ కొంతమొత్తం తీసుకొనేవారని ఆరోపించారు. నిరక్షరాస్యతను ఆసరా చేసుకుని బిల్లులు చేయిస్తామంటూ సగం స్వాహా చేశారని ఆరోపించారు. ఒక్కొక్కరి వద్ద కనీసం రూ.8వేల చొప్పున, 80 మంది వద్ద కనీసం రూ.6.40 లక్షల కైంకర్యం చేశారని ఆరోపించారు. వారినుంచి తమ సొమ్ము తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేశారు. పలు గ్రామాలకు వారు తమకు 16 నెలల నుంచి ఉపాధి కూలి చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మర్రి శ్రీనివాసరావు, సీపీఎం డివిజన్ కార్యదర్శి గొర్లె శ్రీనివాసరావు మాట్లాడుతూ గిరిజనుల వద్ద ఉపాధి కూలీ డబ్బులు తినేయడం దారుణమన్నారు. వారి డబ్బు తిరిగి చెల్లించే ఏర్పాట్లు చేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎంపీడీవో బి.ఉషారాణికి వినతిపత్రాలిచ్చారు. టి. గాశి, నాగేశ్వరరావు, భాస్కరరావు, సుందరరావు పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతి పత్రమిస్తున్న దృశ్యం, ఉపాధి కార్యాలయాన్ని దిగ్బంధించిన ప్రజాసంఘాల నేతలు, గిరిజనులు

గ్యాస్ సమాచారం

శ్రీనివాస గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఈ నెల 1న గ్యాస్ బుక్ చేసుకున్న సాలూరు పట్టణం, మామిడిపల్లి, పాచిపెంట వినియోగదారులకు బుధవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	గౌతమ్‌నంద
శ్రీలక్ష్మి..	జయదేవ్
శ్రీరామ ..	దువ్వాడ జగన్నాథం
వెంకటేశ్వర..	వాసుకి
సూర్యమహల్ ...	నిన్నుకోరి

నగరంలో మోస్తరు వర్షం

విజయనగరం టౌన్: పట్టణంలో బుధవారం మోస్తరు వర్షం కురి సింది. ఉదయమంతా వేసవిని తలపించే ఎండతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మధ్యాహ్నం నాలుగు గంటల తరువాత వాతావరణంలో మార్పు కన్పించింది. గాలులతో కూడిన వర్షం పడింది. దీంతో ప్రజలకు వేడి, ఉక్కబోత నుంచి ఉపశమనం పొందారు. గంటపాటు కురిసిన వర్షానికి తోపుడు బళ్లు, ఫుట్‌పాత్ వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. కాలువలు పూడుకుపోవడంతో మురుగు నీరు రోడ్డెక్కింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అవస్థలకు గురయ్యారు.



మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు అప్పలనాయుడు

ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టండి

విజయనగరం టౌన్: రాష్ట్ర ప్రభుత్వ పనితీరు సంతృప్తికరంగా ఉందని ప్రజలు చెబుతుంటే ప్రతిపక్ష నేత జగన్ సీఎం చంద్రబాబు, ప్రభుత్వంపై విమర్శలకు దిగుతున్నారని, వాటిని తిప్పికొట్టాలని టీడీపీ శిక్షణ కార్యక్రమాల ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి కలిశెట్టి అప్పలనాయుడు చెప్పారు. దుప్పాడలో విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలోని పలు నియోజకవర్గాల టీడీపీ శ్రేణులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలిశెట్టి మాట్లాడుతూ, వైసీపీ నేత జగన్‌తో పాటు, ఆపార్టీ నేతలు టీడీపీపై విమర్శలు ఎక్కుపెడుతున్నారన్నారు. వీటిని ఎవరి స్థాయిలో వారు తిప్పికొట్టాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టీడీపీని గెలిపించే బాధ్యత కార్యకర్తలపైనే ఉందని చెప్పారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా మహేష్ బాబు జన్మదిన వేడుకలు

విజయనగరం టౌన్:సినీ నటుడు మహేష్‌బాబు జన్మదిన వేడుకలు సిటీవైడ్ మహేష్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. పూల్‌బాగ్ కాలనీలోని చెవిటి, మూగ పాఠశాలలో కేక్ కట్ చేశారు. అనంతరం విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు డి.హుస్సేన్, పి.కాశి, ఎం.ఈశ్వరరావు, డి.రాంబాబు, టి.శ్రీను, రమణరాజు, గోపి, పీవీజీ శంకరరావు, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.

బెల్టుషాపులపై దాడి

విజయనగరం క్రైం: విజయనగరం సర్కిల్ పరిధిలోని కోరుకొండ గ్రామంలో బెల్టుషాపుపై ఎస్ఐ ఎన్.రాజేశ్వరి, సిబ్బంది దాడి చేసి 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. బెల్టుషాపు నిర్వాహకురాలు చింతలపూడి అక్కమ్మను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అలాగే మండల పరిధిలోని చెల్లూరు గ్రామంలో బెల్టుషాపుపై ఇఎస్‌టిఎఫ్ ఇన్‌చార్జి సీఐ రాజగోపాలరావు, ఎస్ఐ శివ కుమార్, సిబ్బందితో దాడిచేసి 15 మద్యం సీసాలు పట్టుకున్నారు. నిర్వాహకుడు మజ్జి ఆదినారాయణను అదుపులోకి తీసుకుని తదుపరి చర్యల నిమిత్తం ఎక్సైజ్ సర్కిల్-2 పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. గ్రామాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. బెల్టు షాపుల సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సీఐ రాజగోపాలరావు చెప్పారు.

పేకాట రాయుళ్లపై అరెస్టు

విజయనగరం క్రైం: మండలంలోని రాకోడు గ్రామ శివారు ప్రాంతంలోని పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.3,500 నగదు స్వాధీనం చేసుకున్నట్టు రూరల్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. బుధవారం సాయంత్రం రాకోడు గ్రామం శివారు ప్రాంతంలోని కొంతమంది వ్యక్తులు పేకాడుతున్నట్టు పోలీసులకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ రామకృష్ణ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడిచేశారు. ఈ దాడిలో 8మందిని అదుపులోకి తీసుకున్నారు. పేకాటరాయుళ్లపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ చెప్పారు.

ఆస్తి కోసం అన్నదమ్ముల మధ్య ఘర్షణ

విజయనగరం క్రైం:విజయనగరం మండల పరిధిలోని గుంకలాం గ్రామంలో ఆస్తి కోసం బుధవారం అన్నదమ్ముల మధ్య ఘర్షణ పడ్డారని రూరల్ ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వివరాల్లోకి వెళితే, గుంకలాం గ్రామానికి చెందిన ఆవాల అచ్యుతరావు, తమ్ముడు ఆవాల అప్పలస్వామి నాయుడులు ఆస్తి విషయమై గత కొంతకాలంగా ఘర్షణ పడుతున్నారని తెలిపారు. బుధవారం ఆస్తి తగదాపై మళ్లీ గొడవ చోటుచేసుకోవడంతో తమ్ముడు అప్పలస్వామి నాయుడు, అన్నయ్య అచ్యుతరావుపై రాయితో కొట్టడంతో గాయాలయినట్టు తెలిపారు. అన్నయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

చుక్కల్లో ధరలు

● కన్నీరు తెప్పిస్తున్న ఉల్లి ● టమాటా కిలో రూ.60పైనే ● శ్రావణ మాసం, సప్లయి తక్కువగా ఉండడమే కారణం



కూరగాయలు విక్రయిస్తున్న దృశ్యం

విజయనగరం టౌన్: కాయగూరల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్య, మధ్యతరగతి ప్రజలు కొనుగోలు చేసుకోలేని పరిస్థితి. రూ.200కు సంచి నిండడం లేదు. శ్రావణమాసం పెళ్లిళ్ల సీజన్ కావడం, వరుస వర్షాలతో డిమాండ్‌కు తగ్గ సప్లయి లేకపోవడంతో కూరగాయాలకు రెక్కలొచ్చాయి. దీంతో సామాన్యులు బెంబేలెత్తిపోతున్నారు. ఉల్లి ధర సామాన్యుడికి కంట నీరు తెప్పిస్తోంది. పీడబ్ల్యూడీ మార్కెట్‌తో పోల్చితే రైతు బజార్లో ధరలు కొంత నిలకడగానే ఉంది. మార్కెట్‌లో టమాటా కిలో రూ.60కు పైనే ధర పలుకుతోంది. వంకాయలు, బీరకాయలు, బెండకాయలు రూ.40లు, ఉల్లిపాయలు రూ.30లు ఉంది. పచ్చిమిర్చి, కాకరకాయల ధరలు స్థిరంగా ఉన్నాయి. క్యారెట్, బీట్‌రూట్ ధరలు రైతు బజార్లో రూ.25కు పైమాటే. బహిరంగ మార్కెట్లో వీటిధరలు స్థిరంగా లేవు. ప్రతి రోజూ హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. మార్కెట్‌కు వచ్చే సరుకుల సప్లయి తక్కువగా ఉండడం, డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ఈ ధరలు రోజు,రోజుకి పెరుగుతున్నాయి. అధికారులు స్పందించి బహిరంగ మార్కెట్లో కూరగాయల ధరలు నియంత్రించేలా చర్యలు చేపట్టాల్సివుంది.

భవన క్రమబద్ధీకరణకు గడువు పెంపు

విజయనగరం టౌన్:భవనాల క్రమబద్ధీకరణ (బీపీఎస్) గడువు ఈనెలాఖరు వరకూ పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏడాదిగా ప్రభుత్వం బీపీఎస్ గడువును పెంచుతూ వస్తున్న విజయనగరం పట్టణంలో మాత్రం దరఖాస్తుల సంఖ్య పెరగడం లేదు. పట్టణంలో అక్రమంగా నిర్మించినవి ఎక్కువగానే ఉన్నాయి. అయితే టౌన్ ప్లానింగు అధికారులు రోడ్ల విస్తరణపైనే దృష్టిసారించి దీనిపై దృష్టిపెట్టడం లేదు. ఈనేపథ్యంలో బీపీఎస్ కోసం 329మంది మాత్రమే దరఖాస్తులు చేసుకున్నారు. వీటి ద్వారా రూ.1.25కోట్లు ఆదాయం మున్సిపాలిటీకి వచ్చింది. నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఒక్క దరఖాస్తును తిరస్కరించి, మిగతా వాటికి సంబంధించిన ప్రక్రియను టౌన్ ప్లానింగు అధికారులు పూర్తి చేశారు. ఈనెలాఖరు వరకూ గడువు పెంచిన నేపథ్యంలో మున్సిపల్ అధికారులు బీపీఎస్‌పై ప్రచారం చేపడితే దరఖాస్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

నేడు బ్లడ్ బ్యాంక్ ప్రారంభం

దాసన్నపేట: పట్టణంలోని కోట జంక్షన్ సమీపంలో గుమ్చీసెంటర్ వద్ద ఎన్‌వీఎన్ బ్లడ్‌బ్యాంక్ గురువారం ఉదయం 9.55 గంటలకు ప్రారంభించనున్నట్లు నీడ్స్ సొసైటీ అధ్యక్షుడు జి.శ్రీధర్ తెలిపారు. ముఖ్యఅతిథులుగా కలెక్టర్ వివేక్‌యాదవ్, ఎస్పీ జి.పాలరాజుతో పాటు విశాఖ రీజియన్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటీ డైరక్టర్ ఎల్.ఎ. గోవిందం, అడిషినల్ డీఎంహెచ్‌వో జె.రవి కుమార్ తదితరులు హాజరవుతారన్నారు.

వినాయక ఉత్సవాలకు పట్టణం ముస్తాబు

● పందిళ్లు ఏర్పాట్లలో నిర్వాహకులు

విజయనగరం టౌన్:వినాయక ఉత్సవాలకు విజయనగరం పట్టణం ముస్తాబవుతోంది. మరో 14రోజులే ఉండడంతో పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు చేసే పందిరి ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వినాయక విగ్రహాలను ఎంపిక చేసుకోవడంతో పాటు, వినాయక ఉత్సవాలు అయ్యే వ్యయం, మరోవైపు నవరాత్రుల్లో స్వామి వారికి పూజలు, దీంతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటులు నిర్వాహకులు బిజీబిజీగా మారారు. మరోవైపు వినాయక విగ్రహాలు తయారు చేసేవారు కూడా తమ పనిలో నిమగ్నమైవున్నారు. ఇప్పటికే ఉత్సవ నిర్వాహకులు ఇచ్చే ఆర్డర్ ప్రకారం సంబంధిత నమూనాతో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన నేపథ్యంలో వాటికి రంగులు అద్దే కార్యక్రమంలో ఉన్నారు. కాలుష్య నియంత్రణ మండలి, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌ను ఉపయోగించరాదని చెబుతున్నా నేపథ్యంలో కొందరు నిర్వాహకులు తక్కువ బరువు, తక్కువ ధర, తక్కువ సమయంలో తయారయ్యే ప్లాస్టర్ ఆఫ్ పారిస్, మట్టితో విగ్రహాల తయారీకి నిర్వాహకులు కూడా ముందుకు వస్తున్నారు. ఇక లైటింగ్, మైక్‌సెట్ ఏర్పాటు కోసం ఒకవైపు పోలీసు పర్మిషన్, మరోవైపు తాత్కాలిక విద్యుత్ సరఫరా కోసం నిర్వాహకులు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. మైక్ పర్మిషన్ కోసం ఏ స్టేషన్ పరిధిలో వారు సంబంధిత సీఐకి దరఖాస్తు చేసుకోవాలని, డీఎస్పీ ఆదేశాల మేరకు సీఐ సంబంధిత మైక్‌సెట్‌కు పర్మిషన్ ఇస్తారు.. ఉత్సవాలకు ఇంట్లో వున్న విద్యుత్‌ను ఉపయోగించకుండా విద్యుత్‌శాఖ తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఇస్తుంది. ఇందుకోసం 500 కిలోవాట్స్, 1 కిలోవాట్, 2 కిలోవాట్ ఈ లెక్కన విద్యుత్ శాఖ అధికారుల పై డీడీ తీయాల్సి వుంటుంది.

మట్టి విగ్రహాల పంపిణీకి శ్రీకారం

విజయనగరం పట్టణంలోని స్పార్క్స్ స్వచ్ఛంద సంస్థ, పర్యావరణ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయనగరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో మట్టి విగ్రహాల పంపిణీ చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ మేరకు ఈ నెల తొలి వారంలోనే పర్యావరణ పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షుడు పీవీ నర్సింహారాజు నివాసంలో ఈ మేరకు సమావేశం నిర్వహించారు. ఈ నెల 20నుంచి విజయనగరం పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో కూడా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని నిర్ణయించారు.

ప్రశాంత్‌నగర్‌లో సమస్యలు పరిష్కరిస్తాం

● మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ

విజయనగరం టౌన్: విజయనగరం పట్టణంలోని ప్రశాంత్‌నగర్‌లో సమస్యలు పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ అన్నారు. బుధవారం చైర్మన్‌తో పాటు మున్సిపల్ కమిషనర్ కనకమహాలక్ష్మి అధికారులు ప్రశాంత్‌నగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఇక్కడి సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. ఆరు నెలల క్రితం ప్రారంభించిన కాలువ పనులు సగంలోనే కాంట్రాక్టర్ నిలిపివేశాడని, కొత్త కాంట్రాక్టర్ ఆ పనులు విడిచి మిగిలిన పనులు చేపడుతున్నారన్నారు. పాత కాంట్రాక్టరు అసంపూర్తిగా వదిలేసిన పనుల పూర్తికి ఎవరూ ముందుకురావడం లేదని, దీనివల్ల మురుగునీరు రోడ్డెక్కుతోందని చెప్పారు. ఇటీవల మున్సిపల్ గ్రీవెన్స్‌సెల్‌లో కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. దీనికి చైర్మన్ స్పందించి కాలువ నిర్మాణ పనులు తక్షణమే చేపట్టాలని కాంట్రాక్టరు ఆదేశించారు. రోడ్డుపైకి మురుగునీరు రాకుండా అడ్డుకట్ట వేయాలని చైర్మన్ రామకృష్ణ సూచించారు. నెలరోజుల్లో సమస్య పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



మురుగు కాలువను పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

ఆసుపత్రుల సమాచారం

జిల్లా కేంద్రాసుపత్రి	08922-272400
ఘోషాసుపత్రి	08922-223206
ఇఎస్‌ఐ ఆసుపత్రి	08922-274001
మిమ్స్ ఆసుపత్రి	08922-244390
తిరుమల నర్సింగ్ హోమ్	08922-225850
జ్యోతి నర్సింగ్ హోమ్	08922-225102
కె.శ్రీనివాస్ కంటి ఆసుపత్రి	08922-223637
వికాస్ ఆసుపత్రి	08922-232626
జ్యోతి నర్సింగ్ హోం	08922-225102
జయశ్రీ నర్సింగ్ హోం	08922-277184
వాత్సల్య ఆసుపత్రి	08922-227131
పుష్పగిరి కంటి ఆసుపత్రి	08922-235049
శ్రీనివాసా ట్రామో క్లినిక్	9704013685
ఇండియన్ డెంటల్ క్లినిక్	8885215765
గోరంట్ల దంత వైద్యశాల	9440193330

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	: ఇదేం దెయ్యం
శ్రీకృష్ణ	: నక్షత్రం
న్యూపూర్ణ	: గౌతమ్‌నంద
రంజని	: ఫిదా
శివరంజని	: దర్శకుడు
హిమగిరి	: గౌతమ్‌నంద
సప్తగిరి	: వైశాఖం
లీలామహల్	: దువ్వాడ జగన్నాథం
ఎన్‌సీఎస్	: నక్షత్రం

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

దర్శకుడు, నక్షత్రం, నిన్నుకోరి, శమంతక మణి, జగ్గా జాసూస్, వార్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ఏప్స్, పటేల్‌సార్, గౌతమ్‌నంద

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	: 08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	: 08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	: 08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	: 08922-224301, 285288

ఆర్టీసీ సమాచారం

విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
టోల్‌ఫ్రీ నంబరు	1800 200 4599

ఎమర్జన్సీ సర్వీసెస్

పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	44-00
టమోటా(హైబ్రిడ్)	36-00
వంకాయలు	27-00
బీరకాయలు	18-00
బెండకాయలు	20-00
కాకర కాయలు	28-00
క్యాబేజీ	18-00
గోరు చిక్కుడు	22-00
దొండకాయలు	27-00
క్యారెట్	26-00
బీట్‌రూట్	25-00
ఉల్లిపాయలు	27-00
బంగాళదుంపలు	10-00
అల్లం	58-00
పచ్చిమిర్చి	45-00
క్యాప్సికమ్	50-00
కీర దోస	20-00

బంగారం ధరలు

24క్యారెట్లు (10 గ్రాములు)	29,600-00
22 క్యారెట్లు	27,200-00
వెండి కిలో	39,200-00

ఉద్యోగులకు వరుస సెలవులు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): నాలుగు రోజుల పాటు వరుసు సెలవులు రావడంతో ఉద్యోగుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ నెల 12న రెండవ శనివారం, 13 ఆదివారం, 14కృష్ణ జయంతి, 15న స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా నాలుగు రోజులు పాటు ఉద్యోగులకు సెలవులు లభించనున్నాయి. ఈనెల 25న వినాయక చవితి, 26న నాలుగో శనివారం, 27న ఆదివారాల్లో సెలవులు రానున్నాయి.

హామీలు నీటిమూటలు!

● అభివృద్ధికి దూరంగా బీటీఆర్ కాలనీ ● మౌలిక సదుపాయాలు అంతంతమే ● వినతిపత్రాలు ఇస్తున్నా పట్టించుకోని అధికారులు



బీటీఆర్ కాలనీలో గోతులుగా మారిన ప్రధాన రహదారి

విజయనగరం (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో ఉన్న బీటీఆర్ కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఇక్కడి సమస్యలపై అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకునే వారు కరువయ్యారు. ఓటేసి గెలిపిస్తే సమస్యలు పరిష్కరించడంతో పాటు కాలనీ అభివృద్ధి చేస్తామని నాయకులు ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మారాయి. ఇక్కడి సమస్యలపై కౌన్సిలర్ దృష్టికి తీసుకువెళ్లినా చేస్తాం... చూస్తామన్న సమాధానం వస్తోందని కాలనీవాసులు వాపోతున్నారు. గాజులరేగ సాయిబాబా దేవాలయం నుంచి కాలనీలోనికి వెళ్లే ప్రధాన రహదారి మట్టి రోడ్డు కావడంతో వర్షం పడితే బురదగా మారుతోంది. సీసీ రోడ్డుగా మారుస్తామని చెబుతున్నారే తప్ప అమలు చేయడం లేదు. కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉంది. నీటి కోసం కిలోమీటరు దూరం వెళ్లాల్సివుంది. నీటి సదుపాయం కల్పించడంలోనూ మున్సిపాలిటీ విఫలమైందన్న విమర్శలు ఉన్నాయి. నీటి సమస్య ఎక్కువగా ఉన్నా మున్సిపల్ యంత్రాంగం మాత్రం నీటి ట్యాంకర్‌ను పంపించడం లేదు. స్థానికులకు బోరు బావి నీరే గతి. కాలనీలో కాలువలు పూడుకుపోయి ఉన్నారు. పారిశుధ్య పనులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. దీంతో పందులు, దోమల బెడద ఎక్కువగా ఉంది. పందులకు ఆవాసాలుగా బీటీఆర్ కాలనీ మారింది. అవి స్థానికులపై దాడులు చేస్తుండడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యలు పరిష్కరించాల్సివుంది.

నీటి సదుపాయం కల్పించండి

కాలనీలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. 15 రోజులైన నీటి ట్యాంకర్లు రావటం లేదు. దూర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవలసి వస్తుంది. ఒక్కోసారి కూలీకి కూడా వెళ్లలేని పరిస్థితి. బోరు నీరు తాగలేక పోతున్నాం. ట్యాంకర్ పంపించాలని కోరుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

- సీత, కాలనీవాసి



బీటీఆర్ కాలనీలో పందుల స్వైరవిహారం, పూడుకుపోయిన కాలువ

సీసీ రోడ్డు ఏర్పాటు చేయండి



కాలనీలోకి వెళ్లేందుకు సరైన రోడ్డు సదుపాయం లేదు. వర్షాకాలం కావటంతో రోడ్లపై బురద పేరుకుపోతోంది. ద్విచక్ర వాహనచోదకులు జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు.

- అప్పారావు, స్థానికుడు



ఎస్.కోటలో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ర్యాలీ

శృంగవరపుకోట: ఎస్.కోటలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ర్యాలీని బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్టీ వసతి గృహం వార్డెన్ సంతోష్ కుమార్, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని వార్డెన్ సూచించారు. గిరిజన విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని కోరారు. గిరిజనుల హక్కులు కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా సాగింది.

పారిశుధ్య కార్మికుల సమ్మె బాట

బొబ్బిలి: 279 జీవోను వ్యతిరేకిస్తూ పారిశుధ్య కార్మికులు రెండు రోజులు విధులకు హాజరు కారని సీఐటీయూ పి.శంకరరావు తెలి పారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను మోసం చేసింద న్నారు. 279 జీవోను అమలు చేస్తూ టెండర్లకు సిద్ధం చేసిందన్నారు. జీవోను వ్యతిరేకిస్తూ 11,12 తేదీల్లో విజయవాడలో నిరాహా రదీక్ష నిమిత్తం వెళుతున్నామన్నారు. 279 జీవో టెండర్‌లను నిలపకపోతే నిరవధిక సమ్మెలోకి దిగుతామన్నారు. ఈయన వెంట బి.వెంకటరమణ, బి.మూర్తి, సీహెచ్ వాసు, బి.జగదీష్, ఎం.శంకర రావు, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

వసుధ సేవలు అభినందనీయం

తెర్లాం: విశాఖ వసుధ ఫౌండేషన్ వారు అందిస్తున్న ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ పి.చంద్రశేఖర్ కోరా రు. బుధవారం తెర్లాం ఎంపీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ సంస్థ యాజమాన్యం మంతిన వెంకటరమణరాజు విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందిం చడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బొబ్బిలి నియోజక వర్గ వశుధ సంస్థ కార్యకర్త ముగడ వెంకటరమణ తెర్లాం మాజీసర్పంచ్ ఎన్.బాబ్జీరావు, హెచ్‌ఎం మరిశర్ల సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేయండి

నెల్లిమర్ల: ఉపాధ్యాయ వృత్తి వరం లాంటిదని అంకిత భావంతో పనిచేస్తేనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని పార్వతీపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి ఎస్.సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని రామతీర్థం ఉన్నత పాఠశాలలో బదిలీ ఉపాధ్యాయులకు బుధవారం నిర్వహించిన వీడ్కోలు సభకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవ ప్రదమైనదని సమాజం భావిస్తుందన్నారు. నిబద్ధతతో పని చేసి అందరి నమ్మకాన్ని నిలబెట్టాలని కోరారు. ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్ళినా సమష్టికృషి తో లక్ష్యాన్ని చేధించాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులతో స్నేహభావంగా ఉంటూ వారికి అర్థమైన రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. సమష్టిగా పనిచేసి ప్రభుత్వ పాఠశాలల పనితీరును మరింత మెరుగు పర్చాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల అభ్యున్నతికి కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలను పలువురు కొనియాడి ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అంబళ్ళ కృష్ణారావు, హెచ్‌ఎం తవిటినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు వివిధ పోటీలు

తెర్లాం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు వివిధ రకాల పోటీలు జరిగాయి. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో క్విజ్ పోటీలు, క్రికెట్, కబడ్డీ, తదితర పోటీలు నిర్వహిం చారు.